ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

ఆదివారం | 23-03- 2025 సంపుటి: 15 , సంచిక: 353, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

## నల్లగొండ జిల్లా గుండ్రాంపల్లిలో బర్డ్‌ఫ్లూ

### రెండు లక్షల కోళ్ల ఖననానికి చర్యలు.. 6కోట్ల మేర నష్టం



చిట్యాల, మార్చి 22 (ప్రజాకలం ప్రతినిధి): నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లిలో కోళ్లకు బర్డ్‌ఫ్లూ సోకడంతో పశు సంవర్ధకశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. పౌల్ట్రీఫ్రామ్‌లోని రెండు లక్షల కోళ్ల ఖననానికి చర్యలు చేపట్టారు. గుండ్రాంపల్లి గ్రామశివారుల్లో 15ఏళ్లుగా వీఎస్‌కే పౌల్ట్రీఫ్రామ్ నిర్వహిస్తున్న వంగోటి బాల కృష్ణారెడ్డి.. ఈ నెల 17న సుమారు వెయ్యి కోళ్లు మృతి చెందడంతో పశు సంవర్ధకశాఖ అధికారులకు సమాచారమిచ్చారు. వీఎసకే పౌల్ట్రీఫ్రామ్ వైద్యులు, ప్రత్యేక బృందాలతో పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ రమేష్ ఈ నెల 18న పౌల్ట్రీఫ్రామ్‌ను తనిఖీ చేశారు. షెడ్లు, కోళ్లను పరిశీలించారు. ఈ పౌల్ట్రీఫ్రామ్‌లో మరణించిన కోళ్ల కళేబరాల నమూనాలను పరీక్షించిన హైదరాబాద్, భోపాల్ ల్యాబ్‌లు బర్డ్‌ఫ్లూ వల్లే అవి మరణించాయని ఈ నెల 19న నివేదిక ఇచ్చాయి. దీంతో రాష్ట్ర పశు సంవర్ధకశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలతో ఆ శాఖ అధికారులు, వైద్యులు, సిబ్బంది ఈ నెల 20న వీఎసకే పౌల్ట్రీఫ్రామ్‌కు చేరుకున్నారు. పీపీఈ కిట్లు ధరించి ప్రత్యేక వాహనాల్లో కోళ్లఫామ్‌లోకి వెళ్లి శనివారం సాయంత్రం వరకూ 1.14 లక్షల కోళ్లకు మత్తుమందు ఇచ్చి చంపేశారు. ఎక్స్‌కవేటర్‌తో కోళ్ల ఫామ్ మధ్య గల స్థలంలో పది అడుగుల లోతు గుంతలు తవ్వించి కోళ్ల కళేబరాలు, గుడ్లు పూడ్చి పెట్టారు. మొత్తంగా యజమానికి రూ.6 కోట్ల నష్టం వాటిల్లనున్నట్లు సమాచారం.

## మరో పాతికేళ్లు సీట్లు పెంచొద్దు

### ఉన్న సీట్లతోనే పునర్విభజన.. రాష్ట్రమే యూనిట్
### అక్కడి జనాభా ఆధారంగా సీట్ల హద్దులు
### 50% పెంచితే మాకు 33% సీట్లు ఇవ్వాల్సిందే
### వాటిని దక్షిణాదికి ప్రొ రేటా ప్రకారం పంచవచ్చు
### జనాభా ఆధారంగా పునర్విభజనకు వ్యతిరేకం
### జేపీసీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




చెన్నై, మార్చి 22 : "జనాభా దామాషా ప్రాతిపదికన పునర్విభజనను దక్షిణాది వ్యతిరేకిస్తోంది. బీజేపీ ప్రతిపాదిస్తున్న ఈ పద్ధతిలో పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల్లోని మనం రాజకీయ గళం కోల్పోతాం. ఉత్తరాది మనల్ని ద్వితీయ శ్రేణి పౌరులుగా తగ్గించి వేస్తుంది. అప్పుడు ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీసగఢ్ వంటి రాష్ట్రాలు ఆధిపత్యం చెలాయిస్తాయి" అని సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మనం దీనికి అంగీకరించకూడదని, దీనికి వ్యతిరేకంగా దక్షిణాది ప్రజలు, పార్టీలు, నేతలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. పునర్విభజన ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ డీఎంకే అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అధ్యక్షతన శనివారం చెన్నైలో ఏర్పాటు చేసిన జేఏసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పునర్విభజనపై అందరినీ ఏకతాటిపైకి తెచ్చిన స్టాలిన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి ప్రధాని మోదీ మాజీ ప్రధాన మంత్రి వాజ్‌పేయి విధానాన్ని పాటించాలి. మరో 25ఏళ్లపాటు లోక్‌సభ సీట్లలో ఎలాంటి మార్పు తీసుకురావద్దు. సీట్ల సంఖ్యలో మార్పు లేకుండా పునర్విభజన చేపట్టాలి. సీట్లు పెంచవద్దు. ఉన్న సీట్లతోనే పునర్విభజన ప్రక్రియ చేపట్టాలి. 1976లో ఇందిరాగాంధీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇలానే చేసింది. లేకపోతే, రాష్ట్రాల మధ్య రాజకీయ అసమతౌల్యాలు వచ్చేవి. 2001లో వాజ్‌పేయి సర్కారూ దానినే పాటించింది. ఇప్పుడు ప్రధాని మోదీ కూడా అలాగే చేయగలరా!?" అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఇలా పునర్విభజనకు రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకోవాలని, రాష్ట్రాల్లోని జనాభా ఆధారంగా చేపట్టాలని, నగరాలు, గ్రామాల జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్ల హద్దులను మార్పు చేయాలని సూచించారు. 'ప్రొ రేటా' విధానం కూడా దక్షిణాదికి నష్టమే కలిగిస్తుందని, రాజకీయ అంతరాలను పెంచుతుందని వివరించారు. ప్రొ రేటా విధానంలో సీట్ల మధ్య తేడా కేంద్ర ప్రభుత్వ ఏర్పాటును నిర్ణయిస్తుందని, ఒక్క సీటు కూడా కీలకంగా మారుతుందని, ఒక్క సీటుతో కేంద్ర ప్రభుత్వం పడిపోయిన చరిత్ర మన దేశంలో ఉందని గుర్తు చేశారు.

తరువాయి 2వ పేజీలో...

## కత్తి ఒకరికిచ్చి నన్ను యుద్ధం చేయమంటే ఎట్లా!?

### నన్ను ఓడించి ఇప్పుడు 'కేసీఆర్ అన్నా' అంటే ఎలా!? : కేసీఆర్



హైదరాబాద్, మార్చి 22(ప్రజాకలం ప్రతినిధి): "బెల్లం ఉన్నచోటకు ఈగలు వచ్చినట్లు.. తెలంగాణను దోచుకునేందుకు కొందరు సిద్ధంగా ఉన్నారు. తెలంగాణ సంపదపై గుంటనక్కల మాదిరిగా కన్నేసి ఉన్నారు. ఇప్పుడున్న పాలకులు సరిగా చేస్తలేరట. మంచిగా పాలన చేయాలంటే చంద్రబాబు రావాలట. తెలంగాణలో వచ్చేసారి ఎన్డీఏ కూటమి రావాలని కొన్ని పత్రికలు కథనాలు రాస్తున్నాయి. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడా!?" అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుందని, పదేళ్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రజలు ఉన్నారని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో 200 మందితో రామగుండం నుంచి ఎర్రవల్లి వరకు 180 కిలోమీటర్ల మేర 'గోదావరి కన్నీటి గోస' పేరిట పాదయాత్ర చేశారు. ఈ బృందంతో శనివారం ఎర్రవెల్లిలో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు తథ్యమని, రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. "నోటికొచ్చిన హామీలిచ్చి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. దీనిపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారు. కాంగ్రెస్ సర్కార్ హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చేస్తుంటే 'కేసీఆర్ అన్నా ఎక్కడున్నావ్.. రమ్మం'టూ బాధితులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రజలు నన్ను ఓడగొట్టి ఇంట్లో కూర్చోబెడితే ఏం చేయాలి? కత్తి ఒకరికిచ్చి నన్ను యుద్ధం చేయమంటే ఎట్లా సాధ్యమవుతుంది!? ఆనాడు అధికారం ఇచ్చింది ప్రజలే.

తరువాయి 2వ పేజీలో...

## 'ఎస్ఎల్‌బీసీ టన్నెల్'పై రేపు సీఎం సమీక్ష

### - సహాయక చర్యల కోసం రూ.5 కోట్లు విడుదల
### - ప్రమాదం జరిగి నెల.. లభించని కార్మికుల ఆచూకీ




హైదరాబాద్, మార్చి 22 (ప్రజాకలం ప్రతినిధి): శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్(ఎసఎల్‌బీసీ) టన్నెల్‌లో సహాయక చర్యల పురోగతిపై సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించనున్నారు. అసెంబ్లీ కమిటీ హాల్‌లో జరిగే సమీక్షకు జాతీయ విపత్తు స్పందన దళాల తో పాటు ఆర్మీ కీలక అధికారులు, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, ఎన్‌జీఆర్ఐ, సింగరేణితోపాటు పలు శాఖల అధికారులు హాజరు కానున్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సరిగ్గా నెల క్రితం (గత నెల 22న) ప్రమాదం జరిగి.. 8 మంది చిక్కుకుపోయిన విషయం విదితమే. అప్పటి నుంచి సహాయక చర్యలు కొనసాగుతుండగా.. గురుప్రీత్‌సింగ్(పంజాబ్) మృతదేహాన్ని మాత్రమే గుర్తించారు. ఇప్పటికీ మనోజ్‌కుమార్(యూపీ), సందీప్ సాహూ, జగ్తా జెస్, కీశ్వర్ సాహు, సంతోష్ సాహూ, అనుజ్ సాహూ, సన్నీసింగ్ (జమ్మూకశ్మీర్) ఆచూకీ లభించలేదు. రెవెన్యూ(విపత్తుల యాజమాన్యం) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్ నెల రోజులుగా టన్నెల్ వద్దే ఉండి సహాయక చర్యలను ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నారు. అయితే, సోమవారం నిర్వహించనున్న సమీక్షలో సహాయక చర్యలను మరింత ముమ్మరం చేసేందుకు సీఎం దిశానిర్దేశనం చేయనున్నారు. మరోవైపు సహాయక చర్యల కోసం రూ.5 కోట్లను విడుదల చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్ శనివారం జీవో జారీ చేశారు. కాగా, ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రతికూల పరిస్థితుల కారణంగా సహాయక చర్యలకు విఘాతం కలుగుతోంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వండి

### హైకోర్టులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పిటిషన్
### నాకు వ్యతిరేకంగా పనికివచ్చే ఒక్కసాక్ష్యం కూడా లేదు
### పోలీసు అధికారిగా అంకితభావంతో విధులు నిర్వర్తించా : ప్రభాకర్‌రావు



హైదరాబాద్, మార్చి 22 (ప్రజాకలం ప్రతినిధి): ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడైన ఎస్ఐబీ మాజీ చీఫ్ టి.ప్రభాకర్ రావు ముందస్తు బెయిల్ కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. తాను ఏ తప్పూ చేయలేదని, ఈ కేసులో తనను అక్రమంగా ఇరికించారని తెలిపారు. 30 ఏళ్లకు పైగా పోలీసు అధికారిగా వివిధ హోదాల్లో అత్యంత అంకితభావంతో పనిచేశానని, చట్టవిరుద్ధంగా ఏ పనీ చేయలేదని పేర్కొన్నారు. వామపక్ష తీవ్రవాదం, ఇస్లామిక్ టెర్రరిజంను కట్టడి చేయడంలో తాను కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. తన సర్వీసు మొత్తంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి పలుమార్లు ప్రశంసలు అందుకోవడమే కాకుండా తన ప్రతిభను కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు సైతం శ్లాఘించాయని పేర్కొన్నారు. తాను క్యాన్సర్‌తోపాటు కొవిడ్ కారణంగా గొంతు, ఊపిరితిత్తులకు సోకిన ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్నట్లు తెలిపారు. ఫోన్‌ట్యాపింగ్ కేసులో తనకు వ్యతిరేకంగా పనికివచ్చే ఒక్క సాక్ష్యం కూడా లేదని, కేవలం ఇతర నిందితుల నేరాంగీకార వాంగ్మూలాలు తప్ప పోలీసుల

తరువాయి 2వ పేజీలో...

## రబ్బర్ స్టాంప్ అధ్యక్షుడు వద్దు

### - సీనియర్లు, శ్రేణులకు కమిటీలో సముచిత స్థానం కల్పించాలి
### - సీఎంతో కొత్త అధ్యక్షుడు రహస్య మంతనాలు చేయొద్దన్న రాజాసింగ్
### - అధ్యక్ష పదవి రేసులో లేనన్న కేంద్ర మంత్రి బండి సంజయ్



హైదరాబాద్, మార్చి 22 (ప్రజాకలం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడి నియామకంపై అనిశ్చితి కొనసాగుతున్న నేపథ్యంలో ఆ పార్టీ ఎమ్మెల్యే టీ రాజాసింగ్ శనివారం సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ రాష్ట్రశాఖ అధ్యక్షుడిని రాష్ట్ర కమిటీ నిర్ణయిస్తే రబ్బర్ స్టాంప్‌గానే మిగిలిపోతాడని ఆరోపిం చారు. ఒకవేళ కేంద్ర కమిటీ నిర్ణయిస్తే, బీజేపీకి తెలంగాణలో మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు. దీని సంగతి బీజేపీ అధిష్టానం చూసుకుంటుందన్నారు. గతంలో బీజేపీ రాష్ట్రశాఖ అధ్యక్షులుగా పనిచేసిన వారు గ్రూపు రాజకీయాలతో పార్టీకి తీవ్రనష్టం చేశారని ఆరోపించారు. తెలంగాణ బీజేపీశాఖకు వచ్చే కొత్త అధ్యక్షుడు.. రాష్ట్ర సీఎంతో రహస్య మంతనాలు జరుపుతూ బ్యాక్‌డోర్ రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు. ఇప్పుడు వచ్చే బీజేపీ అంటే హిందూత్వ పార్టీ అని,

తరువాయి 2వ పేజీలో...

## వాట్సాప్‌లో ప్రశ్నపత్రంపై విచారణ

### - ఇన్విజిలేటర్‌ను సస్పెండ్ చేసిన నల్లగొండ కలెక్టర్.. విధుల నుంచి పరీక్ష కేంద్రం సీఎస్, డీవో తొలగింపు
### - ఫొటో తీసిన వారి ఆచూకి కోసం పోలీసుల దర్యాప్తు

హైదరాబాద్, మార్చి 22 (ప్రజాకలం ప్రతినిధి): వాట్సాప్ గ్రూపుల్లో పదో తరగతి ప్రశ్నపత్రం బయటకు వచ్చిన ఘటనపై నల్లగొండ జిల్లా అధికారులు విచారణ ముమ్మరం చేశారు. ఓ ఇన్విజిలేటర్‌ను సస్పెండ్ చేయగా, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్‌తోపాటు డిపార్ట్‌మెంటల్ అధికారి(డీవో)ని విధుల నుంచి తొలగించారు. ఈ మేరకు నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలాత్రిపాఠి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. పదో తరగతి పరీక్షలు ప్రారంభమైన తొలి రోజు తెలుగు ప్రశ్నపత్రం వాట్సాప్ గ్రూపుల్లోకి రావడంతో కలెక్టర్ ఇలా త్రిపాఠి విచారణకు ఆదేశించారు. ఘటనకు సంబంధించి ప్రాథమికంగా నకిరేకల్ ఎస్సీ గురుకుల పరీక్షా కేంద్రంలో విధుల్లో ఉన్న ఇన్విజిలేటర్ సుధారాణిని సస్పెండ్ చేశారు. పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ గోపాల్, డిపార్ట్‌మెంటల్ అధికారి రామ్మోహన్‌రెడ్డిని ఆయా విధుల నుంచి తొలగించారు. ఒకవైపు ఈ ఘటనపై నకిరేకల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా.. మరోవైపు రెవెన్యూ, విద్యాశాఖ అధికారులు సైతం విచారణ చేపట్టారు. ప్రశ్నపత్రాన్ని ఫొటో తీసిన వ్యక్తి పరీక్ష కేంద్రంలో విధుల్లో ఉన్నవారా? లేక బయట నుంచి వచ్చిన వారా? ఎవరి కోసం ఈ ఫొటో తీశారు? అనే అంశంపై ఆరా తీస్తున్నారు. ప్రశ్నపత్రం ఏయే ప్రాంతాల్లోని వాట్సాప్ గ్రూపుల్లోకి చేరిందనే సమాచారం సేకరిస్తున్నారు. విచారణ అనంతరం నివేదికను కలెక్టర్‌కు సమర్పిస్తామని డీఈవో భిక్షపతి తెలిపారు.

## యూట్యూబర్ సన్నీయాదవ్‌పై లుక్ ఔట్ నోటీసు



సూర్యాపేట: సూర్యాపేట జిల్లాకు చెందిన బైక్ రైడర్, యూట్యూబర్ బయ్యా సన్నీయాదవ్‌పై లుక్ ఔట్ నోటీసు జారీ అయింది. శనివారం ఇందుకు సంబంధించిన వివరాలను సూర్యాపేట డీఎస్పీ గొల్లూరి రవి విలేకరులకు తెలిపారు. సన్నీయాదవ్ బెట్టింగ్ యాప్‌లను ప్రచారం చేస్తున్నాడని ఈ నెల 5న సూర్యాపేట జిల్లా నూతన్‌కల్ మండల పోలీసస్టేషన్‌లో పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేశారు. దీంతో అప్పటినుంచి అతడు పరారీలో ఉన్నాడు. దర్యాప్తులో సన్నీయాదవ్ విదేశాల్లో ఉన్నట్లు తెలిసింది. అతడిని అరెస్ట్ చేసేందుకు జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి సీఐడీ విభాగాని కి సమాచారం ఇచ్చారు. దీంతో వారు ఇమ్మిగ్రేషన్ అధికారులకు లుక్ ఔట్ నోటీస్ జారీ చేశారు.

# మరో పాతికేళ్లు సీట్లు పెంచొద్దు

మొదటి పేజీ తరువాయి...

అందుకే, ప్రొ రేటా విధానం కూడా దక్షిణాది రాజకీయ ప్రయోజనాలకు భంగం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా నియంత్రణకు సంబంధించి దక్షిణాది రాష్ట్రాలను శిక్షించే విధానానికి కేంద్రం స్వస్తి చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ నిర్మాణంలో 50 ఏళ్లపాటు అందించిన సేవలకు దక్షిణాదిని అభినందించాలని, మనకు కొంత వెనక్కి చెల్లించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాలతో సంబంధం లేకుండా చిన్న, ఈశాన్య రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో సీట్లను ఏర్పాటు చేసినట్లే దక్షిణాదికి అవకాశమివ్వాలని అన్నారు.

**లోక్‌సభలో 33 శాతం సీట్లు ఇవ్వండి**

"లోక్‌సభలో ప్రస్తుతం 543 సీట్లున్నాయి. వీటిలో దక్షిణాది రాష్ట్రాల సీట్ల సంఖ్య 130 మాత్రమే. ఇది మొత్తం సీట్లలో 24 శాతమే. పునర్విభజన తర్వాత ఏర్పడే నూతన లోక్‌సభలో మాకు 33 శాతం సీట్లు ఇవ్వాలనేది దక్షిణాది రాష్ట్రాల డిమాండ్. పునర్విభజనతో 50 శాతం సీట్లను పెంచాలని బీజేపీ భావిస్తే.. 272 సీట్లు పెరుగుతాయి. అప్పుడు మొత్తం లోక్‌సభ సీట్ల సంఖ్య 815 అవుతుంది. ఇందులో దక్షిణాది రాష్ట్రాలకు 33 శాతం.. అంటే 272 సీట్లు ఇవ్వాలి. వీటిని దక్షిణాదిలోని తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరిలకు ప్రొరేటా ప్రాతిపదికన పంచవచ్చు. మిగిలిన సీట్లను ఉత్తరాది, ఇతర రాష్ట్రాలకు కేంద్రం తన అభిమతం మేరకు పంచవచ్చు" అని సీఎం రేవంత్ ప్రతిపాదించారు. అనుకున్న దానికంటే దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల సంఖ్య తగ్గిస్తే అది దేశ రాజకీయ రంగంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, తాజా జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ సీట్ల సంఖ్యను పెంచాలని, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సూచించారు.

**ఎక్కువ నిధులిస్తూ.. తక్కువ పొందాలా?**

"దేశ ఖజానాకు మనం పెద్ద మొత్తంలో నిధులిస్తూ తక్కువ మొత్తాన్ని పొందుతున్నాం. పన్నుల రూపంలో కేంద్రానికి తమిళనాడు రూపాయి చెల్లిస్తే 29 పైసలే వెనక్కి వస్తోంది. అదే.. యూపీకి రూపాయికి రూ. 2.73బీ మధ్యప్రదేశ్‌కు రూ. 1.73బీ బిహార్‌కు రూ. 6.06 వెనక్కి వస్తున్నాయి. కర్ణాటకకు కేవలం 14 పైసలు, తెలంగాణకు 41పైసలు, కేరళకు 62 పైసలు మాత్రమే వెనక్కి వస్తున్నాయి" అని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం కేటాయింపులు, పన్ను చెల్లింపులను క్రమంగా తగ్గిస్తోందని తప్పుబట్టారు. జనాభాను నియంత్రించాలని 1971లో కేంద్రం నిర్ణయించినప్పటి నుంచీ దక్షిణాది రాష్ట్రాలు అమలు చేశాయని, ఉత్తరాదిలోని పెద్ద రాష్ట్రాలు విఫలమయ్యాయని గుర్తు చేశారు. దక్షిణాదిని రాజకీయంగా కుదించే ఈ పునర్విభజనను అంగీకరించలేమని, అసమగ్ర పునర్విభజన ప్రక్రియ చేపట్టకుండా బీజేపీని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. దీనిపై దక్షిణాది రాష్ట్రాలు ఐక్యంగా పోరాడాలని విజ్ఞప్తి చేశారు.

**తదుపరి భేటీ హైదరాబాద్‌లో..**

పునర్విభజన ప్రక్రియపై తమ రాష్ట్ర శాసన సభలో త్వరలోనే తీర్మానం ఆమోదిస్తామని, తమ తరహాలోనే మిగిలిన రాష్ట్రాల్లోనూ తీర్మానం చేయాలని సహచర ముఖ్యమంత్రులు, ఇతర నేతలకు రేవంత్ విజ్ఞప్తి చేశారు. పునర్విభజనపై తదుపరి సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహిస్తానని, పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లడంపై అప్పుడు చర్చిద్దామని ప్రతిపాదించారు. ఈ పోరాటంలో ప్రజలను భాగస్వాములను చేసేందుకు భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తానని, దక్షిణాదిలోని ప్రతి ఒక్కరూ హక్కుల రక్షణకు కలిసి రావాలని పిలుపునిచ్చారు.

**ఉత్తరాదిని గౌరవిస్తాం.. దక్షిణాది హక్కుల విషయంలో రాజీ పడం**

దక్షిణాది రాష్ట్రాల హక్కుల విషయంలో రాజీ పడబోమని సీఎం రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. డీలిమిటేషన్‌పై చెన్నైలో జరిగిన సమావేశానికి హాజరైన సీఎం దీనిపై ఎక్స్ వేదికగా స్పందించారు. "ఈ పుణ్యభూమి అంబేద్కర్ మహనీయుడు రాసిన రాజ్యాంగం వల్ల సమాఖ్య స్ఫూర్తిని, సామాజిక న్యాయాన్ని, సమాన హక్కులను పొందింది. రాజ్య విస్తరణ కాంక్ష, రాజకీయ ప్రయోజన ఆకాంక్షతో డీలిమిటేషన్‌ను అస్త్రంగా ప్రయోగించి వీటిని విచ్ఛిన్నం చేస్తామంటే మౌనంగా ఉండలేం. ఉత్తరాదిని గౌరవిస్తాం.. దక్షిణాది హక్కుల విషయంలో రాజీపడం" అని స్పష్టం చేశారు. ఈ ధర్మ పోరాటానికి చెన్నై శ్రీకారం చుట్టిందని, న్యాయం జరిగే వరకు, ధర్మం గెలిచే వరకు హైదరాబాద్ ఆకారం ఇస్తుందని పేర్కొన్నారు.

# కత్తి ఒకరికిచ్చి నన్ను యుద్ధం చేయమంటే ఎట్లా!?

మొదటి పేజీ తరువాయి...

ఇప్పుడు అధికారం కాంగ్రెస్ పార్టీకి ఇచ్చింది కూడా ప్రజలే. సరైన పాలకుడిని ఎన్నుకునేటప్పుడే ప్రజలు ఆలోచించాలి. భవిష్యత్తులో ప్రజలు తీర్పు దిశగా ఆలోచించాలి" అని దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని యువతకు పిలుపునిచ్చారు. తెలంగాణ హక్కుల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ శ్రేణులు పోరాడాలని, అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలని అన్నారు.

**సన్నాసులు, దద్దమ్మలు అన్నది అందుకే**

ఇన్నాళ్లూ లేని నీటి గోస ఇప్పుడెందుకు వచ్చిందని మాజీ సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. తెలంగాణకు నీళ్లివ్వాలనే ప్రాధాన్యాన్ని కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం చేయడం వల్లే రాష్ట్రంలో సాగు, తాగునీటి సమస్య నెలకొందన్నారు. "ఉమ్మడి రాష్ట్ర పాలకులు మొదటినుంచీ ఈ ప్రాంత నీటి సమస్యను ఆర్థిక సమస్యగా చూసే అవలక్షణంగా మార్చుకున్నారు. అందుకే తెలంగాణలో సాగునీటి వనరులను కల్పించలేదు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను ప్రతిఘటించలేని నాటి నాయకత్వం ఎంతో నష్టం చేసింది. ఆ ఆవేదనతో, వాళ్ల తెలివితక్కువతనం చూసి, ఉద్యమకాలంలో వాళ్లను దద్దమ్మలు, సన్నాసులు అని తిట్టాను. అంతే తప్ప, ఎవరిపైనా నాకు వ్యక్తిగత కోపం లేదు" అని వ్యాఖ్యానించారు. తెలంగాణకు సాగు, తాగునీరు ఎంతో అవసరమని, రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుకు వెనకాడకుండా ప్రజలకు నీళ్లు అందించాల్సిందేనని డిమాండ్ చేశారు. తెలంగాణకు ప్రధాన శత్రువు కాంగ్రెస్సేనంటూ సాయుధ పోరాట కాలం నుంచి నేటిదాకా పలు సందర్భాల్లో కాంగ్రెస్ చేసిన మోసాలను వివరించారు. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు బీజేపీకి 8 మంది, కాంగ్రెసకు 8 మంది ఎంపీలను ఇచ్చారని, వాళ్లు ఒక్క ఏకానైనా తెచ్చారా? అని ప్రశ్నించారు. అదే పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలుంటే రాష్ట్ర హక్కులను కాపాడుకునేవారని అన్నారు. ఈ నేలపై ఎవరూ శాశ్వతం కాదని, కేసీఆర్ ఎప్పటికీ ఉండడని, అందరూ ఒక్కొక్క కేసీఆర్‌లా తయారు కావాలని పిలుపునిచ్చారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో
# ముందస్తు బెయిల్ ఇవ్వండి

మొదటి పేజీ తరువాయి...

వద్ద ఎలాంటి ఆధారాలు లేవని పేర్కొన్నారు. దర్యాప్తునకు పూర్తిస్థాయిలో సహకరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని, తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన తొలిసారి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

**వైద్య పరీక్షల కోసమే అమెరికాకు..**

"ఫోన్ ట్యాపింగ్ కేసులో నన్ను అక్రమంగా ఇరికించారని తెలియగానే న్యాయవాది ద్వారా ట్రయల్ కోర్టులో మెమో దాఖలు చేసి.. అమెరికాకు ఏ పరిస్థితుల్లో వెళ్లాల్సి వచ్చిందో వివరించాను. కేసు నమోదుకు చాలా కాలం ముందే అమెరికాకు వైద్య పరీక్షల కోసం టికెట్లు బుక్ చేసుకున్నాను. దర్యాప్తు అధికారిని సంప్రదించి ఫోన్ నంబర్ ఇవ్వడంతోపాటు దర్యాప్తునకు అన్నిరకాలుగా సహకరిస్తానని చెప్పాను. అయినా.. తప్పించుకొని పారిపోయాడనే ముద్ర వేయడం సమంజసం కాదు. ఈ విషయాన్ని ట్రయల్ కోర్టు దృష్టికి సైతం తీసుకెళ్లాను. నా ఇంట్లో తనిఖీలు చేసినా ఒక్క ఆధారం కూడా దొరకలేదు. ఫోన్ నంబర్ ఇచ్చినప్పటికీ పోలీసులు నా నుంచి ఏ వివరాలూ కోరలేదు. 2023 డిసెంబరులో రాజీనామా చేసిన మూడు నెలల తర్వాత అమెరికా వచ్చాను. ఇండియాలో ఉన్నప్పుడు ఎవరూ ఫోన్ ట్యాపింగ్ గురించి నన్ను ప్రశ్నించలేదు. రాజకీయ అధికార మార్పిడి వల్లే ఈ కేసులో అక్రమంగా ఇరికించారు. అప్పటి అధికార పార్టీకి సహాయం చేయడానికి ఫోన్ ట్యాపింగ్ చేశాననేది కేవలం అబద్ధం మాత్రమే. నాకు ఏ రాజకీయ ఆసక్తులు, వివక్ష లేవు. దశాబ్దాలుగా సేకరించిన డేటా పోయిందనడం, ఏ-2 ప్రణీత్‌రావుకు ఎక్కువ ప్రమోషన్లు ఇచ్చారనడం పూర్తిగా తప్పు" అని పిటిషన్‌లో ప్రభాకర్‌రావు పేర్కొన్నారు. ఈ పిటిషన్ ఈ నెల 24న జస్టిస్ జె.శ్రీనివాసరావు ధర్మాసనం ఎదుట విచారణకు రానుంది.

# రబ్బర్ స్టాంప్ అధ్యక్షుడు వద్దు

మొదటి పేజీ తరువాయి...

ధర్మం కోసం పని చేసే కార్యకర్తలను బీజేపీ తెలంగాణశాఖ నూతన అధ్యక్షుడు గుర్తించి, వారికి సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో పేరు ప్రఖ్యాతులు ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలు నేతల చేతులు కట్టి పడేస్తున్నారన్నారు. గతంలో బీజేపీని నమ్ముకున్న సీనియర్ నాయకులు, కార్యకర్తలను పక్కనబెట్టారని రాజాసింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. ముందు పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లినా తన మాట వినకపోతే ప్రజల ముందు పెడుతున్నానని రాజాసింగ్ చెప్పారు. ఏదైనా సమస్య ఉంటే పార్టీ పెద్దలకు చెప్పాలే గానీ, మీడియా ముందుకు ఎందుకు వెళుతున్నారని తనపై అవాకులు చెవాకులు పేలుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పోస్టులు ఉన్నా ఉద్దేశపూర్వకంగానే ఎవరికీ ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే, తాను అధ్యక్ష పదవి రేసులో లేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. పార్టీ అధిష్టానం తనకు కేంద్రమంత్రి పదవి బాధ్యత అప్పగించిందన్నారు. పార్టీ నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తనకు ముఖ్యం అని చెప్పారు. క్రమశిక్షణ గల కార్యకర్తగా పార్టీ హై కమాండ్ నిర్ణయమే శిరోధార్యం అని స్పష్టం చేశారు. ఇప్పటికే బీజేపీ తెలంగాణ శాఖ అధ్యక్షుడి నియామకంపై రెండు, మూడు సార్లు అభిప్రాయ సేకరణ జరిపినా, పార్టీ అధ్యక్షుడిగా తనను బాధ్యతల నుంచి ఎప్పుడు తప్పిస్తారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎదురుచూస్తున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి నియామకంపై అసాధారణ జాప్యంతో పార్టీ శ్రేణుల్లో నిరాశా నిస్పృహలు నెలకొన్నాయి.

# కేటీఆర్ పాదయాత్రకు అంతా సిద్ధం



హైదరాబాద్ : భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్త టూర్ ప్రారంభమైంది. తెలంగాణ జిల్లాల్లోని పార్టీ కార్యకర్తలతో ఆయన సమావేశమవుతున్నారు. సూర్యపేట జిల్లా బీఆర్ఎస్ కార్యకర్తలతో కేటీఆర్ భేటీ అయ్యారు. సడెన్‌గా ఇలా కార్యకర్తల వద్దకు వెళ్లాలనే నిర్ణయం వెనుక చాలా పెద్ద కారణమే ఉంది.ఏప్రిల్ 27వ తేదీన బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం. 25 సంవత్సరాలు పూర్తి చేసుకోనుంది గులాబీ పార్టీ. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున సంబరాలు తెలంగాణ వ్యాప్తంగా జరుపుకోవాలని ఆ పార్టీ నిర్ణయం తీసుకుంది. పార్టీ ప్లీనరీ సభ, ఏప్రిల్ 10 నుంచి 27వ తేదీ వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం, ఏప్రిల్ 27వ తేదీన వరంగల్‌లో జరిగే భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై కేటీఆర్ ఈ భేటీల్లో చర్చిస్తారు. దీని కోసం అన్ని జిల్లాల్లో సన్నాహక సభలు నిర్వహించనున్నారు.తెలంగాణ వ్యాప్తపర్యటన ఇప్పుడు పార్టీ వర్గాల్లోను, రాజకీయంగాను చర్చ సాగుతోంది. పార్టీకి కేటీఆర్ అండ్ హరీశ్‌రావు రెండు కళ్లు. 2018 ఎన్నికల తర్వాత కేటీఆర్‌కు వర్కింగ్ ప్రసిడెంట్‌గా కేసీఆర్ ప్రమోషన్ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో గెలిచిన తర్వాత కేసీఆర్ కేబినెట్‌లో కేటీఆర్‌తోపాటు హరీశ్‌రావుకు చోటు కల్పించలేదు. పార్టీలో కేటీఆర్‌కు ప్రమోషన్ ఇచ్చిన కేసీఆర్ హరీశ్‌కు ఏడాది తర్వాత ఆర్థికమంత్రిగా ఛాన్స్ ఇచ్చారు. గత శాసనసభ ఎన్నికల్లోను కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తే హరీశ్‌రావు మాత్రం మెదక్ జిల్లాకే పరిమితమయ్యారు. హరీశ్‌రావును కూడా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించేలా చేసి ఉంటే ఫలితం మరోలా ఉండేదన్న వాదన హరీశ్ అభిమానులు, పార్టీ నేతలు ప్రస్తావిస్తుంటారు. గతంలో ఇలా లీడ్ తీసుకొని పార్టీ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్న సందర్భాలు చాలా తక్కువ. ప్రత్యేక కార్యక్రమాలకే వెళ్లారు తప్ప ఇలా ఎప్పుడూ వెళ్లలేదు. ఇప్పుడు మాత్రం రాష్ట్రవ్యాప్తంగా టూర్ పెట్టుకున్నారు. ఈ మధ్య కాలంలోనే కేటీఆర్ మనసులో మాట చెప్పారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని ప్రకటించారు. అప్పట్లో ఇదో పెద్ద చర్చకు దారి తీసింది. పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ సూచనతోనే ఈ ప్రకటన చేశారా లేక కేటీఆర్ తనకు తానుగానే కార్యాచరణ ప్రకటించారా అన్న డిస్కషన్ పార్టీ వర్గాల్లో నడిచింది. ఇప్పుడు పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహిస్తోంది. దీన్ని విజయవంతం చేసే బాధ్యతను వర్కింగ్ ప్రసిడెంట్‌గా ఉన్న కేటీఆర్‌కు పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ అప్పగించారు. అందుకే కేటీఆర్ రాష్ట్ర టూర్ చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో సన్నాహక సభలు నిర్వహించి పార్టీ నేతలతో మాట్లాడతారు. ఇది కేవలం సిల్వర్ జూబ్లీ వేడుకల కోసం చేస్తున్న సన్నాహకం మాత్రమే కాదంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఇది ఓ రకంగా పార్టీ అంతా కేటీఆర్ కనుసన్నల్లోకి తీసుకొచ్చే ఎత్తుగడగా చెబుతున్నారు. కేటీఆర్‌కు కీలక బాధ్యతలు అప్పగిస్తారని ఎప్పటి నుంచో చర్చ నడుస్తున్నా అదే టైంలో సీనియర్ అయిన హరీశ్ పరిస్థితి ఏంటీ ఏ బాధ్యతలు అప్పగిస్తారనే మాట కూడా వినిపిస్తోంది. గులాబీ పార్టీలో సీనియర్ లీడర్లలో హరీశ్ రావు ఒకరు. పార్టీ ట్రబుల్ షూటర్‌గా ఆయనకు పేరు ఉంది. కేసీఆర్ పార్టీపరంగా అప్పగించే ప్రత్యేకమైన కార్యక్రమాలు నిర్వహించడంలో దిట్ట. పార్టీలో ఏ సంక్షోభం వచ్చినా దాన్ని చల్చార్చేది హరీశ్ రావేనని పార్టీ నేతలు చెబుతారు. అటు పార్టీ సీనియర్లను, జూనియర్లను సమన్వయం చేస్తూ పార్టీకి అనుసంధానకర్త పాత్ర పోషిస్తారని టాక్. పార్టీలో కేటీఆర్ కన్నా హరీశ్‌రావే సీనియర్. అయితే కేటీఆర్‌కు ప్రమోషన్ ఇచ్చిన కేసీఆర్ హరీశ్ రావు పాత్ర మాత్రం తేల్చలేదు. మరి ఇప్పుడు గులాబీ సంబరాల సన్నాహక సభలకు కేవలం కేటీఆర్ ఒక్కరే వెళ్తారా... లేక హరీశ్ రావు కూడా జిల్లాలు పర్యటిస్తారా అన్న స్పష్టత ఇంకా లేదు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సంబరాలు, పార్టీ సభ్యత్వ నమోదు, ఏప్రిల్ 27 నాటి బహిరంగ సభ నిర్వహణకు టైం లేదు. దీంతో జిల్లాల పర్యటన బాధ్యతలు హరీశ్‌రావుకు కూడా అప్పగిస్తారా అప్పగించరా అన్న ఉత్కంఠ నెలకొంది. సాధారణంగా భారీ బహిరంగ సభలను విజయవంతం చేసే బాధ్యతలను హరీశ్ రావుకే ఎక్కువగా కేసీఆర్ అప్పగించిన సందర్భాలు ఉన్నాయి. వాటిని విజయవంతం చేసిన చరిత్ర హరీశ్ రావుకు ఉంది. ఏప్రిల్ 27వ తేదీ భారీ బహిరంగ సభ బాధ్యతలు హరీశ్ రావుకే అప్పగించవచ్చన్న వార్తలు వస్తున్నాయి.పార్టీలో ఉద్యమం నాటి నుంచి తనకుంటూ ప్రత్యేక పాత్ర పోషిస్తున్న ఎమ్మెల్సీ కవితకు అప్పగించే బాధ్యతలు ఏంటనే మరో చర్చ నలుగుతోంది. మద్యం కేసులో జైలుకు వెళ్లి వచ్చినప్పటి నుంచి కవిత దూకుడుగా రాజకీయాల్లో పాల్గొంటున్నారు. ఎస్సీ, బీసీ వర్గాల సమస్యలు, డిమాండ్లపై సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీకి కౌంటర్లు ఇస్తూ పార్టీని బలోపేతం చేసే విషయంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆమెకు కూడా ఎలాంటి పార్టీ పదవి ఇవ్వలేదు. కేటీఆర్‌కు పార్టీలో లీడింగ్ పోజిషన్ ఇచ్చిన కేసీఆర్, హరీష్ అండ్ కవితకు అప్పగించే బాధ్యతలు ఏంటనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. వీరంతా కేసీఆర్ కుటుంబ సభ్యులే. అయినా ఉద్యమాలు చేశారు. రాజకీయాల్లో కూడా ప్రూవ్ చేసుకున్నారు. పార్టీ క్యాడర్‌పై ఈ ముగ్గురి ప్రభావం చాలా ఉంటుంది. అందుకే హరీశ్రావు, కవితకు భవిష్యత్ ఏంటని పార్టీలో వారి పాత్ర గురించే అందరూ ఎదురు చూస్తున్నారు.

# ఎస్సీ వర్గీకరణతో దేశానికి ఆదర్శంగా తెలంగాణ

## - 30 ఏళ్ళ వర్గీకరణ పోరాటానికి దారి చూపిన కాంగ్రెస్

పెద్దపల్లి : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మకం, 11ఏళ్ళలో తెలంగాణకు బీజేపీ చేసిందేమిలేదని, సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించి దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఎస్సీ వర్గీకరణ, బిసిలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లుకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం పట్ల పెద్దపల్లి పట్టణం లోని చేకురాయి క్రాస్ నుండి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ఈ సందర్భంగా జెండా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ, మాదిగ ఉపకులాలు చేసిన పోరాటానికి దారిచూపిన ఘనత కాంగ్రెస్ దేనన్నారు. సుప్రీం కోర్టులో రాష్ట్ర ప్రభుత్వ పేరు ప్రఖ్యాతులు గల 4 గురు న్యాయవాదులను నియమించి 7 గురు న్యాయమూర్తుల ధర్మాసనానికి బలమైన వాదనలు వినిపించి 6 గురు న్యాయమూర్తులు వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం తీర్పు వచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేశారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణతో మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం జరిగిందన్నారు. అందరినీ సమన్వయం చేస్తూ ఎస్సీ వర్గీకరణకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి మండలికి కృతజ్ఞతలు తెలిపారు.

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాజ్యాంగం మేరకు రాష్ట్రంలో షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ ద్వారా ఎస్సీలను 3 భాగాలుగా విభజించిన 15 శాతం రిజర్వేషన్లు వాటా తేల్చామని అన్నారు. 1930లో బ్రిటీష్ కాలంలో కుల గణన జరిగిందని, 95 ఏళ్ళ తర్వాత తెలంగాణలో బీసీ కులగణన నిర్వహించడం చారిత్రాత్మకమన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ఆమోదించారని తెలిపారు. బీసీ బిల్లును కేంద్రానికి పంపి పార్లమెంటులో చట్టబద్ధత పొందేవరకు పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ పోరాడాలని కోరారు. పార్లమెంటులో బీసీ బిల్లుకు ఆమోదం తెలిపి బీజేపీ తన చిత్తశుద్ధిని నిరూపించు కోవాలని హితవు పలికారు. 11 ఏళ్ళ పాలనలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు చేసిందేమిలేదని విమర్శించారు. ఎన్డీయే పాలనలో దేశం ఆర్థికంగా దివాళ తీసిందని, మోడీ అసమర్థ పాలనకు ఇదే నిదర్శనమన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు గుండు సున్నా ఇచ్చారని ఎద్దేవా చేశారు. నల్ల చట్టాల పేరుతో రైతులను ఢిల్లీ నడి ఒడ్డున కాల్చి చంపిన బీజేపీకి కాంగ్రెస్ పై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 1200 కోట్లు సన్నవడ్లకు బోనస్ చెల్లిస్తే పెద్దపల్లి నియోజక వర్గ రైతులకు రు. 58.62 కోట్లు సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 చొప్పున బోనస్ చెల్లించమని తెలిపారు. యువ వికాసం ద్వారా అర్హులైన యువతకు ఉపాధి కోసం సబ్సిడిపై రుణాలు అందజేస్తామని తెలిపారు. రాష్ట్రంలో పారదర్శకంగా పాలన చేస్తూ అభివృద్ధి, సంక్షేమం సాధిస్తుంటే బీఆర్ఎస్ నేత కేటీఆర్ కళ్ళు, చెవులు లేని గుడ్డి, చెవిటి వాడిలా ప్రవర్తిస్తున్నారని ఎద్దేవా చేశారు. రానున్న యాసంగిలో కూడా గింజ కటింగ్ లేకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తామని, సన్న వడ్లకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించేందుకు నిరంతరం కాల్వల వెంట తిరుగుతున్నామని, పొలాలు ఎండకుండా సాగు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పార్టీ కార్యకర్తల కృషితోనే పార్టీకి మనుగడ ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి పునాది అని, యువ వికాసం పథకం ద్వారా అర్హులైన కార్యకర్తలకు సబ్సిడీ రుణాలు అందజేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని వివరించారు. సమావేశంలో మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, ప్రకాష్ రావు, తిరుపతి రెడ్డి, నాయకులు గోపగాని సారయ్య గౌడ్, మస్రత్, బూశనవేణ సురేష్ గౌడ్, సందనవేన రాజేందర్, బండారి సునీల్, ఆరె సంతోష్, కడార్ల శ్రీనివాస్, దొడ్డుపల్లి జగదీష్, జాని, బొడ్డుపల్లి శ్రీనివాస్, బూతగడ్డ సంపత్, సుధాకర్ రెడ్డి, నేత్తెట్ల కుమార్, గుజ్జుల కుమార్, ఆరగొండ రాజ్ కుమార్, రవీందర్, పరమేశ్వర్, దాసరి రాజేశం, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొల్లగొడుతున్న ప్రకృతి సంపద

ఆదిలాబాద్ : ఆదిలాబాద్ జిల్లాలో అక్రమ మొరం తవ్వకాల దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. మొరం వ్యాపారులు కొంమంది స్థానిక రాజకీయ నాయకుల అండదండలతో ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మొరం తవ్వకాలు చేపడుతున్నారు. ఎలాంటి అనుమతులు లేక కొందరు, కొన్ని ప్రాంతాలకే అనుమతులు తీసుకొని పలు చోట్ల అక్రమంగా మొరం తవ్వేస్తున్నారు. అధికారుల నిఘా కరువవ్వడంతో వ్యాపారస్తులు విచ్చలవిడిగా తమ దందాను కొనసాగిస్తున్నారు.ప్రకృతి సంపదను కొల్లగోడుతున్న మొరం బాకాసుర్లు ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న కోట్లు దండుకొంటున్నారు. ఎత్తయిన గుట్టలతో పాటు సమాంతరంగా ఉన్న గట్టి నేలలను ఇలా దేన్ని వదలకుండా ఇష్టానుసారంగా దందా కొనసాగిస్తున్నారు. జిల్లాలోని బోథ్, తలమడుగు, తాంసి, నేరడీగొండ, భీంపూర్ బేలా, జైనథ్, అదిలాబాద్ రూరల్ మండలంలోని పలు ప్రాంతాలు, ఇచ్చోడ, వంటి ఏరియాలలో అక్రమ దందా కొనసాగుతున్నాయి. అక్రమంగ మొరం దందా చేస్తున్న వ్యాపారులు ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు. చెట్లు పుట్టలే కాదు పెద్దపెద్ద గుట్టలను సైతం వదలడం లేదు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా అక్రమంగా మొరం తవ్వేస్తూ నెల మట్టం చేసేస్తున్నారు. ముఖ్యంగా మారుమూల మండలాల్లో మొరం తవ్వకాలు కొనసాగుతున్నాయి. దర్జాగా మొరం తవ్వకాలు చేపడుతున్న మొరం భకాసురులు కోట్లకు పడగేత్తుతున్నారు. ఫలితంగా విలువైన గుట్టలు, ప్రకృతి సంపద కనుమరుగు అవుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా అక్రమ మొరం తవ్వకలతో పలు ప్రాంతాల్లో గుంతలు ఏర్పడుతు న్నాయి. గ్రామ శివారుల్లోని ప్రభుత్వ భూముల్లో మొరం కోసం లోతుగా తవ్వేస్తుండడంతో పెద్దపెద్ద గుంతలు ఏర్పడుతున్నాయి. దింతో ఈ గుంతల్లో వర్షపు నీరు నిండి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికి మొరం కోసం తవ్విన గుంతల్లో చిన్నారులు పడి మృతి చెందిన ఘటనలు చాలానే ఉన్నాయి.వన్య ప్రాణులు సైతం గుంతలలో పడి ప్రాణాలను కోల్పోతున్నాయి. ఇటీవల ఆదిలాబాద్ రూరల్ మండలం యపల్ గూడలో గుంతలో పడి ఓ బాలుడు మృతి చెందారు. బంగారు గూడ సమీపంలో గుంతలో ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడటంతో ఓ మహిళ దుర్మరణం చెందింది. ఇలాంటి ఘటనలు పలు చోట్ల చోటుచేసుకున్నాయి. జిల్లాలో కొనసాగుతున అక్రమ్న మొరం తవ్వకాలను కడ్డడి చేయాల్సిన అధికారులు వ్యాపారస్తుల నుండి మామూళు తీసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దింతో ఎలాంటి భయం లేకుండా మొరం బాకాసురులు నెలల తరబడి జేసీబీ, క్రేన్ ల సహాయంతో రాత్రి పగలు అనే తేడా లేకుండా 24 గంటల పాటు మొరం ను తవ్వేస్తున్నారు.టిప్పర్ లలో తవ్విన మొరం ను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమ దందా ను కట్టడి చేయాల్సిన అధికారులు నామమాత్రంగా దాడులు చేస్తూ వ్యాపారస్థులకు సహకరిస్తున్నరనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అడిగేవారు ఎవరు లేరు కదా అని విచ్చల విడిగా తమ పని కానిచ్చేస్తు ప్రభుత్వ ఖజానా కు గండి కొడుతున్నారు. గత పది సంవత్సరాల కాలం నుంచి తవ్వకాలు ఇంకా ఎక్కువగానే జరుగుతుండడం గమనార్హం. ఈ దందాను అడ్డుకునే నాథుడే కరువయ్యాడు.రోజుకు వందల కొద్ది టిప్పర్లలో మొరం ను తరలిస్తూ ప్రకృతిని కొల్లగొడుతున్నారు. మొరం భకానురులు చేస్తున్న ఈ ఆక్రమ తవ్వకాలపై అడ్డూ అదుపు లేకుండా పోయింది. పల్లెల్లో శివారు ప్రాంతాలన్నీ మొరం అక్రమ తవ్వకాలతో చెరువులను తలపిస్తున్నాయి ప్రకృతి సంపదను దోచుకుంటున్న మొరం భకాసురులపై ఇకనైనా ప్రభుత్వం, అధికారులు దృష్టి సారించి కొరడా ఝులిపించాల్సిన అవసరం ఎంతైన ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. లేకుంటే భవిష్యత్తులో పెద్ద పెద్ద మొరం గుంతలు ఏర్పడే అవకాశం ఉంది.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన పోలీస్ కమీషనర్

నిజామాబాద్ :మార్చ్ 22 (ప్రజా కలం)

పదవ తరగతి పరీక్షలకు సంబంధించి నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ జిల్లా కేంద్రంలోని పరీక్షలు జరుగుతున్న ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ ల పరీక్ష కేంద్రాలు సందర్శించి పరీక్షా సరళి పరిశీలించారు.పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ కూడా లోపాలు ఉండకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 అమలులో ఉంటుందని, అన్ని పరీక్ష కేంద్రాలవద్ద ఎలాంటి అవంచనియా సంఘటనలు జరుగకుండా జిల్లా పోలీస్ శాఖ పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను సమర్థంగా నియంత్రించాలి అని పోలీసు అధికారులను ఆదేశించారు.విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని, ఎవ్వరూ కూడా అవకతవకలకు పాల్పడవద్దని ప్రతీ ఒక్కరు కష్టపడి చదివి టైమ్ మేనేజ్మెంట్ చేసుకుంటూ పరీక్షలు రాయాలని కోరారు. విద్యార్థులు నిర్నిత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు రావాలని అన్నారు. పరీక్షా కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు అన్నారు. అలాగే స్పార్ట్ వాల్యేషన్ జరుగుతున్న నిర్మల హృదయ స్కూల్ సందర్శించి పరిశీలించారు ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ శ్రీనివాస్ రాజ్ మరియు బందోబస్తు సిబ్బంది పాల్గొన్నారు .








## శ్రీ చైతన్య లో ముగిసిన టాస్క్ ఆధ్వర్యంలో

# ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం

పాలేరు మార్చి 22(ప్రజా కలం న్యూస్)

స్థానిక పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కలశాల లో ప్రముఖ సాఫ్ట్వేర్ సంస్థ అయిన ఇన్ఫోసిస్ ఆధ్వర్యంలో క్యాంపస్ టు కార్పొరేట్ కనెక్ట్ అనే అంశం పై రెండు రోజుల ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ని ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేట్ ఇంజనీరింగ్ డిగ్రీ కళాశాల ల నుంచి టాస్క్ ఎంపిక చేసిన 60 మంది ఆధ్యాపకులకి నిర్వహించారు.

ఈ కార్యక్రమం కి రిసోర్స్ పర్సన్ గా విచ్చేసిన ఇన్ఫోసిస్ తెలంగాణ స్టేట్ హెడ్ నివాస్ మాట్లాడుతూ ఇన్ఫోసిస్ క్యాంపస్ కనెక్ట్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మరియు అధ్యాపకులు పరిశ్రమకు సంబంధించిన టెక్నాలజీ సంబంధిత సమాచారం మరియు కోర్సువేర్‌ను యాక్సెస్ చేయడానికి వీలుగా రెండు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహిస్తుంది అని దీనిలో విద్యా అనుభవాలను ఉత్తమ బోధన పద్ధతులను అధ్యాపకులతో పంచుకుంటుంది అని అన్నారు. ఈ రెండు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా అధ్యాపకులకు పరిశ్రమ-విద్యా సంబంధాలను మరింతగా పెంచుకోవడం, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సిలబస్ లో మార్పులు చేయడం, ఇన్ఫోసిస్‌తో అధ్యాపకులు విద్యార్థులు పరిశోధనలు కొనసాగించడానికి, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులతో ప్రాజెక్ట్ వర్క్ చేయించడం వంటి అంశాల పై అవగహన కల్పిస్తామని అన్నారు. కళాశాల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్, మాట్లాడుతూ "విద్యారంగంలో న్యూ ఎడ్యుకేషన్ పాలసీ ద్వారా సమూలమైన మార్పులు వస్తున్నాయి అని, విద్యార్థులను ప్రపంచతో పోటీ పడే విధంగా వారిని తయారు చేయడం, మార్పులకి అనుగుణంగా టెక్నికల్ విద్య నాణ్యతను పెంచడంలో అధ్యాపకుల పాత్ర ఎంతో కీలకం అని,దీనిలో భాగంగా ఇన్ఫోసిస్ తో కలిసి ఈ ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నాము అని అన్నారు.


టాస్క్ ఉమ్మడి ఖమ్మం జిల్లా మేనేజర్ దినేష్ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని 60 మంది అధ్యాపకులు 25 ఇంజనీరింగ్,డిగ్రీ కళాశాల ల నుంచి హాజరు అయ్యారు అని, ఈ కార్యక్రమం ద్వారా ఇక్కడ అధ్యాపకులు నేర్చుకున్న అంశాలను తమ కళాశాల అధ్యాపకుల తో పంచుకోవాలి అని అన్నారు. కళాశాల డైరెక్టర్ శ్రీ విద్య, మాట్లాడుతూ విద్యార్థులు పట్టభద్రులైన తర్వాత పరిశ్రమల అవసరాలకు సిద్ధంగా ఉండేలా చేయడానికి, క్యాంపస్ ప్లేసెమెంట్ ఎంపికలకు తగినట్టు గా వారికీ కావాల్సిన టెక్నికల్ నాలెడ్జి అందించడానికి ఆధ్యాపకులకి ఈ ప్రోగ్రాం ఎంతో తోడ్పాటు అందిస్తుంది అని, అందరూ వినియోగించుకోవాలని అని అన్నారు.కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గితిక మాట్లాడుతూ ఇన్ఫోసిస్ వంటి సంస్థలు ఫాకల్టీ డెవలప్మెంట్ వంటి కార్యక్రమం నిర్వహించి తమ వంతు బాధ్యత నిర్వహిస్తుంది అని, దానిని ఆచరించి విద్యార్థులకు చేరవేసి, ఆచరించేలాగా చేయడం లో అధ్యాపకుల పాత్ర కీలకం అని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మురళి కృష్ణ, మాట్లాడుతూ ప్రతి అధ్యాపకుడు నిత్య విద్యార్థి అని, ఎప్పటికప్పుడు కొత్త అంశాలపై అవగాహన ఉండాలని దాని ద్వారా విద్యార్థులకు బోధన సులభతరం అవుతుందని దానిలో భాగంగా శనివారం ఎఫ్ డి పి ప్రోగ్రాం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ డాక్టర్ వి సుదర్శన్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, పాలిటెక్నిక్ ఇన్చార్జి సిహెచ్ కృష్ణ ప్రసాద్ వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ హరిప్రసాద్ డాక్టర్ చిరంజీవి శ్రీ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు వినతి

నిజామాబాద్ : మార్చ్ 22 (ప్రజా కలం)

బోధన్ మండలం లోని భవానిపేటలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి అగ్రవర్ణ వర్గాలు అడ్డంకులు కలిగిస్తున్నాయని దళిత నాయకుడు బంగారు సాయిలు, MPJ జిల్లా అధ్యక్షుడు శేఖ్ హుస్సేన్, సక్కి విజయ్ ఆరోపించారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు వారు జిల్లా సబ్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. విగ్రహ స్థాపనకు తక్షణ అనుమతులు ఇచ్చి ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే, విగ్రహ ప్రతిష్ఠాపనకు అడ్డంకులు సృష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవి, ప్రభంజన్, గ్రామస్థులు పాల్గొన్నారు.



## రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి వినతి పత్రం అందజేసిన యువకులు

అడ్డగూడూరు /మార్చి 22(ప్రజాకలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం వెల్దేవి గ్రామానికి బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ.. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి వినతి పత్రం అందించడం జరిగింది. హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రాచకొండ సతీశ్ గౌడ్ ఆధ్వర్యంలో కుంభం నరేందర్ గౌడ్,చిలుకూరి తిరుమలేష్ గౌడ్, తదితరులు మంత్రిని కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేయగా..సానుకూలంగా స్పందించి,వీలైనంత త్వరగా బస్సు సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.మా విజ్ఞాపనకు స్పందించి,బస్సు సౌకర్యం కల్పిస్తామని హామి ఇచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.


## దక్షిణ మధ్య రైల్వే

మమ్మల్ని అనుసరించండి X@SCRailwayindia. ద.మ.రైల్వేలోని టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చును

నం. Y/C.256/Comml.Pub/NFR/2024-25. తేది:21.03.2025 PUB/0296

దక్షిణ మధ్య రైల్వే యొక్క హైదరాబాద్ డివిజన్‌లో సకలవిధ సేవల కేటగిరి, PMBJK", వాటర్ వెండింగ్ మిషన్‌లు & పార్కింగ్ కాంట్రాక్టుల ద్వారా వాణిజ్య ప్రచార కాంట్రాక్టల ప్రదానం. ఇ-వేలం షెడ్యూలు దిగువ ఇవ్వబడినది

| క్ర. సం | కేటగిరి | కేటలాగ్ నం | వివరాలు | వేలం తేది | వేలం ప్రారంభ సమయం | వేలం ముగింపు సమయం |
|---|---|---|---|---|---|---|
| 1 | MSS-HYB-KRNT-Hlthk-13-24-1 (సకల విధ స్టాటిక్ సేవలు- హెల్త్ కియోస్క్) | HYB-MSS-030 | హెల్త్ కియోస్క్ ఇన్‌స్టాలేషన్ నిర్వహణ మరియు ఆపరేషన్ | 29.03.25 | 11.10 | 11.40 |
| 2 | MSS-HYB-MJF-PSKsk-85-25-1 (సకల విధ స్టాటిక్ సేవలు- పూజ సామాగ్రి కియోస్క్) | HYB-MSS-030 | మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్‌లో పూజా సామాగ్రి కియోస్క్‌ను నెలకొల్పుట మరియు ఆపరేట్ చేయుట) | 29.03.25 | 12.00 | 12.30 |
| 3 | MSS-HYB-BSX-PSKsk-86-25-1 (సకల విధ స్టాటిక్ సేవలు- పూజ సామాగ్రి కియోస్క్) | HYB-MSS-030 | బాసర రైల్వే స్టేషన్ వద్ద పూజా సామాగ్రి కియోస్క్‌ను నెలకొల్పుట మరియు ఆపరేట్ చేయుట) | 29.03.25 | 12.10 | 12.40 |
| 4 | MSS-HYB-BS-75-24-1 (సకల విధ స్టాటిక్ సేవలు- బ్యాటరీ స్వాపింగ్ స్టేషన్స్) | HYB-MSS-030 | హైదరాబాద్ డివిజన్‌పై విద్యానగర్ (సన్-అర్బన్) స్టేషన్‌లో బ్యాటరీ స్వాపింగ్ స్టేషన్ | 29.03.25 | 11.00 | 11.30 |
| 5 | PMBJK-HYB-MBNR-PMBJK-3-25-1 | HYB-PMBJK-MBNR | ప్రధాన మంత్రి భారతీయ జనౌషధి కేంద్రం నెలకొల్పుట మరియు ఆపరేట్ చేయుట | 31.03.25 | 11.00 | 11.30 |
| 6 | MSS-HYB-KCG-WVM-79-24-1 (సకల విధ స్టాటిక్ సేవలు- వాటర్ వెండింగ్ మిషన్స్) | HYB-MSS-030 | స్టేషన్ల పేరు- కాచిగూడ వద్ద స్వతంత్ర ప్రాతిపదికన వాటర్ వెండింగ్ మెషిన్ల స్థాపన మరియు నిర్వహణ కోసం కాంట్రాక్టు ప్రదానం- 04 యూనిట్లు | 29.03.25 | 11.20 | 11.50 |
| 7 | MSS-HYB-KRNT-WVM-69-24-1 (సకల విధ స్టాటిక్ సేవలు- వాటర్ వెండింగ్ మిషన్స్) | HYB-MSS-030 | స్టేషన్ల పేరు-కర్నూల్ సిటీ వద్ద స్వతంత్ర ప్రాతిపదికన వాటర్ వెండింగ్ మెషిన్ల స్థాపన మరియు నిర్వహణ కోసం కాంట్రాక్టు ప్రదానం- 01 యూనిట్లు | 29.03.25 | 11.30 | 12.00 |
| 8 | MSS-HYB-NZB-WVM-68-24-1 (సకల విధ స్టాటిక్ సేవలు- వాటర్ వెండింగ్ మిషన్స్) | HYB-MSS-030 | స్టేషన్ల పేరు-నిజామాబాద్ వద్ద స్వతంత్ర ప్రాతిపదికన వాటర్ వెండింగ్ మెషిన్ల స్థాపన మరియు నిర్వహణ కోసం కాంట్రాక్టు ప్రదానం- 01 యూనిట్లు | 29.03.25 | 11.40 | 12.10 |
| 9 | MSS-HYB-GWD-WVM-70-24-1 (సకల విధ స్టాటిక్ సేవలు- వాటర్ వెండింగ్ మిషన్స్) | HYB-MSS-030 | స్టేషన్ల పేరు-గద్వాల్ వద్ద స్వతంత్ర ప్రాతిపదికన వాటర్ వెండింగ్ మెషిన్ల స్థాపన మరియు నిర్వహణ కోసం కాంట్రాక్టు ప్రదానం- 01 యూనిట్లు | 29.03.25 | 11.50 | 12.20 |
| 10 | పార్కింగ్ | HYB-PRKG-42 | ఫలక్‌నుమా, సిద్దిపేట, అక్కన్నపేట అల్వాల్ (పశ్చిమం వైపు), గుండ్లపోచం పల్లి మీర్జాపల్లి, రైల్వే స్టేషన్లు అనగా 05 స్టేషన్ల వద్ద పార్కింగ్ లాట్‌ల ప్రదానం | 29.03.25 | 10.00 | 11.20 |


A0374 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్


# సృజనకు సరికొత్త రూపం

## ప్రపంచ వినోద రంగ ముఖచిత్రాన్ని మార్చనున్న వేవ్స్ 2025

హైదరాబాద్ మార్చి22 (ప్రజాకలం)

అసలైన కథలు, వినూత్న మైన వినోదాల కోసం పరితపిస్తోన్న ఈనాటి పరిస్థితుల్లో ప్రపంచ మీడియా రంగ రూపురేఖలను మార్చేందుకు భారత్ సిద్ధమైంది. ప్రపంచ దృశ్య, శ్రవణ, వినోద సదస్సు (వేవ్స్) మీడియా, వినోద రంగానికి సంబంధించిన ఓ అసాధారణ కార్యక్రమం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సృష్టికర్తలు (క్రియేటర్స్), విధాన రూప కర్తలు, ప్రేక్షకులు కంటెంట్‌లో నిమగ్నమయ్యే తీరులో మార్పు తెస్తూ సరికొత్త నిర్వచనాన్ని అందిస్తుంది. 2025 మే 1 నుంచి 4 వరకు ముంబయిలో వేవ్స్ కార్యక్రమం ప్రారంభం కానున్నది. సృష్టికర్తల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ చేపట్టిన కార్యక్రమాల్లో ఇదే గొప్పది. వినోదానికి సంబంధించిన వాతావరణాన్ని సృష్టించటంలో- ప్రపంచ వినోద రంగంలో ఒక కొత్త అధ్యాయాన్ని లిఖించబోతున్నది. దశాబ్దాలుగా భారత్ తన సినిమాలు, సంగీతం, డిజిటల్ కంటెంట్‌తో ప్రపంచాన్ని ఆకర్షించే కథలకు పుట్టినిల్లుగా ఉంది. సృతనాత్మకత విషయంలో గొప్ప ప్రతిభ ఉన్నప్పటికీ ప్రపంచ వినోద పరిశ్రమ గతిని నిర్దేశించే స్థాయికి చేరుకోలేదు. ఈ పరిస్థితిని మార్చేందుకు 'వేవ్స్' కార్యక్రమం ప్రయత్నిస్తుంది. వేవ్స్ అంటే కేవలం భారతీయ సృజనాత్మకతను ప్రదర్శించటం వరకే పరిమితం కాలేదు. మీడియా, వినోదం, సాంకేతికతలకు సంబంధించి ప్రపంచవ్యాప్తంగా జరిగే ఆలోచనలకు సరికొత్త రూపాన్ని ఇవ్వనున్నది. ఆర్థిక విధానానికి కేంద్రం దావోస్ అయితే, సినిమాకి ఆలయం వంటిది కేన్స్. నవోన్మేషన, సృజన, పరస్పర సహకారం ద్వారా వినోద రంగాన్ని 'కళా నైపుణ్యాల సంగమం'గా మార్చడం వేవ్స్ లక్ష్యం. వేవ్స్ అనేది కేవలం ఏదో భారీగా నిర్వహిస్తున్న కార్యక్రమం అనుకుంటే పొరపాటు. సృష్టికర్తలు, వ్యాపారులు, పెట్టుబడిదారులకు అవకాశాలను సృష్టించే వాస్తవ కార్యక్రమం. పురాతన ఇతిహాసాలు, జానపదాల నుంచి కృత్రిమ మేధ ఆధారిత కంటెంట్, డిజిటల్ రూపంలోని అద్భుతమైన కథనాల వరకు కథల విషయంలో దేశ వారసత్వానికి భారత్ పెవిలియన్ ఒక వేదికగా ఉంటుంది. దీని ద్వారా మన కథలు కాలాతీతమైనవని, మన కథనం అత్యాధునికమైనదని ప్రపంచానికి భారత్ చాటిచెప్తుంది. అదే సమయంలో ఏడాది పొడవునా అందుబాటులో ఉండే ప్రపంచ స్థాయి కంటెంట్ మార్కెట్ ప్లేస్ అయిన వేవ్స్ బజార్ కంటెంట్ విషయంలో కొనుగోలు, అమ్మకం, సరఫరా విధానాన్ని మార్చేందుకు సిద్ధంగా ఉంది. సంప్రదాయ తీరులో పండగలప్పుడు మాత్రమే కొనుగోలు నమూనాను మార్చి ప్రపంచ స్థాయి లావాదేవీలు సంవత్సరం మొత్తం స్థిరంగా ఉండేలా ఈ డిజిటల్-ఫస్ట్ ప్లాట్‌ఫామ్ చూసు కుంటుంది. తద్వారా దేశవిదేశాల్లోని కంటెంట్ సృష్టికర్తలకు ఎల్లప్పుడూ తమ సృజనాత్మకతను డబ్బుల రూపంలోకి మార్చుకునే (మానిటైజేషన్) వ్యవస్థ అందుబాటులో ఉండేలా చేస్తుంది. ఇటీవల విజయం సాధించిన "డ్యూన్: రెండో భాగం" ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో 2025 ఆస్కార్‌ను గెలుచుకుంది. దీనికి వీఎఫ్ఎక్స్ ను అందించింది మన కళాకారులే. ప్రపంచ స్థాయి వేదికలపై సృజనాత్మక సామర్థ్యాన్ని ప్రదర్శించేందుకు, పెంపొందించేందుకు వేవ్స్ పెట్టుకున్న లక్ష్యానికి ఇది నిదర్శనం. పరిశ్రమ భావిస్తున్నదాని కంటే వేవ్స్‌ను నిజంగా భిన్నంగా చేసేది- దానికి ఉన్న స్థూల దార్శనికత. ఇది ఒక్కసారి జరిగే కార్యక్రమం కాదు. వినోద రంగంలో సృజతాత్మకతకు ప్రపంచ స్థాయి ప్రధాన కేంద్రంగా భారత్‌ను నిలబెట్టే దీర్ఘకాలిక వ్యూహంతో కూడుకున్నది. ప్రపంచ మీడియా, వినోద రంగ పరిశ్రమ 2030 నాటికి 3 లక్షల కోట్ల డాలర్ల స్థాయిని చేరుకునే దిశగా ప్రయాణిస్తోంది. భారత్ ఔట్‌సోర్సింగ్ కేంద్రంగా కాకుండా.. వినోద రంగంలో నిర్మాణం, విధానాలు, పెట్టుబడుల విషయంలో ప్రపంచ నాయకత్వం విషయంలో తన స్థానాన్ని బలపరుచుకుంటోంది. కంటెంట్ సృష్టించటం, ఆర్థిక వనరులు, విధానపరమైన చర్చలు, కొత్తగా ఆవిర్భవిస్తోన్న సాంకేతికతలను ఏకీకృతం చేస్తున్నందున ఈ సదస్సు- రేపటి వినోద రంగానికి పునాదిగా నిలుస్తుంది.




# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి

## సిపిఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్

భూదాన్ పోచంపల్లి మార్చ్ 22, (ప్రజా కలం ప్రతినిధి)

పోచంపల్లి మున్సిపల్ పట్టణ కేంద్రంలో ఇంద్రనగర్ నాలుగో వార్డ్ లో గల కాలనీలో అండర్ గ్రౌండ్ నిర్మాణం చేపట్టాలని పోచంపల్లి మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన నినాదాలు చేస్తూ అనంతరం కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం ఓపెన్ డ్రైనేజీ గా ఉన్న డ్రైనేజీని అండర్ గ్రౌండ్ నిర్మాణం చేపడతామని మరమ్మత్తుల కోసం తోవివదిలేయడం వల్ల దుర్వాసన రావడం వల్ల కాలనీవాసులు ఇబ్బంది పడుతూ మురుగునీరు మొత్తం గోడలు నిమిత్తతో ఇల్లు మొత్తం దుర్వాసన వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు .వెంటనే నాలుగో వార్డ్ లో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేయగా కమిషనర్ వెంటనే సానుకూలంగా స్పందించి సోమవారం రోజున సమస్యను పరిశీలించి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు , పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య ,వడ్డేపల్లి యాదగిరి ,షాహిద్ ,అలీ ,పొదగాల అనసూయ, సాయి సంపత్, సుధాకర్ ,నారి రాజు, నల్ల బాలయ్య ,మూటపురం లక్ష్మి, పాల్గొన్నారు.






## గళం మీది కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, పోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
ఝగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

ఆదివారం, మార్చి 23, 2025




## నీటిని కాపాడండి-ప్రకృతిని కాపాడండి

-కళాశాల ప్రిన్సిపల్ జే.రవీందర్


-గాయత్రి కళాశాలలో నీటి సంరక్షణపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు




పెద్దపల్లి,మార్చి22:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) నెహ్రూ యువ కేంద్రం పెద్దపల్లి ఆధ్వర్యంలో గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాలల్లో శనివారం ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకుని నీటిని కాపాడండి – ప్రకృతిని కాపాడండి అనే అంశంపై వ్యాసరచన,ఉపన్యాస పోటీలు నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ జే.రవీందర్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు.వ్యాసరచన పోటీలో బీకాం మొదటి సంవత్సరం విద్యార్థిని స్వర్ణలత మొదటి స్థానాన్ని,బీటీబీసీ ఫైనల్ ఇయర్ విద్యార్థిని సహస్ర రెండో స్థానాన్ని,బీజెడ్సీ విద్యార్థిని రాణి మూడో స్థానాన్ని దక్కించుకున్నారు.ఉపన్యాస పోటీలో బీకాం సీఏ ఫైనల్ ఇయర్ విద్యార్థిని మంగ మొదటి బహుమతిని గెలుచుకున్నారు.అనంతరం ప్రిన్సిపల్ రవీందర్ గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసి,నీటిని,ప్రకృతి వనరులను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు.నీటిని పొదుపుగా వాడుకోవడం,బావులు,నదుల పరిరక్షణ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులతో పాటు నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ మహేష్ కూడా పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకం అగ్రవర్ణ పేదలకు వర్తింపచేయాలి

- రెడ్డి సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు పులి ఇంద్రకరణ్ రెడ్డి
- జిల్లా కలెక్టర్ కు రెడ్డి సంఘాల ఐక్య వేదిక వినతిపత్రం



పెద్దపల్లి,మార్చి 22:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు అర్హులైన అగ్రవర్ణ కులాల్లోని పేద నిరుద్యోగ యువతకు కూడా అవకాశం కల్పించాలని తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్య వేదిక పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పులి ఇంద్రకరణ్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు వినతిపత్రం అందజేశారు.అనతరం జిల్లా అధ్యక్షులు పులి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస్ పథకాన్ని కేవలం కులాల ఆధారంగా కాకుండా ఆర్థిక పరిస్థితుల ఆధారంగా అర్హులైన అగ్రవర్ణ కులాల్లోని పేదలకు కూడా అవకాశం కల్పిస్తే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు. లేదంటే గత పది రోజుల క్రితం హైదరాబాదులో చంద్రశేఖర్ రెడ్డి అనే యువకుడు ఉద్యోగం కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో భార్యతో సహా ఇద్దరు పిల్లలతో ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు పునరావృతం అవుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ మాదిరెడ్డి రామచంద్రా రెడ్డి,రెడ్డి సంఘాల ఐక్య వేదిక కార్యవర్గ సభ్యులు భాస్కర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఒకే దేశం - ఒకే ఎన్నిక ద్వారా దేశ ప్రగతి కి మేలు

- బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పల్లపు అన్నపూర్ణ



రుద్రంగి, మార్చి 22, (ప్రజాకలం ప్రతినిధి) ఒకే దేశం ఒకే ఎన్నిక ద్వారా దేశ ప్రగతికి మేలు జరుగుతుందని బిజెపి పార్టీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పల్లపు అన్నపూర్ణ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల శాఖ ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక పై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పల్లప్ అన్నపూర్ణ హాజరై దీనిని ఉద్దేశించి ఆమే మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని అమలు చేసేందుకు ఈ బిల్లును రూపొందించిందని, దీనివల్ల దేశ ప్రగతికి చాలా ప్రయోజనం ఉందని, ప్రజలలో అవగాహన కల్పించడం కోసం ప్రతి బిజెపి కార్యకర్తలు విస్తృతంగా ప్రచార నిర్వహించాలని కోరారు. పార్లమెంట్ మరియు రాష్ట్రాల ఎన్నికలు వివిధ దశలలో ఎన్నికలు జరగడం వల్ల చాలా ఇబ్బందులు సమస్యలు ఎదురవుతున్నాయని, ఆర్థికంగా కూడా దేశం కుంటుపడుతుందని, ఒకే దేశం ఒకే ఎన్నిక ద్వారా దేశ ఖజానా చాలా మిగులుతుందని, దేశ ప్రజలు నిజాయితీగా తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే అవకాశం చాలా బాగుపడుతుందని, దీనిపై పోలింగ్ బూతుల వారిగా ప్రచారం చేయాలని కోరారు. పలపవురు మహిళలు బీజేపిలో చేరగా వారికి పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపి ఓబీసి మోర్చా జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేష్, మండల అధ్యక్షుడు అల్లూరి అశోక్ రెడ్డి, నాయకులు బోయినీ రాజు, తాళ్లపల్లి బాలకిషన్ రావు, నేవూరి కిషన్, పెద్ది శ్రావణ్, అల్లూరి రవీందర్ రెడ్డి, పండుగు గంగాధర్, మంచే వసంత్, గసికంటి వెంకటి,అక్కెనపల్లి నర్సింగరావు,పడాల గజానంద్, భూక్యా నరేష్, భూక్యా ప్రశాంత్, నేవూరి శేఖర్, నేవూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- ఎకరాకు 50 వేల నష్టపరిహారం చెల్లించాలి - బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి



జూలపల్లి వ్యవసాయ అధికారి ప్రత్యూష కు రైతుల కష్టాలను విస్తరిస్తున్న బీజేపీ నాయకులు

పెద్దపల్లి,మార్చి 22:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

అకాల వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని,ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను బీజేపీ నాయకులు, రైతులతో కలిసి శనివారం ఎలిగేడు మండలం ధూళికట్ట, జూలపల్లి మండల కేంద్రం,వడుకపూర్ గ్రామాలలో పరిశీలించి జూలపల్లిలో వ్యవసాయ అధికారి ప్రత్యూష కు పంట దెబ్బతిన్న రైతుల కష్టాలను వివరించారు.పంట నష్టపోయిన రైతులను గుర్తించి పంట నష్టంపై నివేధికను రూపొందించి జిల్లా వ్యవసాయశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లి రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు చేపట్టాలని కోరారు.అనంతరం కర్రె సంజీవరెడ్డి,గొట్టిముక్కుల సురేష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి పండించిన రైతుల కష్టాలు దయనీయంగా ఉన్నాయని,నోటికాడికి వచ్చిన అన్నం నేలపాలయిందని రైతుల ఆవేదనను అర్థం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే రాష్ట్ర ముఖ్యమంత్రి తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకొని ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు అమరగాని ప్రదీప్ కుమార్,కడారి అశోక్ రావు,కంకణాల జ్యోతిబసు, నారాయణ స్వామి,బత్తిని శ్రీనివాస్ గౌడ్,రంజిత్ రెడ్డి,రమేష్,తిరుపతి, దామోదర్ రావు,మహేందర్ యాదవ్,ఎల్లంకి రాజు,కొప్పుల మహేష్,పెంట లచ్చన్న,కొమ్మ ఐలయ్య,తీగల అశోక్ గౌడ్,దొడ్ల రాజయ్య,పెద్దోళ్ల ఐలయ్య,దాడి రవీందర్,వేల్పుల ఓదెలు,గుమ్మడి శ్రీను,మేరుగు కనకన్న,యంసాని కొమురయ్య,గడ్డం తిరుపతి రెడ్డి,కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,మల్లెత్తుల రాజు,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## వ్యవస్థాపక అభివృద్ధిలో వివిధ వర్గాల పాత్ర

పెద్దపల్లి,మార్చి22:(ప్రజాకలంజిల్లాప్రతినిధి)

నేటి ప్రపంచ విపత్కర పరిస్థితులు,పెరుగుతున్న నిరుద్యోగం నేపథ్యంలో వ్యవస్థాపక అభివృద్ధికి వివిధ వర్గాలు ఎలా తోడ్పడగలవో వివరిస్తూ మదర్ థెరిస్సా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కన్నం వెంకటేశ్వర్లు నివేదిక విడుదల చేశారు.

**ప్రస్తుత పరిస్థితి..** నేటి యువత ఉద్యోగం చేయాలనే ఆలోచనతో కళాశాల నుండి బయటికి వస్తున్నారు.కొద్దిమంది మాత్రమే విద్యకు సంబంధించిన ఉద్యోగాలు పొందుతున్నారు.మిగిలిన వారు చదువుకు సంబంధం లేని ఉద్యోగాల్లో చేరి సృజనాత్మకత కోల్పోతున్నారు.ఈ పరిస్థితిని మార్చడానికి ప్రభుత్వం,విద్యాసంస్థలు,వ్యాపార సంస్థలు, బ్యాంకులు కృషి చేయాలని ఆయన సూచించారు.

**ప్రభుత్వానికి సూచనలు..**కలెక్టర్ హోదాకు సమాంతరంగా వ్యవస్థాపక అభివృద్ధి విభాగం ఏర్పాటు చేయాలి.ప్రతి మండలంలో ఈ విభాగానికి శాఖలు ఉండాలి. వివిధ జిల్లాల మధ్య పోటీ వాతావరణం కోసం ర్యాంకింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టాలి.వ్యవస్థాపక అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. మండల అధికారులు బ్యాంకులతో నేరుగా సంబంధాలు కలిగి ఉండాలి.

**విద్యాసంస్థలకు సూచనలు**

ప్రతి విద్యా సంవత్సరంలో వ్యవస్థాపక అభివృద్ధిపై ఒక పాఠ్యాంశం చేర్చాలి.ఆరవ తరగతి నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ వరకు ఈ పాఠ్యాంశం తప్పనిసరి చేయాలి.విద్యార్థుల ఆలోచనలను ఉద్యోగం చేసే స్థాయి నుండి ఉద్యోగం కల్పించే స్థాయికి మార్చాలి. ఎనిమిదవ తరగతి నుండి ఇన్నోవేషన్ క్లబ్బులు, వ్యవస్థాపక అభివృద్ధి ఫోరమ్స్ ఏర్పాటు చేయాలి.

**వ్యాపార సంస్థలకు సూచనలు**

ఉప ఉత్పత్తుల తయారీకి యువతకు శిక్షణ ఇవ్వాలి.విద్యార్థులకు ఇంటర్న్‌షిప్, అప్రెంటిస్‌షిప్, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లు నిర్వహించాలి.

**బ్యాంకులకు సూచనలు**

వ్యవస్థాపక అభివృద్ధిపై కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.మండల,జిల్లా స్థాయి బ్యాంకుల్లో వ్యవస్థాపక అభివృద్ధి విభాగాలు ఏర్పాటు చేయాలి.జిల్లా స్థాయి అధికారులు ఈ విభాగాల వృద్ధిని పరిశీలించాలి.ఈ సూచనలు అమలు చేయడం ద్వారా యువతలో వ్యవస్థాపకతను ప్రోత్సహించవచ్చని కన్నం వెంకటేశ్వర్లు తెలిపారు.



**వ్యాసకర్త**
**కన్నం వెంకటేశ్వర్లు,**
**అసిస్టెంట్ ప్రొఫెసర్,మదర్ థెరిస్సా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ -పెద్దపల్లి**

## క్రీడ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించండి



మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 22 (ప్రజాకలం)క్రీడ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించాలని గోరుమంతుల సురేందర్, గురుకుల రాష్ట్ర పేరెంట్ కమిటీ మెంబర్ స్పోర్ట్స్ స్కూల్ పేరెంట్, పోలస రమేష్ స్పోర్ట్స్ స్కూల్ పేరెంట్, తారీ స్వామి, ఎలుగు సదానందం, మార్గం సురేష్, కుర్మ దేవయ్య లు యం ఈ ఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ 2025 సంవత్సరం కో ఎడ్యుకేషన్ జనరల్ నోటిఫికేషన్ వెలువబడనున్న నేపథ్యంలో మెట్ పల్లి పట్టణం, మండలంలో మూడవ తరగతి చదువుతున్న విద్యార్థులు నాలుగో తరగతి లోకి 60 అమ్మాయిలను 60 అబ్బాయిలను హైదరాబాద్ హకీంపేట్ స్పోర్ట్స్‌స్కూల్, కరీంనగర్ రీజినల్ స్పోర్ట్స్ స్కూల్,అదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్, లోకి సెలెక్ట్ చేస్తారన్నారు. అన్ని జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులకు మొదట మండల స్థాయి పోటీలు రెండవ జిల్లా స్థాయి పోటీలు మూడోవ రాష్ట్రస్థాయి పోటీలలో సెలెక్ట్ అయిన విద్యార్థులకు మాత్రమే ఈ స్పోర్ట్స్ స్కూల్లో సీట్ రావడం జరుగుతుందన్నారు.స్పోర్ట్స్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఎంతో చక్కటి భవిష్యత్తు ఉన్న ఇలాంటి స్కూల్ కోరుట్ల నియోజకవర్గం, మెట్ పల్లి పట్టణం, మండలంలో, ఇప్పటి వరకు 30 సంవత్సరాలలో నాలుగు సీట్లు మాత్రమే రావడం జరిగిందని వెల్లడించారు. ఏలగందుల హరిణి మెట్ పల్లి 2022 బ్యాచ్ హకీంపేట్ హైదరాబాద్ రెండవది గోరుమంతుల శ్రీకేష్, మెట్ పల్లి రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్ 2023 బ్యాచ్ .మూడవది పోలాస అలకనంద ధర్మారం కోరుట్ల మండలం రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్ 2023 బ్యాచ్ నాలుగు అల్లూరి సంస్కృతి వేంపేట్ అదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్ లో వీరికి మాత్రమే సీట్లు రావడం జరిగిందని తెలిపారు. మెట్ పల్లి మండలంలోఎంతో మంది క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థి విద్యార్థులకు తల్లిదండ్రులకు ఈ స్పోర్ట్స్ స్కూల్ పై సరియైన అవగాహన లేక ఈ స్కూల్లో సీట్లు రావడం లేదన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పిటిల ద్వారా 9 రకాల క్రీడల్లో మన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తే తప్పకుండా మెట్ పల్లి లో మూడు లేదా నాలుగు సీట్లు రావడం జరుగుతుందన్నారు. మెట్ పల్లి మీ పరిధిలో ఉన్న విద్యార్థులకు పిటి లతో ప్రత్యేక శిక్షణ ఇప్పించాలని గోరుమంతుల సురేందర్, గురుకుల రాష్ట్ర పేరెంట్ కమిటీ మెంబర్ స్పోర్ట్స్ స్కూల్ పేరెంట్, పోలస రమేష్ స్పోర్ట్స్ స్కూల్ పేరెంట్, తారీ స్వామి, ఎలుగు సదానందం, మార్గం సురేష్, కుర్మ దేవయ్య లు కోరారు.

## విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన

ఇబ్రహీంపట్నం మార్చి 22 (ప్రజా కలం ప్రతినిధి ) మండలంలోని మూలరాంపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, జిల్లా రిసోర్స్ పర్సన్ కడకుంట్ల అభయ్ రాజ్ మూఢ నమ్మకాల నిర్మూలన గురించి. ప్రతి మ్యాజిక్ వెనుక ఉన్నసైన్స్‌ను అర్థం చేయించారు. బాల్యం నుండే విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి కలిగించే విధంగా శాస్త్రీయ దృక్పథం పెంపొందించే విధంగా ప్రయోగాల ద్వారా



బోధనోపకరణాల ద్వారా వివరిం చారు. ధూమపానం వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థులకు ప్రయోగాత్మకంగా వివరించారు. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు సైన్స్ పట్ల అవగా హన కల్పించడం ద్వారా విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా తయారు అవుతారని ప్రధానోపాధ్యాయులు గన్నారపు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గన్నారపు ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు విద్య, దివ్య పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధికి దరఖాస్తుల ఆహ్వానం

- మే 19 లోగా దరఖాస్తులు చేసుకోవాలి
- ఉప సంచాలకులు ఎస్సీ అభివృద్ధి శాఖ బి.వినోద్ కుమార్

పెద్దపల్లి,మార్చి 22:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 సంవత్సరానికి గాను అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయం కోసం దరఖాస్తులు స్వీకరిస్తుంది.ఏదైనా 4 సంవత్సరాల డిగ్రీ చదివిన,చివరి



సంవత్సరం చదువుతున్న అర్హులైన ఎస్సీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఎస్సీ అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు బి.వినోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.అమెరికా,ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, జర్మనీ,జపాన్, సింగపూర్, సౌత్ కొరియా మొదలగు దేశాలలో ఉన్నత చదువు చదివేందుకు వెళ్ళేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఆసక్తి గల పెద్దపల్లి జిల్లాలోని ఎస్సీ అభ్యర్థులు https://telanganaepass.cgg.gov.in ద్వారా మే 19 లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఉప సంచాలకులు ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి బి.వినోద్ కుమార్ తెలిపారు.

## గంజాయి విక్రేత అరెస్ట్




మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 22(ప్రజాకలం) :ఇబ్రహింపట్నం మేడిపల్లి గ్రామా శివారులోని శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి వద్ద జాతీయ రహదారి 63 పై ఇబ్రహింపట్నం ఎస్సై. ఏ. అనిల్ తన సిబ్బంది తో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, పోగుల అజయ్ అనే యువకుడు నిజామాబాద్ వైపు నుండి మెట్పల్లి వైపు ఒక మోటార్ సైకిల్ పై వస్తు పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశాడు. దీనితో వెంటనే పోలీసులు అతన్ని వెంబడించి పట్టుకున్నారు.విచారణలో ఆ యువకుడు గంజాయి విక్రయిస్తున్నట్లు తేలింది. అజయ్ కోరుట్ల పట్టణంలో వినాయక విగ్రహాలు తయారు చేసే షాపులో కూలీగా పనిచేస్తున్నాడు.అతని వద్ద నుండి 300 గ్రాముల గంజాయి, ఒక హీరో బైక్ ఒక ఐఫోన్, మొబైల్ ఫోన్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ. 15,000 వేలని పోలీసులు తెలిపారు.అజయ్ మహారాష్ట్రలోని నాందేడ్ కు చెందిన మొహమ్మద్ అజార్ అనే వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు వాటిని చిన్న చిన్న ప్యాకెట్ లు గా చేసి కోరుట్ల, మెట్పల్లి పరిసర గ్రామాలలో అధిక ధరకు విక్రయిస్తున్నట్లు తెలిపాడు. గతంలో కూడా కోరుట్ల పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన ఒక గంజాయి కేసు, ఇతర రెండు కేసులలో లో జైలుకు వెళ్ళినట్లు అతను ఒప్పుకున్నాడు.నిందితుడిపై ఇబ్రహింపట్నం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్టు పోలీసులు వెల్లడించారు ఈ కేసులో పరారిలో ఉన్న మరొక నిందితున్ని త్వరలోనే పట్టుకొని కోర్టులో హాజరు పరుస్తామని సి.ఐ. ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

## బాధిత కుటుంబానికి చేయూత..




ఇబ్రహీంపట్నం మార్చి 22 (ప్రజా కలం ప్రతినిధి ) మండలంలోని డబ్బా గ్రామానికి చెందిన గోనే శంకర్ ఇల్లు గత కొన్ని రోజుల క్రితం అగ్ని ప్రమాదానికి గురై దగ్ధం కాగా మెట్పల్లి పట్టణానికి చెందిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం బాధిత కుటుంబానికి ఆరుగురికి రెండు జతల బట్టలు, రైస్ బ్యాంక్ మరియు నిత్యవసరాలు, స్టీల్ వంట సామాగ్రి, దుప్పట్లు తదితర వస్తువులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు సురిగి శ్రీనివాస్, డబ్బా మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య, , కాంగ్రెస్ యువ నాయకుడు దేశెట్టి జీవన్, గౌడ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు ఎలుక అశోక్ గౌడ్, బిజెపి నాయకులు గంగుల మనోజ్ చాట్లగణేష్, మనోజ్, అమ్ములు రాహుల్, అక్కూరి శివ తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలి..

- ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ జె. అరుణశ్రీ

గోదావరిఖని, మార్చి 22: (ప్రజా కలం ప్రతినిధి) అభివృద్ధి పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ పేర్కొన్నారు. శనివారం పురోగతిలో ఉన్నవివిధ అబివృద్ధి పనులను పరిశీలించారు. మల్కాపూర్ శివారులో పశువధ శాల భవన మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని అన్నారు. అనంతరం 39వ డివిజన్ ఖాజిపల్లిలో నిర్మాణంలో ఉన్న రోడ్డుపనులను పరిశీలించారు. తరువాత 29 వ డివిజన్ బాపూజీ నగర్ ప్రదాన రహదారి లో కొనసాగుతున్న నీటి సరఫరా పైప్ లైన్ లీకేజీ పనులను పరిశీలించి యుద్ద ప్రాతిపదికన పనులు పూర్తి చేసి నీటి కొరత రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంటనగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, డి ఇ ఇ షాభాజ్, సానిటరీ ఇన్స్పెక్టర్ లు నాగభూషణం, కుమార స్వామి తదితరులు ఉన్నారు.



# ప్రజాకలం

ఆదివారం, మార్చి 23, 2025


## యాంటీ ఇండియా టెర్రరిస్టుల గుండెల్లో టెర్రర్

ఎప్పుడు ఎవడొస్తాడో తెలియదు! ఎలా వేసేస్తాడో అర్థం కాదు! వారి చావు ఎంత ఘోరంగా ఉంటుందో.. అస్సలు ఊహించలేరు. వారి నేల మీదే.. క్షణాల్లో ఖతమైపోతున్నారు. టెర్రర్ ఎటాక్స్‌ని ప్లాన్ చేస్తున్న టెర్రరిస్టులందరి గుండెల్లో ఇప్పుడు టెర్రర్ మొదలైంది. పాకిస్థాన్ ఉగ్రవాదులకైతే.. కంటిమీద కునుకు లేకుండా పోయింది. ఎక్కడున్నా.. ఎంత రహస్య ప్రదేశంలో దాక్కున్నా.. వారి చావు వారిని వెతుక్కుంటూ వచ్చేస్తోంది. ఒక్కొక్కరి ప్రాణాలు తీసేస్తోంది. గుర్తుతెలియని వ్యక్తుల చేతిలో వరుసగా హతమవుతున్నారు మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టులు. మొన్నటికి మొన్న కుల్ భూషణ్ జాదవ్ కిడ్నాప్ వెనకున్న మతపెద్ద హతమయ్యాడు. ఇప్పుడు.. 26/11 ముంబై దాడుల ప్రధాన సూత్రధారి అయిన హాఫీజ్ సయీద్ మేనల్లుడు.. అబూ కతల్ పాకిస్థాన్‌లోనే ఖతమయ్యాడు. కొన్నాళుగా గుర్తుతెలియని వ్యక్తులు అనేకమంది భారత వ్యతిరేక శక్తులను ఖతం చేస్తున్నారు. లేటెస్ట్‌గా.. ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా వ్యవస్థాపకుడైన హాఫీజ్ సయీద్ మేనల్లుడు.. అబూ కతల్ హతమయ్యాడు. తన అనుచరులతో కాన్వాయ్‌లో వెళ్తుండగా.. ఒక్కసారిగా గుర్తు తెలియని వ్యక్తులు బుల్లెట్ల వర్షం కురిపించారు. ఈ దాడిలో అబూ కతల్‌తో పాటు అతని బాడీగార్డ్స్ కూడా చనిపోయారు. నిత్యం పాకిస్థాన్ ఐఎస్ఐ నీడలో సంచరించే అబు కతల్‌ని.. ఇలా లేపేయడం హాట్ టాపిక్‌గా మారింది. హాఫీజ్ సయీద్, అబూ కతల్ హిట్ లిస్టులో ఉన్నారని ఐఎస్ఐకి తెలుసు. వాళ్లను.. పదేళ్లుగా జాగ్రత్తగా కాపాడుతూ వస్తుందనే సమాచారం ఉంది. అబూ కతల్‌కి ఐదు మారుపేర్లు ఉన్నాయి. హాఫీజ్ సయీద్.. లష్కరే తోయిబాకి చీఫ్ అయినా.. తన మేనల్లుడైన అబూ కతల్‌ని చీఫ్ ఆపరేషనల్ కమాండర్‌గా నియమించాడు. ప్లాన్ హాఫీజ్ వేస్తే.. దానిని అమలు చేసేది అబు కతల్. లష్కరే తోయిబా ఉగ్రవాది అబూ కతల్.. ఇండియాలో మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్‌గా ఉన్నాడు. 2023లో రాజోరి జిల్లాలో జరిగిన ఉగ్ర దాడి, 2024 రియాసి జిల్లాలో జరిగిన బస్సు దాడిలో పాల్గొన్నాడు అబూ కతల్. ఇవి మాత్రమే కాదు జమ్ముకశ్మీర్‌లో అనేక దాడులకు ఇతనే బాధ్యుడు. అందువల్ల.. ఎన్ఐఏతో పాటు ఇండియన్ ఆర్మీ, ఇతర భద్రతా సంస్థల హిట్ లిస్టులో ఉన్నాడు. 2024 జూన్ 9న రియాసి జిల్లాలో.. శివకోరి గుహలో ఉన్న శివాలయాన్ని దర్శించుకునేందుకు వెళ్తున్న హిందూ యాత్రికుల బస్సుపై దాడి చేశారు. అబూ కతల్ నాయకత్వంలో జరిగిన ఈ దారుణమైన దాడిలో.. 9 మంది పౌరులు మరణించారు. 40 మందికి పైగా ప్రయాణికులు గాయపడ్డారు. ఈ ఉగ్రదాడి తర్వాత రియాసి జిల్లాలో కొత్త భయాందోళన మొదలైంది. 2023 జనవరిలో రాజోరి జిల్లాలోని దంగ్రీ గ్రామంలో నలుగురు ఉగ్రవాదులు ప్రవేశించి.. పౌరులని లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపారు. ఈ ఉగ్రదాడిలోనూ అబూ కతల్ పాత్ర ఉంది. ఈ దాడిలో ఇద్దరు పిల్లలు సహా ఏడుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది గాయపడ్డారు. జమ్ముకశ్మీర్ సరిహద్దు గ్రామాల్లోని యువకులకు డబ్బు ఆశ చూపి.. లష్కరే తోయిబాలోకి రిక్రూట్ చేస్తున్నాడు అబు కతల్. అదొక్కటే కాదు.. మైనారిటీ సమాజానికి చెందిన పౌరులని, భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకొని ఎటాక్స్ చేయడంలో అబూ కతల్ పాత్ర ఉంటుంది. జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదులకు శిక్షణ ఇవ్వడం, బోర్డర్ దాటి చొరబడటం, పౌరులని లక్ష్యంగా చేసుకొని దాడులు చేయడం, అశాంతి సృష్టించేందుకు ప్రయత్నించడం లాంటివన్నీ.. అబూ కతల్ కనుసన్నల్లోనే జరుగుతుంటాయి. వీటన్నింటిపై లోతైన దర్యాప్తు తర్వాత ఐదుగురు నిందితులపై ఎన్ఐఏ ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. వీరిలో ముగ్గురు పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా కమాండర్లు ఉన్నారు. అందులో.. అబూ కతల్, సైఫుల్లా అలియాస్ సాజిద్ జట్, మహమ్మద్ ఖాసిం ఉన్నారు. జమ్ముకశ్మీర్‌ని అస్థిరపరిచేందుకు దాడులు ప్లాన్ చేయడం, పాకిస్థాన్ నుంచి వచ్చే సూచనల్ని అమలు చేయడం లాంటివి చేయడంలో ఇతనిదే కీలకపాత్ర. అలాంటి.. అబూ కతల్ ఇప్పుడు గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో హతమవడంతో.. జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదంపై పోరాటంలో.. ఓ ముఖ్యమైన పరిణామానికి నాంది పలుకుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయ్. పాకిస్థాన్ టెర్రరిస్టులకు, ఖలిస్థాన్ వేర్పాటువాదులందరికీ.. ఇప్పుడు గుర్తు తెలియని వ్యక్తుల భయం పట్టుకుంది. ఇదంతా.. కొత్తగా జరుగుతున్నదేమీ కాదు. కొన్ని నెలలుగా నడుస్తున్న వ్యవహారమే. ఇప్పటికే.. ఈ తరహాలో చాలా మంది హతమయ్యారు. ఇక ముందు కూడా ఇది కొనసాగుతుందనే సంకేతాలిస్తున్నారు. ఊరు లేదు.. పేరు లేదు.. స్ట్రాంగ్ ఎవిడెన్స్ లేదు. ఉగ్రవాదులను ఏరిపారేస్తున్న గుర్తు తెలియని వ్యక్తుల జాడ కూడా తెలియట్లేదు. ఎవరు చంపేస్తున్నారో అస్సలు అర్థం కావట్లేదు. ఇదంతా.. మూడు నాలుగేళుగా జరుగుతున్న వ్యవహారమే. ఇప్పటికే.. ఇలాంటి హత్యలు చాలానే జరిగాయ్. సిరీస్ ఆఫ్ ఈవెంట్స్‌ని చూశాక.. ఇప్పుడిప్పుడే అందరిలోనూ అనుమానం కలుగుతోంది. మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదులందరినీ.. ఒకరి తర్వాత ఒకరిని హతమారుస్తున్నారు గుర్తు తెలియని వ్యక్తులు. ముఖ్యంగా.. భారత్‌కు శత్రువులుగా ఉన్న వాళ్లు, ఇండియా హిట్ లిస్టులో ఉన్న వాళ్లంతా.. విదేశాల్లో హతమైపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇలా.. గుర్తు తెలియని వ్యక్తులు దాడులు చేస్తుండటంతో.. చాలా మంది ఉగ్రవాదులు పాకిస్థాన్‌లోని రహస్య ప్రదేశాల్లో దాక్కుంటున్నారు. . లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్‌కు, జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు అత్యంత సన్నిహితులైన వాళ్లు కూడా.. గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో హతమయ్యారు. భారత వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్న ఎందరో తీవ్రవాదులు, ఖలిస్థానీ ఉగ్రవాదులంతా ఒక్కొక్కరిగా ప్రాణాలు కోల్పోతున్నారు. లష్కరే తోయిబాకు చెందిన అబ్దుల్ సలామ్ భుట్టావి, జియార్ రెహమాన్, అబూ ఖాసిం, ముఫ్తీ ఖైజర్ ఫరూక్, సర్దార్ హుస్సేన్ లాంటివాళ్లంతా.. పాకిస్థాన్ గడ్డ మీదే హత్యకు గురయ్యారు. ఇక.. జైషే మహ్మద్‌కు చెందిన ఉగ్రవాదులు దావూద్ మాలిక్, షాహిద్ లతీఫ్, అతని సోదరుడు హారిస్ హాషిమ్, జహూర్ మిస్త్రీ కూడా పాక్ నేల మీదే ప్రాణాలు కోల్పోయారు. నిషేధిత ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ చీఫ్ హర్దీప్ సింగ్ నిజ్జర్ కెనడాలో గుర్తుతెలియని వ్యక్తుల చేతిలో హతమయ్యాడు. అతనే కాదు.. ఖలిస్థాన్ ఉగ్రవాదులుగా పేరున్న సుఖ్దూల్ సింగ్, రిపూదామన్ సింగ్ కూడా కెనడాలోనే హత్యకు గురయ్యారు. అవతార్ సింగ్.. లండన్‌లో మర్డర్ అయ్యాడు. పరంజిత్ సింగ్, హర్విందర్ సింగ్ సందూ.. లాహోర్‌లో గుర్తుతెలియని వారి చేతిలో చనిపోయారు. ఇక.. భారత్‌లో ఉగ్రదాడులకు పాల్పడిన బషీర్ అహ్మద్ పీర్, సయ్యద్ ఖలీద్ రజా, ఎజాజ్ అహ్మద్.. లాంటోళ్లంతా చనిపోయారు. ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఐసీ–814 హైజాకర్లలో ఒకరైన మిస్త్రీ జహూర్ ఇబ్రహీంని కూడా కరాచీలో కాల్చి చంపారు. 2022 నుంచి ఇప్పటివరకు ఇదే తరహాలో.. చాలా మంది ఉగ్రవాదులు, భారత వ్యతిరేక శక్తులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఓ వైపు ఈ మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల్ని కనిపెట్టేందుకు భారత ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేస్తోంది. ఇదే సమయంలో ఉగ్రవాదులంతా హత్యకు గురవడం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ఉన్న అనుమానాలు, ఆరోపణల మేరకు పాకిస్థాన్ సైన్యం ఎంత రక్షణ కల్పించినా.. ఏ ఉగ్రవాది కూడా సేఫ్‌గా లేడనే విషయం అర్థమవుతోంది. ఇందుకు.. వరుసగా జరుగుతున్న ఉగ్రవాదుల ఏరివేత ఎపిసోడ్లే బిగ్ ఎగ్జాంపుల్. ఏదో ఒకరోజు వాళ్లంతా.. గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో బలైపోక తప్పదంటున్నారు. ఎంత సెక్యూరిటీ ఉన్నా.. వాళ్లంతా సురక్షితంగా లేరనే విషయం తెలుస్తోంది. ఎక్కడున్నా.. ఎలాంటి చోట దాక్కున్నా.. ఎంత సేఫ్‌గా ఉన్నామని అనుకున్నా.. ఏదో ఒక రోజు చావు వాళ్ల దాకా వెళ్తుందనే విషయం.. ఇప్పటికే అర్థమై ఉంటుందంటున్నారు.

## ఈ నెల ముగియనున్న ఎల్ ఆర్ ఎస్ గడువు



గోదావరిఖని, మార్చి 22: (ప్రజా కలం ప్రతినిధి) ఎల్ ఆర్ ఎస్ ధరఖాస్తుదారులు చెల్లించాల్సిన రుసుంలో ప్రభుత్వం ఇస్తున్న 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శనివారం ఎల్ ఆర్ ఎస్ లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెలాఖరుతో గడువు ముగియనున్నందున ధరఖాస్తుదారులు త్వరపడాలని అన్నారు. అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించి నిర్ణీత రుసుం చెల్లించినట్లయితే వెంటనే ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీధర్ ప్రసాద్, పట్టణ ప్రణాళికా విభాగం అధికారి నవీన్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

ఆదివారం, మార్చి 23, 2025

కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి




## దోషులకు శిక్ష పడడంలో బాధ్యతగా వ్యవహరించాలి

### - పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



పెద్దపల్లి,మార్చి 22:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

నేరస్థులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుందని, బాధితులకు న్యాయం జరిగే విధంగా కోర్టు కానిస్టేబుళ్లు కృషి చేయాలని రామగుండం పోలిస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా రామగుండము కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ అధికారులు, లైజనింగ్ అధికారులతో సీపీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిపి మాట్లాడుతూ నేరస్థులకు శిక్ష పడేలా సాక్షులను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. కోర్టులో బాధితులకు న్యాయం జరిగేలా మానవత్వంతో మెలగాలని, దోషులకు శిక్ష పడడంలో కోర్టు కానిస్టేబుళ్ల బాధ్యత కీలకమైందని, నేరస్థులకు వారెంట్లు, సమన్లు సత్వరమే అమలు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. కోర్టు ప్రాసిక్యూషన్‌కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు తెలియజేయాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు, సూచనలు పాటించాలని, కోర్టులో పెండింగ్‌లో ఉన్న ట్రయల్ కేసులు, వారెంట్లు, సమన్లు సీసీటీఎన్ఎస్‌లో డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటే బాధితులపై మనపై నమ్మకం పెరుగుతుందన్నారు. మేజిస్ట్రేట్, బాధితులు కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ మంచిగా క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేస్తారని, నిందితులకు శిక్ష పడడంలో చాలా కృషి చేశారని చెప్పాలన్నారు. ఏదైనా నేరం చేసిన వారికీ, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు తప్పకుండా శిక్ష పడేలా కృషి చేయాలని అన్నారు. కోర్టు డ్యూటీ విధుల్లో క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేస్తూ హత్య మరియు హత్య యత్నం, చీటింగ్ కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా కృషి చేసిన మరియు లోక్ అదాలత్ కేసులలో ప్రతిభ చూపిన కోర్టు డ్యూటీ ఆఫీసర్లకు సీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లా రెడ్డి, లీగల్ సెల్ ఇన్స్పెక్టర్ కృష్ణ, సీసీఆర్‌బీసీ ఇన్స్పెక్టర్ సతీష్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సీసీ హరీష్ తో పాటు పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల కోర్టు డ్యూటీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## దోషులకు శిక్ష పడడంలో కోర్టు డ్యూటీ అధికారి బాధ్యతగా వ్యవహరించాలి

### - కన్విక్షన్ శాతం పెంచాలి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



గోదావరిఖని, మార్చి 22: (ప్రజా కలం ప్రతినిధి)

నేరస్థులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుందని, బాధితులకు న్యాయం జరిగే విధంగా కోర్టు కానిస్టేబుళ్లు కృషి చేయాలని రామగుండం పోలిస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా పేర్కొన్నారు. రామగుండము కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ అధికారులు, లైజనింగ్ అధికారులతో సీపీ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిపి మాట్లాడుతూ.. నేరస్థులకు శిక్షపడే విధంగా సాక్షులను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగేలా చూడాలని సీపీ సూచించారు. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా మానవత్వం తో మెదలాలి, దోషులకు శిక్ష పడడంతో కోర్టు కానిస్టేబుళ్ల బాధ్యత చాలా కీలకమైదని, నేరస్థులకు వారెంట్స్, సమన్లు సత్వరమే ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కోర్టు ప్రాసిక్యూషన్‌కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు తెలియజేయాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు, సూచనలు పాటించాలని, కోర్టులో పెండింగ్‌లో ఉన్న ట్రయల్ కేసులు, వారెంట్లు, సమన్లు సీసీటీఎన్ఎస్‌లో డాటా ఎంట్రీ చేయాలని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటే బాధితులపై మనపై నమ్మకం పెరుగుతుందన్నారు. మేజిస్ట్రేట్, బాధితులు కోర్ట్ డ్యూటీ కానిస్టేబుల్ మంచిగా క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేస్తారని నిందితులకు శిక్ష పడడంలో చాలా కృషి చేశాడు అని చెప్పాలి. ఏదైనా నేరం చేసిన వారికీ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు తప్పకుండా శిక్షపడేలా కృషి చేయాలి. కోర్ట్ డ్యూటీ విధుల్లో క్రమశిక్షణ నిబద్ధతతో పనిచేస్తూ హత్య మరియు హత్య యత్నం, చీటింగ్ కేసు లలో నిందితులకు శిక్షలు పడే విధంగా కృషిచేసిన, లోక్ అదాలత్ కేసులలో ప్రతిభ చూపిన కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ కి సిపి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో అదనపు డీసీపీ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లా రెడ్డి, లీగల్ సెల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, సీసీఆర్‌బీసీ ఇన్‌స్పెక్టర్ సతీష్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సిసి హరీష్ తో పాటు పెద్దపల్లి, మంచిర్యాలజోన్‌ల కోర్టు డ్యూటీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ఇదురుగాలితో భారీ పంట నష్టం

### పంటను సందర్శించిన నాయకులు, అధికారులు



బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి మార్చ్ 22: నిన్న రాత్రి కురిసిన అకాల వర్షాలతో బుగ్గారం మండలంలో బుగ్గారం,వెల్గొండ,సిరికొండ గ్రామాల్లో దాదాపు 300ఎకరాల్లో సాగు చేసిన మొక్కజొన్న పంట అధికంగా నష్టం జరిగినట్టు ప్రాథమికంగా నిర్ధారించామనిమండల వ్యవసాయ అధికారి అక్షిత, విస్తరణ అధికారులు నవీద్, శ్రీనివాస్ లు తెలిపారు. శనివారం రోజున వ్యవసాయ అధికారులు బుగ్గారం,వెల్గొండ, సిరికొండ గ్రామంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి మాట్లాడుతూ ధాన్యం పూర్తిగా పరిపక్వతకు రాని పంట పూర్తిగా నేలకు ఒరిగినట్టు గుర్తించామని చెప్పారు. బుగ్గారం,వెల్గొండ గ్రామాల్లో అధిక నష్టం జరిగిందని అన్నారు. అధికారులతో పాటుగా పంట దెబ్బతిన్న రైతులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేముల సుభాష్ పరామర్శించారు. వ్యవసాయ క్షేత్రాల్లోకి వెళ్లి, దెబ్బతిన్న పంటను పరిశీలించారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారం తో ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన భరోసానిచ్చారు. మరో 20 రోజుల్లో చేతికి వచ్చే పంట నేలపాలు కావడం తో ఎమ్ చెయ్యాలో దిక్కు తోచని పరిస్థితి లో పెట్టుబడి మీద పడే పరిస్థితి ఏర్పడింది అని ప్రభుత్వం రైతులకు ఎకరా 40 నుండి 50 వెలవరకు నష్ట పరిహారం అందించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమాల్లో మండల ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్, మండల యూత్ అధ్యక్షులు సిగిరి అంజిత్,దసర్తి పోసన్న,దశర్తి చంద్ర మోహన్ మాదాసు రాజు మూతినేని పోషన్న, జాబు తిరుపతి మాదాసు ఎంకన్న రైతులు, కాంగ్రెస్ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి నష్ట పోయిన మొక్కజొన్న, వరి పంటను పరిశీలించిన అధికారులు



ఎండపల్లి, మార్చి 22 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం లోని పలు గ్రామాల లో తేదీ 22.03.2025 శనివారం రోజున ఎండపల్లి మండలం లోని కొండాపూర్, శానబండ, పాత గూడూరు, పడకల్, గోడిసెలపేట గ్రామాల్లో నిన్నటి వర్షానికి నష్టపోయిన పంట పొలాలని వ్యవసాయ శాఖ అధికారులు సందర్శించి ప్రాథమిక సర్వే ద్వారా పంట నష్టాన్ని అంచనా వేయడం జరిగింది. మండల వ్యాప్తంగా మొక్కజొన్న పంట 110 ఎకరాల్లో అలాగే వరి పంట 30 ఎకరాల్లో నేల కొరగడం జరింగింది. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ కడార్ల రవికాంత్, వ్యవసాయ అధికారి కమల్ల మహేష్, ఏ ఈ ఓ లు సందీప్, మౌనిక, లావణ్య హెచ్ ఈ ఓ యోహన్ లు పాల్గొనడం జరిగిందని ఎండపల్లి వ్యవసాయ అధికారి కమల్ల మహేష్ తెలిపారు.

## 2 ఇంక్లైన్ లో బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ..



గోదావరిఖని, మార్చి 22: ప్రజాకలం (ప్రతినిధి)

సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జి.డి.కే 2 ఇంక్లైన్ లో బిసి అసోసియేషన్ క్యాలెండర్ ను శనివారం ఆవిష్కరించారు. అనంతరం యునియన్ నాయకులకు, అధికారులకు, ఉద్యోగులకు క్యాలెండర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బి.సీ అసోసియేషన్ జి.డి.కే 2 ఇంక్లైన్ ఫిట్ సెక్రటరీ సల్కం రంజిత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జి.డి.కి 2 ఇంక్లైన్ ఉద్యోగులు బీసీ అసోసియేషన్ ప్రెసిడెంట్ వసంత్ కుమార్, బీసీ లైజనింగ్ ఆఫీసర్ పెరుమాళ్ళ శ్రీనివాస్, డాక్టర్ మధు లను శాలువాతో ఘనంగా సన్మానించారు. బీసీ యొక్క ఐక్యత లో ఉండే శక్తిని వివరిస్తూ సింగరేణి బీసీ ఉద్యోగులు కలిసికట్టుగా ఉంటూ బీసీ అభ్యున్నతికి పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ వూట్ల దేవాచారి, ట్రెజరర్ దేవులపల్లి రాజేందర్, వైస్ ప్రెసిడెంట్ చందా శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, కోలా మల్లేశం, హనుమాన్ల నవీన్, ఇంకా అన్ని మైన్ కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

## నేత్ర, శరీర, అవయవ దానాలకు ముందుకు రండి..

### - యువతకు సదాశయ పిలుపు




గోదావరిఖని, మార్చి 22: (ప్రజా కలం ప్రతినిధి) మరణానంతరం కూడా మానవ శరీరాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చోడవరపు లింగమూర్తి పేర్కొన్నారు. శనివారం రామగుండం టు డివిజన్ లోని సేఫ్టీ మేనేజ్మెంట్ ట్రైనింగ్ సెంటర్ లో నేత్ర, శరీర, అవయవ దానాలపై శిక్షణార్థులకు అవగాహన కల్పించారు. మరణానంతరము నేత్రదానం వల్ల అంధులైన వారికి చూపు ప్రసాదించవచ్చని, అవయవ దానం వల్ల మరికొందరికి పునర్జన్మ ప్రసాదించవచ్చని, శరీర దానం వైద్య కళాశాల విద్యార్థుల విద్యాబోధనకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మరణాంతరం శరీరాలను ఖననం చేసినా, దహనం చేసినా ప్రయోజనం ఉండదని కనుక వాటిని సమాజ ప్రయోజనాల కోసం వైద్య కళాశాలలకు ఉపయోగించాలన్నారు. మొదటగా ఇన్స్టిట్యూట్ డివైజియం జీవీఎం విజయ్ కుమార్ నేత్రదానానికి ముందుకు వచ్చి డోనార్ కార్డ్ స్వీకరించారు. అలాగే శిక్షణ పొందిన 30 మంది యువ ఉద్యోగులు సదాశయ ఆశయానికి సంసిద్ధత ప్రకటించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు వారికి డోనర్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా నేత్ర అవయవ శరీర దానాలకు ముందుకు వచ్చిన యువకులను సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రవణ్ కుమార్, గౌరవాధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, సలహాదారు నూక రమేష్, ప్రచార కార్యదర్శి వాసు, మారెల్లి రాజిరెడ్డి అభినందించారు.

## గర్భస్రావాలపై నిబంధనలు కఠినతరం

### - డీఎంహెచ్ఓ డాక్టర్ అన్నా ప్రసన్న కుమారి

### - నియంత్రణపై డీఎంహెచ్ఓ సమీక్ష సమావేశం

పెద్దపల్లి,మార్చి 22:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్–1971 ప్రకారం అనుమతి పొందిన ప్రైవేట్ ఆసుపత్రుల స్త్రీ వైద్య నిపుణులతో జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అన్నా ప్రసన్న కుమారి మాట్లాడుతూ జిల్లాలో 12 ఆసుపత్రులకు మాత్రమే గర్భస్రావాలు చేయడానికి అనుమతి ఉందని, అందులో ఒకటి ఇటీవల సీజ్ చేయబడిందని తెలిపారు. ఈ చట్టం ప్రకారం,గర్భవతి ప్రాణానికి ప్రమాదం కలిగినప్పుడు,మానసిక లేదా శారీరక ఆరోగ్యం దెబ్బతిన్నప్పుడు, అంగవైకల్యం గల బిడ్డ పుట్టే అవకాశం ఉన్నప్పుడు,బలవంతపు గర్భం లేదా కుటుంబ నియంత్రణ పద్ధతులు విఫలమైనప్పుడు మాత్రమే గర్భస్రావానికి అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. ఆసుపత్రులు తగిన రికార్డులు,రిపోర్టులు నిర్వహించాలని, గర్భస్రావం చేయించుకున్న మహిళల వివరాలు గోప్యంగా ఉంచాలని సూచించారు. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్ సవరణ 2021 ప్రకారం,గర్భస్రావాల గడువును 20 వారాల నుండి 24 వారాలకు పెంచారని,అయితే ఇద్దరు స్త్రీ వైద్య నిపుణుల అనుమతి తప్పనిసరి అని తెలిపారు. వివాహిత లేదా అవివాహిత ఎవరైనా మేజర్ మహిళలు గర్భస్రావం చేయించుకోవచ్చని,మైనర్ లేదా మానసిక స్థితి సరిగా లేని మహిళల విషయంలో గార్డియన్ అనుమతి అవసరమని పేర్కొన్నారు. ఈ కారణాలు కాకుండా,లింగ నిర్ధారణ చేసి గర్భస్రావం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి నెల సంబంధిత నివేదికలను కార్యాలయానికి పంపాలని ఆదేశించారు.



# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

ఆదివారం, మార్చి 23, 2025

కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి

6


## నిరుపేద మృతుని కుటుంబానికి చేయూత



ఎండపల్లి, మార్చి 22 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం లోని జగదేవ్ పేట గ్రామానికి చెందిన ఎండి నయీం గత కొన్ని నెలలుగా పక్షవాత వ్యాధితో బాధపడుతూ ఇటీవలే మృతి చెందారు. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకుడు బచ్చల స్వామి తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సముద్రాల రమేష్ గుప్తా కు సమాచారం అందించగా, శనివారం రమేష్ గుప్తా మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ( ఐఎంఏ) రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. డి. గురువారెడ్డి సౌజన్యంతో 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, సుమారుగా రూ.5000 /- విలువైన సామాగ్రిని మృతుని కుటుంబానికి సముద్రాల రమేష్ గుప్తా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఎండి. దస్తగిరి, బీజేపీ నాయకులు మల్యాల దేశ్ ముఖ్, గుంత నాగయ్య, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బచ్చల అనిల్, బచ్చల స్వామి, చెన్న శ్రీనివాస్, బచ్చల శేఖర్, బచ్చల చిన్న స్వామి తదితరులు పాల్గొన్నట్లు సముద్రాల రమేష్ గుప్త తెలిపారు.

## కార్మికుల సమస్యలపై సీఐటీయూ నిరసన




పెద్దపల్లి,మార్చి 22:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ప్రజాపాలన పేరుతో ప్రభుత్వం డబుల్ గేమ్ ఆడుతోందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు విమర్శించారు.కార్మికుల సమస్యలను పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం సుల్తానాబాద్‌లో నల్లబ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కార్మికులను ప్రభుత్వం అరెస్టు చేయడం అన్యాయమన్నారు.అసెంబ్లీ సమావేశాల సమయంలో ఇందిరా పార్క్ వద్ద ధర్నాకు అనుమతినిచ్చి,జిల్లాల్లో కార్మికులను అరెస్టు చేయడం దారుణమన్నారు.ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని,లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య,వివిధ సంఘాల నాయకులు మాతంగి రాజమల్లు,నోండ్ల బ్రహ్మాచారి, పూసాల సంపత్,బండారి స్వామి,మొండయ్య,బండారి తిరుపతి,వీరగోని కిరణ్ గౌడ్,సతీష్,శ్రీనివాస్,పర్వతాలు,నారాయణ,లక్ష్మి రాజాం, ప్రణయ్, రాజు, రాజేష్,విలాస్,దుర్గం మహేందర్,ప్రభాకర్,సంపత్,కుమార్, ప్రేమ్, రవి, మనోహర్, మల్లేష్, వేణు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ద్వారా ఫారం ఫాండ్ పనులు ఒక కోటి 11 లక్షల రూపాయలు పనులు ప్రారంభం

### కణితి మధు తెలుగుదేశం పార్టీ -ఎటపాక మండల ఎస్టీసెల్ అధ్యక్షులు



ప్రజాకలం ప్రతినిధి ఎటపాక మర్చి 22:

ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ పట్టుచీర గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవ నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ , రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి భాస్కర్ల, ఆదేశాల మేరకు గతంలో పల్లె పండుగ కార్యక్రమం చేయడం జరిగింది గ్రామసభల ఏర్పాటు ద్వారా గుర్తించిన పనుల కు భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన కణితి మధు. గ్రామపంచాయతీ వ్యవహారాల ఇన్చార్జి వాసం రాము. మాజీ సర్పంచ్ పెనుబల్లి సీతయ్య. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ కణితి మధు.మాట్లాడుతూ గ్రామల అభివృద్ధి కూటమి ప్రభుత్వ యొక్క లక్ష్య%శీ%మని పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి కీ శ్రీకారం చుట్టింది అని లక్ష్మీపురం పంచాయతీలో . 2024 2025 సంవత్సరానికి గాను సుమారు ఒక కోటి 11 లక్షలు వ్యయంతో లక్ష్మీపురం పంచాయతీలో పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ ఫారం ఫండ్ జాతీయ ఉపాధి హామీ పనుల ద్వారా లక్ష్మీపురం పంచాయతీలో 101. పనులు శాంక్షన్ అవ్వడం జరిగింది ఇందులో భాగంగా 56. పనులకు గాను కూలీలకు 93 లక్షల రూపాయలు అందనుందని లక్ష్మీపురం పంచాయతీ ఉపాధి హామీ కూలీలకు ఈ పనుల ద్వారా ఒక పండుగ వాతావరణంగా కనిపిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉండేటి వెంకన్న, తెల్లం సత్యం,టి ఏ కణితి రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ దాసు లక్ష్మి, మెట్లు పనితీ దానియేలు .కర్లపూడి ప్రకాశరావు, కొట్టే ఏసులు ,రైతులు సున్నం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వరి రైతులు అప్రమత్తంగా ఉండాలి

### - మండల వ్యవసాయాధికారిణి వాణి

పాలేరు మార్చి 22( ప్రజా కలం న్యూస్ ) కూసుమంచి శనివారం వరి సాగుచేస్తున్న రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారిణి రామదుగు వాణి అన్నారు. శనివారం మండలంలోని లోక్యతండా గ్రామంలో వరిపొలాలను ఆమె రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ వరిలో కంకినల్లి ఆశించినట్లు గమనించడం జరిగిందని తెలిపారు. రైతులు అప్రమత్తమై నివారణకు స్పైరోమిసిఫెన్ 1మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. కొన్ని పొలాలలో అక్కడక్కడ మానిపండు తెగులు కూడా ఆశించినట్లు గమనించడం జరిగిందని అందుకు ప్రోపికొనజోల్ 1 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. వరిలో కాండం తొలిచే పురుగును కూడా గమనించడం జరిగిందని రైతులు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టి పంటను కాపాడుకోవాలని కోరారు. కాండం తొలిచే పురుగు నారుమడి నుండి ఈనే దశ వరకు ఎప్పుడైనా ఆశించే అవకాశం ఉంటుందనీ నారు మడిలో ఆశిస్తే మొక్కలు, పిలక దశలో ఆశిస్తే మొవ్వులు ఎండి చనిపోతాయనీఅంకురం నుండి చిరుపొట్ట దశలో ఆశిస్తే, ఈనే దశలో గింజలకు పోషక పదార్థాలు అందక, గింజలన్నీ తాలు గింజలుగా మారి తెల్ల కంకులు ఏర్పడతాయని తెలిపారు. వ్యాప్తిని బట్టి, సస్యరక్షణ మందులైన క్వినాల్ ఫాస్ 2 మి.లీ లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ లేదాఎసిఫేట్ 75 ఎస్.పి1.5గ్రా.లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 18.5 ఎస్.సి 0.3 మి.లీ లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్.పి ఓ గ్రా. లేదా టెట్రానిలిప్రోల్ 0.5 మి.లీ లీటరు నీటికి కలిపి మందులను మారుస్తూ పిచికారీ చేయాలని సూచించారు. అదేవిధంగా వరికోతలు మొదలైన నేపథ్యంలో కోతల విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సోలార్ ప్లాంట్లపై అవగాహనా సదస్సు

పెద్దపల్లి,మార్చి 22:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పీఎం కుసుమ్-ఎ పథకం కింద సోలార్ ప్లాంట్ల కోసం తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక శక్తి అభివృద్ధి సంస్థకు దరఖాస్తు చేసుకున్న రైతుల కోసం జిల్లాకేంద్రంలోని ఎన్‌పీడీసీఎల్ కార్యాలయంలో శనివారం అవగాహనా సదస్సు నిర్వహించినట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.మాధవరావు తెలిపారు.ఈ సదస్సుకు జిల్లాలోని 89 మంది రైతులు దరఖాస్తు చేసుకోగా 60 మంది హాజరైనట్లు ఎస్ఈ తెలిపారు.ఈ సదస్సులో రెడ్కో సంస్థ ప్రతినిధులు దరఖాస్తుదారుల సందేహాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నివృత్తి చేసినట్లు తెలిపారు.సోలార్ ప్లాంట్ సబ్ స్టేషన్ కు 5 కి.మీ లోపు ఉంటే మంచిదని,దీనివల్ల 11 కేవీ లైన్ ఖర్చు తగ్గుతుందన్నారు.1 మెగావాట్ సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు 3 నుంచి 3.5 ఎకరాల భూమి అవసరం ఉటుందని,1 మెగావాట్ సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు రూ. 3.2 కోట్లు ఖర్చవుతుందనిని వివరించారు. జాతీయ బ్యాంకులు రూ.2 కోట్ల వరకు రుణం అందిస్తాయని,రైతులు 25 శాతం రూ. 80 లక్షలు పెట్టుబడి పెడితే,బ్యాంకులు రూ. 2.4 కోట్లు రుణం ఇస్తాయని,10 శాతం రూ.32 లక్షలు పెట్టుబడి పెడితే,బ్యాంకులు రూ. 2.88 కోట్లు రుణం ఇస్తాయని,బ్యాంకు రుణం 10 సంవత్సరాల కాలపరిమితితో అందుబాటులో ఉంటుందని తెలిపారు.రైతులు 0.5 నుంచి 2 మెగావాట్ల సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవచ్చని,1 మెగావాట్ కోసం దరఖాస్తు చేసుకున్న రైతులు 0.5 మెగావాట్లుగా మార్చుకోవచ్చన్నారు.దీనికి ఎన్‌పీడీసీఎల్,రెడ్కో ఆమోదం అవసరమన్నారు.మార్చి 28 లోపు 1 మెగావాట్ ప్లాంట్ కు రూ.1 లక్ష, 2 మెగావాట్ ప్లాంట్ కు రూ. 2 లక్షలు డిపాజిట్ చెల్లించాలని తెలిపారు.రెడ్కో డిపాజిట్ చెల్లించిన వారిని ఎంపిక చేసి మంజూరు ఉత్తర్వులు ఇస్తామన్నారు.మంజూరు కానివారికి డిపాజిట్ తిరిగి చెల్లిస్తారని తెలిపారు.మంజూరు ఉత్తర్వులు పొందిన రైతులు



తప్పనిసరిగా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయాలన్నారు.సోలార్ ప్లాంట్ వద్ద వాచ్‌మెన్,ఇద్దరు కార్మికులు,ఐటీఐ లేదా డిప్లొమా చదివిన సిబ్బందిని నియమించాలని పేర్కొన్నారు.సోలార్ ప్లాంట్ నిర్మాణం డిసెంబర్ లోపు పూర్తి చేయాలని,జనవరి నుంచి ఉత్పత్తి ప్రారంభం కావాలన్నారు.ప్రతి నెల రీడింగుల ప్రకారం బిల్లులు చెల్లిస్తారని,ప్రస్తుతం కొత్త దరఖాస్తులు స్వీకరించడం లేదని తెలిపారు.సోలార్ ప్లాంట్ కమర్షియల్ కిందకు వస్తుంది.రైతులు ఆదాయపు పన్ను చెల్లించాలన్నారు.ప్లాంట్ 25 సంవత్సరాల వరకు నడుస్తుందని,ఒక రైతుకు 2 మెగావాట్ల సోలార్ ప్లాంట్ మాత్రమే మంజూరు చేస్తారని తెలిపారు.సోలార్ ప్లాంట్ పరికరాలపై జీఎస్టీ వర్తిస్తుందన్నారు.మహిళా సమాఖ్యలకు ప్రభుత్వ భూమిలో సోలార్ ప్లాంట్ నిర్మాణానికి ప్రత్యేక మంజూరులు ఉన్నాయని రెడ్కో సంస్థ ప్రతినిధులు,బ్యాంకర్లు దరఖాస్తుదారుల వీడియో కాన్ఫరెన్స్ వివరించారు.1/70 చట్టం కింద భూముల్లో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. వినియోగ దారులకు తదుపరి ఎటువంటి సందేహాలున్న హెల్ప్ లైన్ నెంబర్ కి కాల్ చేసి జవాబు పొందవచ్చునని,హెల్ప్ లైన్ త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు సూపరింటెండెంట్ ఇంజనీర్ కె.మాధవరావు తెలియజేశారు.ఈ సదస్సులో డివిజనల్ ఇంజనీర్ బి.రవి,సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీనివాసరావు,ఏడీఈ సుగుణయ్య,టెక్నికల్ ఎఈ,రెడ్కో ఇంజనీర్,బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఎలక్షన్ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలి

### - ఒక మంచి నాయకుడు మీ యువతలో నుండే ఎదగాలి
### - ప్రభుత్వాన్ని నడిపించే నాయకుడు వ్యవస్థ కి ఇరుసు లాంటి వాడు
### - యువత ఈ దేశానికి ఇరుసులా పని చెయ్యాలి
### - ఆర్డీవో, గూడూరి శ్రీనివాస్ రావు - ప్రిన్సిపల్ డా. జై కిషన్ ఓజా




గోదావరిఖని, మార్చి 22: (ప్రజా కలం ప్రతినిధి)

పెద్దపల్లి నోడల్ జిల్లా కి సంభందించిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2025 మెగా ఈవెంట్ శనివారం రెండో రోజు కూడా విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల ఆర్డీవో, సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ గూడూరి శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా పాల్గొని యువతను ఉద్దేశించి స్ఫూర్తివంతంగా ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ.. భారతదేశ ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితుల్లో మార్పు తెగలిగే శక్తి యువతలో దాగి ఉందని అన్నారు. కాబట్టి ప్రపంచంలో అత్యధిక యువతను కలిగి ఉన్న భారత దేశంలో ఈ దేశ భవిష్యత్ ను నిర్ధారించే శక్తి యుక్తులను వెలికి తీయడంలో భాగంగా, యువతలో నాయకత్వాన్ని పెంపొందించుకునె క్రమంలో భాగంగా యువ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించడం యువతకు కోసం కేంద్ర యువజన సర్వీసుల మంత్రిత్వ శాఖ డిజైన్ చేసిన అత్యుత్తమ కార్యక్రమం అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో చదువుకున్న యువతకు దేశ కాల మాన పరిస్థితులను సరిగ్గా అర్థం చేసుకుంటారనేది నా అభిప్రాయం అన్నారు. ప్రతి ఒక్కరూ ఎలక్షన్ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలన్నారు. ఒక మంచి నాయకుడు మీ యువతలో నుండే ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వాన్ని నడిపించే ప్రతిభగల నాయకుడు వ్యవస్థ కి ఇరుసు లాంటి వారు అని కాబట్టి యువత ఈ దేశానికి ఇరుసులా పని చెయ్యాలి అన్నారు. గోదావరిఖని ప్రాంతంతో తనకున్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. విద్యార్థులందరూ ఒక నిర్ధారిత దీర్ఘ కాలిక లక్ష్యం పెట్టుకొని లక్ష్యాన్ని చేరుకోవడం కోసం 18 గంటలపాటు సాధన చెయ్యాలని సూచించారు. కష్ట పడకుండా ఆయాచితంగా రావాలని కోరుకోరాదన్నారు. లక్ష సాధనలో గురువుల మార్గ దర్శనం ఎంతో అదనపు ప్రయోజనం చేస్తుందన్నారు. ఈ క్రమంలో భాగంగా తన మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో చదువుకునే రోజుల్లో తన కెమిస్ట్రీ లెక్చరర్ నరసింగ రావు చేసిన దోహదం గురించి ప్రస్తావించారు. నరసింగరావు ఇచ్చిన స్ఫూర్తి తోనే నేను మీ ముందు నిలబడ్డానని చెప్పారు. కాబట్టి భారతదేశానికి నేటి యువత చుక్కాని లాంటిదని ఆశాభావం వ్యక్తంచేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా. జై కిషన్ ఓజా మాట్లాడుతూ.. పెద్దపల్లి జిల్లా, మంచిర్యాల జిల్లా యువకులు ఉత్సాహంగా యువ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందన్నారు. వన్ నేషన్, వన్ ఎలక్షన్. పేవింగ్ ధీ వే ఫర్ వికసిత్ భారత్ గురించి మీ అభిప్రాయాలను వ్యక్తం పరచాలని కోరారు. పోటీలో ఉండడం ముఖ్యమని అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. యువ పార్లమెంట్ నోడల్ అధికారి ఏ. సాంబశివ రావు మాట్లాడుతూ.. విద్యార్థులకు వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ యొక్క ఉద్దేశ్యాన్ని, ఆశయాన్ని వివరించారు. పోటీలో ఉన్నవారు మాట్లాడేటప్పుడు పాటించవలసిన నిబంధనలు, ప్రమణాల గురించి వివరంగా చెప్పారు. పెద్దపల్లి డిగ్రీ కాలేజీ నుండి ప్రిన్సిపల్ డా. లక్ష్మీ నరసయ్య, సీనియర్ అధ్యాపకులు డా.అనంతుల సతీష్ కుమార్ ప్రత్యేక పరిశీలకులుగా పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి స్టాఫ్ సెక్రటరీ డా. సుబ్బారావు వ్యాఖ్యాత వ్యవహరించారు. ఎన్. ఎస్. ఎస్. కోఆర్డినేటర్లు డా ఏం. నరేష్, డా. డి కిరణ్మయి, ఎన్. సీ.సీ ఆఫీసర్ లెఫ్టినెంట్ బి తిరుపతి, డా శారద, డా శంకరయ్య, డా. అజయ్ కుమార్, శ్రీదేవి, డా. స్రవంతి, సమత, డా. రామకృష్ణ, డా. సురేష్, డా.రవీందర్, కిరణ్ కుమార్ తో పాటు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు, వాలంటీర్లు, ఎన్.సీ. సీ కాడేట్స్, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో కాడే ఎద్దు మృతి!!

### ప్రభుత్వం ఆదుకోవాలని కన్నీరు పెట్టుకున్న రైతు

వికారాబాద్ జిల్లా మార్చి 22(ప్రజాకలం ప్రతినిధి )

విద్యుత్ షాక్ తో ఓ ఎద్దు మృతి చెందిన ఘటన నవాబుపేట మండలం నాగిరెడ్డి పల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది.బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం నాగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన రైతు నర్సన్నోళ్ల రాంరెడ్డి నాగిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో 11కేవి విద్యుత్ వైర్ల షాక్ తో ఎద్దు మృతి చెందిందని దీనికి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణం అని చెప్పుకొచ్చాడు.ఒక ఎద్దు ప్రమాదవశాత్తు అప్పుడే చనిపోగా మరొక ఎద్దు కొనఊపిరితో కొట్టుమిట్టు లాడిందని అన్నారు.గ్రామ సమీపంలో 11కేవి విద్యుత్ వైర్ల తో వర్తింగ్ వచ్చి చనిపోయిందని కన్నీరు పెట్టుకున్నాడు.తనకు వ్యవసాయ



పనులకు ఉపయోగ పడుతుందని, వ్యవసాయం ఎలా చేసుకోలో అని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాడు.సుమారు ఎద్దు విలువ రూ.80 వేల వరకు ఉంటుందని,ప్రభుత్వమే తనను ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

## నేరెళ్ళ గ్రామం లో సాంబ శివుడి ఆలయంలో సీసీ కెమెరాలు ప్రారంభం

### - సీసీ కెమెరాలను ప్రారంభించిన సీఐ ఎలపాటి రామనరసింహారెడ్డి

ఎండపల్లి, ధర్మపురి మార్చి 22 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామం లో ఉన్న ప్రార్థన మందిరాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని సూచించడంతో గౌరవ జగిత్యాల డిఎస్పి రఘు చందర్ సూచనల మేరకు శనివారం రోజున నేరెళ్ల గ్రామం లో సాంబశివుడి ఆలయంలో అయిదు (5) సీసీ కెమెరాలను గౌరవ ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలపాటి రామ్ నరసింహారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ సీసీ కెమెరాలను ఆవిష్కరించారు. ఈ



సందర్భంగా ధర్మపురి సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భద్రతపరంగా గ్రామాన్ని సురక్షితంగా ఉంచడానికి దేవాలయాల లో కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, నేరాలను అరికట్టే చర్యల్లో భాగంగా అందరూ తమ పరిసర ప్రాంతాల్లో దేవాలయాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు, ఇట్టి కార్యక్రమం లో ధర్మపురి సిఐ ఎలపాటి రామ్ నరసింహ రెడ్డి ధర్మపురి ఎస్ఐ పులిచెర్ల ఉదయ్ కుమార్ పాల్గొన్నారు. ఇట్టి సీసీ కెమెరాల ఏర్పాటులో సహకరించిన ఆలయ కమిటీ చైర్మన్ జాజాల రవీందర్ కమిటీ సభ్యులకు సిఐ ఎలపాటి రామ్ నర్సింహారెడ్డి అభినందనలు తెలిపారు.

## దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



పాలేరు మార్చి 22(ప్రజా కలం న్యూస్) తిరుమలాయపాలెం శనివారం మండలం,తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన దిరిశాల.క్రూపమ్మ(సావిత్రి) ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా వారి దశ దిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకి శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్.వారితో పాటు ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు రాయల.కృష్ణవేణి,శేష్ రెడ్డి,నవీన్,అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న పాటి వర్షానికే అధ్వాన్నంగా మారిన పేట రోడ్లు



మెదక్ జిల్లా, మార్చ్ 22, ప్రజా కలం ప్రతినిధి నిన్న కురిసిన వర్షం తో పేటలో రోడ్లు అధ్వాన్నంగా మారాయి. ప్రధానంగా పేట నుండి హన్మంత రావు పేట గుండా నారాయణ ఖేడ్ కు రోజు వందల మంది ప్రయాణికులు ప్రయాణిస్తారు. ఇటీవల సినిమా థియేటర్ వద్ద ఉన్న కల్వర్టు మరమ్మత్తుల పని ప్రారంభించటం వలన అక్కడ నిన్న కురిసిన వర్షం తో నీరు నిలచి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. పేట లో పోలీసు స్టేషన్ , పిహెచ్ సి, పాఠశాలలు మరియు మిగితా అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు కూడా ఈ దారి గుండానే అధికారులు ప్రజలు, విద్యార్థులు తిరుగుతారు. ప్రస్తుతం పదవ తరగతి విద్యార్థులు రాసే పరీక్షల కేంద్రాలు ఇక్కడే ఉండటం తో విద్యార్థులు వేరే దారి గుండా వెళ్ళాల్సి వస్తుంది. ఎప్పుడూ ప్రయాణికులు, విద్యార్థులు , అధికారులు ఎక్కువగా ప్రయాణించే రహదారి కావటం తో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా త్వరితగతిన స్పందించి ముమ్మర చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స చేసుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ కొండంత అండ ...!!

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

వికారాబాద్ జిల్లా మార్చి 22(ప్రజాకలం ప్రతినిధి ):

రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం,ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని,ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శనివారం నవాబుపేట మండలం లోని పలు గ్రామాలకు చెందిన అర్హులకు సీఎం



రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్, డైరెక్టర్లు నరసింహారెడ్డి, ఎం డి ఖదీర్, రాజశేఖర్ రెడ్డి, బలరాం,కుమార్, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఉద్దమర్రి శ్రీ విష్ణు శివాలయంలో అన్నదానం

శామీర్ పేట్ / మార్చి 22 ( ప్రజా కలం ప్రతినిధి ) :

అన్నదానం పేదల కడుపు నింపే ఓ బృహత్తర కార్యక్రమం అని, ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయ కమిటీ చైర్మన్ ఆడెపు ఉమా మహేశ్వరీ అన్నారు. మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలో అతి పురాతనమైన శ్రీ అక్కన్న మాదన్న దేవాలయంలో ప్రతీ శనివారం నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా, తుర్కపల్లి గ్రామానికి చెందిన కారింగ్ శ్రీనివాస్ గౌడ్ వారి కుటుంబ సభ్యులు 5 వారల పాటు శ్రీ విష్ణు శివాలయం వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టడం ఎంతో అభినందనీయమని అన్నారు. అన్నదానం చేయడం అనేది హిందువుల సంప్రదాయంగా వస్తుందని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా పుణ్యఫలం సిద్దిస్తుందని ఉద్ఘాటించారు. ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని ఆమె దాతలకు సూచించారు. అంతకుముందు దాతలను దేవాలయం కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ అన్నదానం కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజలు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

# "రఘునాథపురం పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి"

## పరీక్ష నిర్వహించిన, పరిసరాల పట్ల సంతృప్తి



యాదగిరిగుట్ట మార్చి 22( ప్రజా కలం ప్రతినిధి)

ఎస్ఎస్సి పరీక్ష ల్లో భాగంగా శనివారం జరిగిన హిందీ పరీక్షకు రఘునాథపురం పరీక్షా కేంద్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. పరీక్ష సెంటర్ లోని అన్ని గదులను పరిశీలించి ప్రహరీ గోడ, గేటును పరిశీలించి నిర్వహణ పట్ల సంతృప్తి చెంది పరీక్షల చీఫ్ సూపర్డెంట్ జి కోటిరెడ్డి, డిపార్ట్మెంట్ ఆఫీసర్ జె. ప్రభాకర్ లను అభినందించారు. పలు సూచనలు ఇచ్చారు. సిడబ్ల్యూఎస్ఎన్ ఇద్దరు విద్యార్థులు జాల గ్రామానికి చెందిన పాముకుంట ఉన్నత పాఠశాల విద్యార్థిని గంధమల్ల అనన్య, రాజపేట ఉన్నత పాఠశాల విద్యార్థి రాము హిందీ సబ్జెక్టును ఎంపిక చేసుకొని గైర్హాజరయ్యారని మండల విద్యాధికారి చందా రమేష్ అడిషనల్ కలెక్టర్ కు తెలిపారు. మరో ఇద్దరూ విద్యార్థినిలు తెలుగు, హిందీ పరీక్షలకు గైర్హాజరయ్యారని అందులో ఒకరు చనిపోగా మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు.

# మోత్కుపల్లి బాలకృష్ణను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

యాదగిరిగుట్ట మార్చి 22 ( ప్రజా కలం ప్రతినిధి)

ఇటీవల ప్రమాదానికి గురై హైదరాబాద్ లోని మెడిసిటీ ఆసుపత్రిలో చికిత్స



పొందుతున్న టిఆర్ఎస్వి యువ నాయకుడు మోత్కూపల్లి బాలకృష్ణ ను మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్ కి సూచించారు. పరామర్శించిన వారిలోరాష్ట్ర విద్యార్థి విభాగం నాయకులు తుంగ బాలు, మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, సందిల భాస్కర్ గౌడ్, పల్లె సంతోష్ గౌడ్, మన్నె ప్రభాకర్ వరిమడ్ల బాలకృష్ణ, తదితరులు ఉన్నారు

# కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజ్ పనులను వెంటనే ప్రారంభించాలి:ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా శనివారం జరిగిన చర్చలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన కుత్బుల్లాపూర్ మెడికల్



కాలేజీ నిర్మాణ పనులపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుత్బుల్లాపూర్ లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ కోసం 20 ఎకరాల స్థలాన్ని సేకరించడం జరిగిందని, దానికి సంబంధించి హెచ్ఎండిఏ పరిధిలో ఉండగా ఇప్పటికే జీవో కూడా విడుదల చేయడం జరిగిందని, కాబట్టి ప్రభుత్వం వెంటనే కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజీ పనులను చేపట్టాలి.

# తిరుపతిలోని మంగళం రోడ్‌లో కొత్త ఎక్స్‌పీరియన్స్ స్టోర్‌ను ఆవిష్కరించిన "సెంచరీ మ్యాట్రెస్"

- ప్రారంభించిన తిరుపతి ఎమ్మెల్యే శ్రీ అరణి శ్రీనివాసులు..
- లాంచ్ ఆఫర్లుగా 1 గ్రాము బంగారు నాణెం, 1.5-టన్ను సామర్థ్యమున్న 3-స్టార్ %ూజ% ఉచితం
- దేశవ్యాప్తంగా 4500లకు పైగా ఔట్‌లెట్‌లతో 450కు పైగా ప్రత్యేకమైన బ్రాండ్ స్టోర్లు..






**తిరుపతి, మార్చి 22 (ప్రజాకలం ప్రతినిధి):**

35 సంవత్సరాలకు పైగా గొప్ప వారసత్వాన్ని కలిగి ఉన్న భారతదేశపు స్లీప్ స్పెషలిస్ట్, సెంచరీ మ్యాట్రెస్ ఆధ్వర్యంలో తిరుపతిలోని మంగళం రోడ్‌లో అత్యాధునిక ఎక్స్‌పీరియన్స్ స్టోర్‌ను ఘనంగా ప్రారంభించినట్లు సగర్వంగా ప్రకటించింది. 2100 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ కొత్త స్టోర్‌ను సెంచరీ మ్యాట్రెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ ఉత్తమ్ మలాని, తిరుపతి ఎమ్మెల్యే శ్రీ అరణి శ్రీనివాసులు, ఎడిఫై స్కూల్ డైరెక్టర్-ప్రణీత్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ ప్రణీత్ పెనుమడు, టి.టి.డి. ఎం.పి. కో-ఆప్-బ్యాంక్ అధ్యక్షుడు శ్రీ ఆర్. కిషోర్ కుమార్ తదితరులు ప్రారంభించారు. వినియోగదారులు తమ నిద్ర ప్రమాణాలను ఎలా అనుభవించాలో, ఎలా ఎంచుకోవాలో పునర్నిర్వచించాలనే లక్ష్యంతో సెంచరీ మ్యాట్రెస్ రిటైల్ గమ్యస్థానంగా ఈ ప్రత్యేకమైన ప్రారంభం ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది.

తిరుపతి ఎక్స్‌పీరియన్స్ స్టోర్.. ప్రత్యేకమైన షాపింగ్ వాతావరణాన్ని అందించడంతో పాటు తమ కస్టమర్లకు నిద్ర యొక్క నాణ్యత, జీవనశైలిని పెంపొందించడానికి బ్రాండ్ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. నిద్ర ప్రియులు, సౌకర్యాన్ని కోరుకునేవారికి స్వర్గధామంగా రూపొందించబడిన ఎక్స్‌పీరియన్స్ స్టోర్... నిపుణుల మార్గదర్శకత్వంతో వినూత్నంగా స్లీపింగ్ టెక్నాలజీని, విభిన్న శ్రేణి ప్రీమియం పరుపుల మిశ్రమం ద్వారా సాటిలేని షాపింగ్ అనుభవాన్ని అందిస్తుంది. ముఖ్యంగా ఆర్థోపెడిక్, పర్యావరణ అనుకూలమైన పరుపులు మొదలు విలాసవంతమైన సౌకర్య పరిష్కారాల వరకు ఈ స్టోర్ వారి అవసరాన్ని తీరుస్తుంది.

ఈ ప్రారంభోత్సవంలో భాగంగా తిరుపతి ఎమ్మెల్యే శ్రీ. అరణి శ్రీనివాసులు తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.., "తిరుపతిలో ఇంతటి ఉన్నతమైన అనుభవం కలిగిన స్టోర్ సెంచరీ మ్యాట్రెస్‌ను ప్రారంభించడం నాకు చాలా ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా సెంచరీ మ్యాట్రెస్‌ల బృందానికి హృదయపూర్వక అభినందనలు. ఈ బ్రాండ్ నిర్మించిన వారసత్వం, వారి నైపుణ్యంతో తిరుపతికి చెందిన అనేక మంది ఔత్సాహికులను ఆకర్షించే ఈ స్టోర్‌కు నేను హామీ ఇవ్వగలను, అంతేకాకుండా సెంచరీ మ్యాట్రెస్‌లు తమ కస్టమర్లకు అత్యుత్తమ అనుభవాన్ని అందించడంలో ప్రత్యేకంగా నిలుస్తాయని నేను నమ్ముతున్నాన"ని పేర్కొన్నారు.

సెంచరీ మ్యాట్రెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ ఉత్తమ్ మలానీ మాట్లాడుతూ.., "మెరుగైన నిద్ర అనే కలలను నిజం చేయడాన్ని మేము ఎల్లప్పుడూ నమ్ముతాము. తిరుపతిలోని మంగళం రోడ్‌లోని న్యూ నాగసాయి ఫర్నిచర్‌లోని మా కొత్త స్టోర్, నిద్ర ప్రియులు, నిద్రలో సౌకర్యాన్ని కోరుకునే వారి కోసం ఒక ప్రత్యేకమైన స్టోర్‌గా రూపొందించబడింది. ఈ వేదిక ద్వారా కస్టమర్‌లు వారి నిద్ర ప్రమాణాలను ఎలా అనుభవిస్తారో, ఎలా ఎంచుకోవాలో తెలుసుకోగలుగుతారు. నాణ్యత, ఆవిష్కరణ, అసమానమైన సౌకర్యం పట్ల మా నిబద్ధత మా బ్రాండ్‌కు మూలస్తంభంగా ఉంది. ఈ స్టోర్ ప్రారంభంతో, మా ప్రియమైన కస్టమర్ల జీవితాలను ఉన్నత స్థాయిలో ఉంచాలనే లక్ష్యంతో మేము ఒక వినూత్న ప్రయాణాన్ని రూపొందిస్తున్నాము. ఈ కొత్త స్టోర్ మ్యాట్రెస్ షాపింగ్ అనుభవాన్ని ఆకర్షించడానికి హామీ ఇస్తుంది. ఈ స్టోర్ సాంకేతికత యొక్క విలక్షణమైన కలయిక, నిపుణుల మార్గదర్శకత్వంతో సమగ్ర అనుభవాన్ని అందిస్తుంది. కస్టమర్‌లు వారి అవసరాలకు అనుగుణంగా పరిపూర్ణమైన మ్యాట్రెస్‌ను పొందడానికి వీలు కల్పిస్తుంద"ని తెలిపారు.

ప్రత్యేక లాంచ్ ఆఫర్లు: తిరుపతి సెంచరీ మ్యాట్రెస్ ఎక్స్‌పీరియన్స్ స్టోర్ - న్యూ నాగసాయి ఫర్నిచర్ యొక్క గొప్ప ప్రారంభోత్సవంలో భాగంగా రెండు అద్భుతమైన లాంచ్ ఆఫర్‌లను అందిస్తుంది:

1. సెంచరీ మ్యాట్రెస్‌లు ం రూ. 64,999/- విలువైన ఫర్నిచర్ కొనుగోలుపై 1 గ్రాము బంగారు నాణెం ఉచితం
2. సెంచరీ మ్యాట్రెస్‌లు ం రూ. 99,999/- విలువైన ఫర్నిచర్ కొనుగోలుపై 1.5-టన్ను సామర్థ్యమున్న 3-స్టార్ AC ఉచితం

ఈ పరిమిత-కాల ఆఫర్‌లు అందరికీ ప్రీమియం స్లీప్ సొల్యూషన్‌లను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి, వారి నిద్ర నాణ్యతను మెరుగుపరచడానికి రూపొందించబడ్డాయి.

సెంచరీ మ్యాట్రెస్ ఉత్పత్తులు శరీరాన్ని చల్లగా మరియు సౌకర్యవంతంగా ఉంచే కాపర్ జెల్ టెక్నాలజీ వంటి అధునాతన అంశాలతో రూపొందించబడ్డాయి. అంతేకాకుండా అన్ని మ్యాట్రెస్‌లు సెంచరీ ప్రొటెక్ట్ వాగ్దానంతో.. యాంటీమైక్రోబయల్ పాటు సర్టిపూర్-యుఎస్ సర్టిఫికేషన్‌ను కలిగి ఉన్నాయి. మ్యాట్రెస్‌ల తయారీ సమయంలో హానికరమైన రసాయనాలు ఉపయోగించలేదని కస్టమర్లకు హామీ ఇస్తుంది. సెంచరీ యొక్క ప్రీమియం మ్యాట్రెస్‌లు Hi - density ,మెమరీ ఫోమ్, అధునాతన కాయిల్ సిస్టమ్‌లను కలిగి ఉంటాయి. సెంచరీ మ్యాట్రెస్‌లు నిద్రలోని ప్రతి అంశాన్ని సౌకర్యవంతంగా, ఉత్తేజపరిచేలా చేస్తాయి. ప్రధానంగా తిరుపతి స్టోర్ పర్యాటకులకు దృఢమైన నెక్ పిల్లో పరుపులకు సరిపోయేలా తయారు చేసిన దిండులతో విస్తృత శ్రేణి స్లీప్ యాక్సెసరీలను అందిస్తుంది. సెంచరీ నుండి వచ్చే మ్యాట్రెస్ టాపర్లు అదనపు మెత్తదనాన్ని అందిస్తాయి. ఈ మ్యాట్రెస్ ప్రొటెక్టర్లు అలెర్జీ కారకాల నుండి రక్షణను అందిస్తాయి. కంపెనీ యొక్క ఉన్నతమైన బెడ్ లినెన్‌లు మీ బెడ్‌రూమ్ రూపాన్ని మెరుగుపరిచే ఈ బ్రాండ్ భారతదేశం అంతటా 4500లకు పైగా ఔట్‌లెట్‌లతో 450ం కు పైగా ప్రత్యేకమైన బ్రాండ్ స్టోర్‌ల నుండి మల్టీ-బ్రాండ్ డీలర్‌లలో బలమైన ఉనికిని కలిగి ఉంది.

# బడ్జెట్లో విద్యా రంగానికి తీవ్ర అన్యాయం టీఆర్ఎస్



యాదగిరిగుట్ట మార్చి 22 ( ప్రజా కలం ప్రతినిధి )

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించకపోవడం అన్యాయం అని, విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా శనివారం అసెంబ్లీ ముట్టడికి టీఆరెస్ పిలుపునివ్వగా రాజాపేట టీఆరెస్ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ ను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడ్జెట్ లో విద్యా రంగానికి 7.57% నిధులను మాత్రమే కేటాయించడం సిగ్గుచేటు అని విమర్శించారు. గత బడ్జెట్ 2024 -25 లో విద్యా రంగానికి రూ. 21389 వేల కోట్లు కేటాయిస్తే.. ఈ ఏడాది బడ్జెట్ 2025-26 లో 23,108 వేల కోట్లు కేటాయించిందని, దేశంలోని రాజస్థాన్,ఢిల్లీ, కేరళ లాంటి రాష్ట్రాలు విద్యపై రాష్ట్రాల బడ్జెట్ లో 20% శాతం పైగా ఖర్చు పెడుతుంటే మన రాష్ట్ర ప్రభుత్వం విద్యపై పెట్టే ఖర్చు 7% శాతం దాటలేకపోవడం దారుణం అని విమర్శించారు.

కాంగ్రెస్ ఎన్నికల సమయంలో విద్యా రంగానికి 15% నిధులు కేటాయిస్తామని మేనిఫెస్టోలో చేర్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ విషయాన్ని విస్మరించిందని అన్నారు. ఉన్నత విద్యను బలోపేతం చేసేలా ప్రభుత్వం ఎటువంటి నిధులు కేటాయించకపోవడం దారుణం అని తెలిపారు. కాంగ్రెస్ విద్యార్థినిలకు ఉచిత స్కూటీలు ఇస్తామన్న గ్యారెంటీ ఏమైందని ప్రశ్నించారు. యూనివర్సిటీలో రీసెర్చ్ స్కాలర్స్ కి ప్రతినెల 10000 ఫెలోషిప్ ఇస్తామన్న హామీ ఏమైందని అన్నారు. విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని, అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధి కి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవితితల్లి ప్రేమ చూపిస్తున్నది విమర్శించారు. గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7.3లి% నిధులే కేటాయించి వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదని, చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో 12-13% నిధులు విద్యా రంగానికి కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో 90% మంది విద్యార్థులు బీసీ, ఎ స్సీ, ఎస్. టి. బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులేనని, విద్యార్థులు స్కాలర్షిప్స్ మీద ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ఇప్పటివరకు 8000 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చెయ్యకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వక అనేకమంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని అన్నారు. విద్యా రంగ సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో టీఆరెస్ ఆధ్వర్యంలో విద్యార్థుల పక్షాన పోరాడుతామని వారు హెచ్చరించారు.

# కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కొరకై 10 కోట్ల నిధులు మంజూరు చెయ్యాలని మంత్రికి వినతి పత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో చాలా కాలనీలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీస్, సిసి రోడ్ల సమస్యలతో సతమతమౌతున్న సందర్భంలో కొంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుని మర్యాదపూర్వకంగా కలిసి కొంపల్లి మున్సిపాలిటీలో పియంఆర్ ఎంక్లేవ్ నుండి పామ్ మీడోస్ వరకు మరియు శాంతినగర్ కాలనీ వయ ఆపర్ణ పామ్ గ్రోవ్ సెప్టిక్ ట్యాంక్ వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మైకసా స్టేర్లింగ్ రోడ్ నుండి అవని గార్డెన్స్ రోడ్ వరకు మరియు నోములస్ నిర్వన నుండి ఆపర్ణ పామ్ డ్రైనేజీ లైన్, జయాభేరి కాలనీలో ఓల్డ్ గోడౌన్ రోడ్ నుండి సెంట్రల్ పార్క్ వరకు డ్రైనేజీ లైన్ మరియు సిసి రోడ్లు, ఊరచెరువు సుందరికరణ అభివృద్ధి పనుల కోసం 10 కోట్ల రూపాయల నిధులు వెంటనే మంజూరు చెయ్యాలని కోరారు. అతిత్వరగా మంత్రి స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్, రాజ గురు,సుఖ దేవ్ ల 94 వ వర్ధంతి కరపత్ర పోస్టర్ ఆవిష్కరణ

**భూదాన్ పోచంపల్లి మార్చ్ 22, (ప్రజా కలం ప్రతినిధి)**

రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించి, నాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా,పరాయి పాలనను ఎదిరిస్తూ నవ యవ్వన ప్రాయం లోనే దేశ స్వాతంత్రం, సమానత్వం కోసం నవ్వుతు ఉరికంభం ఎక్కి ఉరితాడును ముద్దాడి తమ అమూల్యమైన ప్రాణాలని తృణా ప్రాయంగా దేశం కోసం అర్పించిన విప్లవకారులు భగత్ సింగ్, రాజగురు, సుఖ దేవ్ ల 94 వ వర్ధంతి సందర్భంగా గ్రామ గ్రామానా సభలు సమావేశాలు నిర్వహించాలని ప్రగతిశీల యువజన సంఘం పి.వై. ఎల్. రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్,జిల్లా అధ్యక్షులు మారుజొడు సిద్దేశ్వర్, పి.డి.ఎస్.యు. జిల్లా అధ్యక్షులు మామిడాల ప్రవీణ్ కోరారు.పోచంపల్లి మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఈ నెల 29న నిర్వహించే భగత్ సింగ్ వర్ధంతి సభ కరపత్రం, పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుమార్, సిద్దేశ్వర్, ప్రవీణ్




లు మాట్లాడుతూ పి.డి.ఎస్.యూ., పి.వై.ఎల్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మార్చ్ 23 నుండి 30 వరకు రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో కాగడాలు కొవ్వొత్తులతో ప్రదర్శనలు, గ్రూప్, కార్నర్ మీటింగ్ లు, సభలు నిర్వహించాలని, ఈ నెల 29న పోచంపల్లి లోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో జరిగే సభను ప్రజలు ముఖ్యంగా యువతరం పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని, ఈ దేశ స్వాతంత్ర్య పోరాటంలో తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన వీరులను తలచుకోవడం వారి ఆశయాల కోసం పోరాడటం ప్రస్తుత యువత మీద ఉన్న కర్తవ్యమని, నేడు కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల మధ్య కులమతాల పేరుతో మంటలు రాజేస్తూ దేశాన్ని విచ్ఛిన్నం చేసి అశాంతిని నెలకొల్పడానికి కుట్రలు చేస్తుందని, మణిపూర్ రాష్ట్రంలో మతం పేరుతో మంటలు పెట్టి రాష్టాన్ని రావణ కాష్టం గా మార్చివేసిందని, ఒక సంవత్సర కాలంలో కోటి ఉద్యోగ అవకాశలు కల్పిస్తామని చెప్పి నేడు ఉన్న ఉద్యోగానికి రక్షణ లేకుండా చేసిందని, ఉద్యోగం రాక నిరుద్యోగులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని, నిరుద్యోగుల సమస్యను పరిష్క రించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని, దేశ ప్రగతిలో యువతని భాగస్వామ్యం చేసుకోవలసిన పాలక ప్రభుత్వాలు,నేడు డ్రగ్స్, పబ్స్, గంజాయి, మత్తు పదర్థాలతో యువ శక్తిని నిర్వీర్యం చేస్తున్నాయ న్నారు. పెట్టుబడి దేశాల ఆధిపత్య పోరాటం లో భాగంగా మూడవ ప్రపంచం యుద్ధం వచ్చే సూచనలు ఉన్నాయని, కొత్తగా ఎన్నికైన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత నిరుద్యోగ యువతని లక్ష్యం చేసుకొని సంకెళ్లు వేసి దేశానికి తీసుకొచ్చి వదిలేస్తుంటే భారత ప్రధాని మోడీ ఎందుకు మౌనంగా ఉన్నాడో యువత ఆలోచన చేయాలనీ కోరారు. భగత్ సింగ్, రాజగురు, సుఖ దేవ్ ఇచ్చిన స్ఫూర్తితో పోరాడాలని యువతరానికి పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్. జిల్లా కోశాధికారి పగడాల శివ, జిల్లా నాయకులు ఎలగందుల సిద్ధులు, పోతగాళ్ల నర్సింహ, గోరుకంటి ముత్యాలు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.




## బాచుపల్లి సిఐ ఉపేందర్ కు ఉత్తమ పోలీస్ అవార్డు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) బాచుపల్లి సిఐ జె.ఉపేందర్ కు ఉత్తమ పోలీస్ అవార్డును సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి చేతుల మీదుగా అందుకున్నారు. ఆయన పోలీస్ శాఖలో అత్యుత్తమ సేవలు నిర్వహించినందుకు ఉత్తమ పోలీస్ అవార్డు దక్కింది. ప్రజలతో పోలీస్ సిబ్బందితో ఆయన వ్యవహరించిన తీరుకు నిదర్శనంగా అవార్డు దక్కడం హర్షణీయమని పలువురు అన్నారు. ప్రభుత్వం ఆయా శాఖల్లో పనితీరును బట్టి ప్రోత్సహించే సాంప్రదాయంలో భాగంగా ఆయనకు ఎవడు తగ్గిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.



## విలువైన ప్రతి నీటిబొట్టును ఆదా చేసి రేపటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

### ఎస్ పి ఆర్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని గాజులరామారం డివిజన్ చిత్తరమ్మ దేవినగర్ లో ఎస్పిఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో 10 ఇంకుడు గుంతలకు స్థానికులతో కలిసి శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా సొంటి రెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ... నీటిని పొదుపు చేయకపోవడంతో పెరిగిన జనాభాకు సరిపడ నీరు అందక ఇప్పటికే జనం అల్లాడుతున్నారని తెలిపారు. భవిష్యత్తులో నీటి ఎద్దడి రావద్దు అంటే ప్రతి ఒక్కరూ విధిగా తమ ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి వర్షపు నీటిని భూమిలోకి వెళ్లే విధంగా బాధ్యత తీసుకోవాలన్నారు. ఇప్పటికే కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో జగద్గిరిగుట్ట, సూరారం, గండి మైసమ్మ, నిజాంపేట్ ప్రాంతాల్లో 1200 ఫీట్ల మేరా బోర్ వేసిన నీటి జాడలేదని ఆందోళన వ్యక్తం చేశారు. మన పూర్వీకులు ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి వెళ్లేటప్పుడు నీరు కావాలంటే కేవలం రెండు అడుగులు తవ్వి నీటిని ఉపయోగించుకునేదని, మానవుని నిర్లక్ష్యంతో నేడు అదే నీరు పాతాళానికి పడిపోయిందని పేర్కొన్నారు.

## విద్యార్థి సైకిల్ రికవరీ చేసిన జీడిమెట్ల పోలీసులు




ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు రోజుల క్రితం సైకిల్ పోయిందని ఫిర్యాదు చేయగా ఆ సైకిల్ ను వెతికి అప్పగించే ప్రయత్నంలో ఆ సైకిల్ పూర్తిగా డ్యామేజ్ అయిందని తెలుసుకొని ఆ బాలుడికి దాతల ద్వారా కొత్త సైకిల్ కొని ఆ బాలుడికి అందించారు. పోయిన సైకిల్ ను రిపేర్ చేయించి సహర్ష్ వయసు 8 సంవత్సరాలు శనివారం సాయంత్రం అందజేశారు. జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ.... మీ ప్రాంతంలో కొత్త వ్యక్తులు కనబడిన లేదా అనుమానం వచ్చిన పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలి. పోలీసులు విధి నిర్వహణలో సహకరించాలని ఆయన సూచించారు. ప్రజల సహకారంతో చోరీలను నివారించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

## డీఎస్పీ ని కలిసిన విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ కార్యకర్తలు...

ఎల్లారెడ్డి మార్చ్ 22 ప్రజా కలం ప్రతినిధి : ఇటీవల ఎల్లారెడ్డికి బదిలీపై వచ్చిన నూతన డిఎస్పి యస్ శ్రీనివాసరావును శనివారం స్థానిక బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఆయనకు గణపతి చిత్రపటం తో కూడిన మెమొంటో ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎల్లారెడ్డి సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని వారు ఆయనకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా విశ్వహిందూ పరిషత్ గోరక్షక్ తులసి దాస్, విశ్వహిందూ పరిషత్ జిల్లా సంఘటన మంత్రి వినోద్ కుమార్, విహెచ్పి ఎల్లారెడ్డి ప్రఖండ అధ్యక్షులు నవీన్, సేవా ప్రముఖ్ హరిబాబు, ఎల్లారెడ్డి బజరంగ్ దళ్ సంయోజక్ భరత్, కార్యకర్తలు మోహన్, యాదగిరి, ప్రకాష్, అకాష్, శంబూ, అఖిల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




# ఈ మలుపు మృత్యుమలుపు

ప్రజా కలం ప్రత్యేకం..

- మలుపు దగ్గర స్పీడ్ బ్రేకర్ లేక ప్రమాదాలు
- ఇప్పటివరకు ఎంతోమంది ప్రాణాలు కూలిపోయిన
- మున్సిపల్ కమిషనర్ అధికారులకు నాయకులకు పట్టింపు లేదా...
- ఇటీవల జరిగిన మలుపు వద్ద ప్రమాదంలో ఒకరు మృతి మరొకరు పరిస్థితి విషమం
- తక్షణమే స్పీడ్ బ్రేకర్ తో పాటు అక్కడ లైట్లు ఏర్పాటు చేయాలి



**మహేశ్వరం, మార్చి 22 (ప్రజాకలం ప్రతినిధి):**

ఈ మలుపు మృత్యుమలుపు అని గ్రామ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామంలో చెరువు కట్ట కింద రోడ్డు మలుపు ఉండడంతో అక్కడ స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో అదేవిధంగా లైట్లు కూడా లేకపోవడంతో స్పీడ్ గా వాహనాలు వచ్చి అదుపు చేయలేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానిక ప్రజలు వాపోతున్నారు. చీకట్లో మలుపు కనిపించక స్పీడ్ గా వచ్చి అదుపు చేయలేక ప్రమాదాలు జరిగి చాలామంది ప్రమాదాలు కోల్పోయారని అయినప్పటికీ మున్సిపల్ కమిషనర్ అధికారులు నాయకులకు మాత్రం పట్టింపు లేకపోవడం శోచనీయం ఎన్నోసార్లు ప్రమాదాలు జరుగుతున ఆయన పత్రికల్లో వచ్చిన స్థానిక ప్రజలు చెప్పిన మున్సిపల్ అధికారులు నాయకులు పట్టించుకోకపోవడం నాయకుల అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉందని స్థానిక ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే స్పీడ్ బ్రేకర్లతో పాటు లైట్లు ఏర్పాటు చేసి మూలం మలుపు వద్ద ప్రమాద సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.





ఇదే మలుపు వద్ద ప్రమాదంలో చనిపోయిన వ్యక్తి

## వ్యక్తి అదృశ్యం కేసు నమోదు


ఎల్లారెడ్డి మార్చి 22 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని సాతెల్లి గ్రామానికి చెందిన కుమ్మరి గోపాల్ (54) అనే వ్యక్తి తప్పిపోయినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి ఆయన తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని సాతెల్లి గ్రామానికి చెందిన కుమ్మరి రాములు మామ అయిన పోచంరల్ గ్రామానికి చెందిన కుమ్మరి గోపాల్ గత కొన్ని రోజుల నుండి సాతెల్లీ గ్రామంలో పొలం కౌలుకు చేస్తూ ఇక్కడే నివాసం ఉంటున్నారు. ఈ నెల 17వ తేదిన ప్రతిరోజు లాగే పొలం పనికి వెళ్లి రాత్రి వచ్చి తిని పడుకున్నాడు. మరుసటి రోజు ఉదయం నాలుగు గంటలకు లేచి బయటికి వెళ్లి, తిరిగి ఇంటికి రాలేదు. దీంతో ఆయన కుటుంబ సభ్యులు గోపాల్ కోసం వెతకగా అతని ఆచూకీ ఎక్కడ లభించలేదు. ఈ విషయమై గోపాల్ అల్లుడైన రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



### వార్త సవరణ...

**నిన్న వెలుగులు... నేడు చీకట్లు...**

అనే కథనంతో ప్రజాకలం దినపత్రిక లో శనివారం ప్రచురితమైన వార్తలో “గాలివాన వల్ల విద్యుత్కు అంతరాయం ఏర్పడింది” దీనివల్ల ప్రధాన రహదారిపై గల ఎల్ఈడి స్ట్రీట్ లైట్లు వెలగలేవు. అనే కొన్ని పదాలు పొరపాటున చేర్చలేకపోవడం జరిగింది. అంతే తప్ప ఎవరిని కించపరిచే ఉద్దేశం మాకు లేదు. ఇందుకు మేము చింతిస్తున్నాము. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకుంటాము.



## జిల్లా ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు పబ్బ మాధవి సేవలు అభినందనీయం

### దుబ్బాక సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 22.

జిల్లా ఆర్యవైశ్య మహిళ అధ్యక్షురాలు పబ్బ మాధవి అశోక్ లను శనివారం వారి స్వగృహంలో కలిసి దుబ్బాక నియోజకవర్గ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ నిరుపేదల పెళ్లిలకు, పుస్తె మట్టెలు, దైవ కార్యక్రమాలు గ్రామంలోనైనా పరిసర ప్రాంతాల్లో ఎక్కడ జరిగిన హాజరై తోచినంత సహాయం చేస్తున్నారు. ఇలాంటి వారికి ఆ భగవంతుడు నిండు నూరేళ్లు చల్లగా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వంచ జనార్ధన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పులుగారి అంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ పోరు బాట పాదయాత్రలో పాల్గొన్న మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్,

**గజ్వేల్ నియోజకవర్గం: 22 మార్చి ( ప్రజా కలం ప్రతినిధి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన గజ్వేల్ పోరుబాట పాదయాత్ర సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం నుండి రాజ్ భవన్ వరకు నిర్వహిస్తున్న పాదయాత్ర శనివారం మూడవ రోజుకు చేరుకుంది. పాదయాత్రలో మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్,జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, లు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలిచిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ప్రజలకు అందుబాటులో లేకపోవడం బాధాకరమని,గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరుబాట పాదయాత్రలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొంటున్నారని,ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## నిరుపేదలకు సీఎం సహాయనిధి వరం లాంటిది

### రాష్ట్ర యువజన విభాగం నాయకులు హనుమండ్ల రాజిరెడ్డి

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 23.

నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి పథకం వరం లాంటిదని బిఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు హనుమండ్ల రాజిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు రాయపోల్ మండల కేంద్రానికి చెందిన సంఘం స్వరూప భర్త కిషన్ ఇటీవల హాస్పిటల్ లో చికిత్స తీసుకోగా వాటి బిల్లులను మంజూరు చేయడం జరిగిందన్నారు. శనివారం వారి కుటుంబానికి 10,500 రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల యూత్ నాయకులు మాదాస్ మురళి గౌడ్, మైనార్టీ నాయకులు రఫీ తదితరులు పాల్గొన్నారు.





## గుర్రం గూడ వెళ్లే మెయిన్ రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేఎల్ఆర్ కు వినతిపత్రం అందజేసిన

### మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి

**బాలాపూర్, మార్చి 22 (ప్రజాకలం ప్రతినిధి):** మహేశ్వరం నియోజకవర్గ బాలాపూర్ మండల కేంద్రం బడంగ్ పేట్ మున్సిపల్ పరిధి అల్మాస్ గూడ శివాలయం 26 డివిజన్ నుండి శ్రీ శ్రీ హెూమ్స్ ,న్యూ తిరుమల నగర్ ,హనుమాన్ నగర్ ,MRR కాలనీ ,శ్రీ సాయి హెూమ్స్ ,24 డివిజన్ వెంకటేశ్వర కాలనీ, కాలనీ ,విశాఖ నగర్ ,జయశంకర్ కాలనీ ,వై ఎస్ ఆర్ నగర్ వరకు ఉన్న మేన్ రోడ్ మెట్రో వాటర్ వర్క్స్ వారు పైప్ లైన్ కోసం రోడ్ తవ్వేసి దాదాపు రెండు సంవత్సరాలు దాటి పోయిన ఇంకా సంబంధిత కాంట్రాక్టర్ రోడ్ వేయకుండా వదిలేయటంతో రోడ్డంతా గుంతలమయం అయి వాహన దారులు ,అటు ఇటుగా వెళ్లే వివిధ కాలనీల వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా ఈ రోడ్ అల్మాస్ గూడ ,గుర్రం గూడ గ్రామాలకి లింక్ రోడ్ ఈ రోడ్ మీదుగా రోజూ కొన్ని వేల వాహన దారుల రాకపోకలు ఉంటాయని కాబట్టి అస్తవ్యస్తంగా మారిన రోడ్ ని బాగు చేయించాలని మహేశ్వరం ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డి ని శనివారం నాడు తుక్కుగూడ పార్టీ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్రెడ్డి రాంరెడ్డి నగర్ కాలనీ అధ్యక్షుడు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా నవారు మల్లారెడ్డి , బోయపల్లి గోవర్ధన్ రెడ్డి స్థానిక కాలనీ వాసులతో కలసి సమస్యలను కే ఎల్ ఆర్ దృష్టికి తీసుకెళ్లి అధ్వానంగా మారిన ఈ రోడ్ ని వేయించాలని కోరడం జరిగింది. కే ఎల్ ఆర్ సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత స్పెషల్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి రోడ్ బాగు చేయిస్తానని కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నవారు మల్లారెడ్డి ,బోయపల్లి గోవర్ధన్ రెడ్డి ,శ్రీ హిల్స్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ ,శ్రీ శ్రీ హెూమ్స్ ప్రధాన కార్యదర్శి లక్ష్మి నరసింహ్మారెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీను గౌడ్ ,శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లిమ్స్ హాస్పటల్ లక్ష్యం

### లిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య రక్త దాన శిబిరం ఏర్పాటు- మాజీ ఎంపీటీసీ సురేష్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ డాక్టర్ రామ్ రాజ్

**కందుకూరు, మార్చి 22 (ప్రజాకలం ప్రతినిధి):** లిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో బాచుపల్లి గ్రామంలో ఉచిత మేఘ వైద్య రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం లోని బాచుపల్లి గ్రామంలో లిమ్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మేఘ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు




దాదాపు 400 మంది గ్రామస్తులు శిబిరంలో పాల్గొన్నారు. టెస్టులు చేయించుకొని ఉచితంగా మందులు తీసుకొన్నారు. అనుభవజ్ఞులైన డాక్టర్లు పాల్గొని పేద వారికి టు డి ఈకో, బి పి, షుగర్,బ్లడ్ టెస్టుల తో పాటు హార్ట్ ఎటాక్ వచ్చినపుడు సి పి ఆర్ ఎలా చేయాలో డాక్టర్లు చూపించారు. వారికి ఉచితం గా మందులు అందజేశారు డాక్టర్ మాట్లాడుతూ ఎండాకాలం కాబట్టి వడదెబ్బ తగలకుండా 4,5 లీటర్ల నీరు తాగాలని దీనివల్ల కిడ్నీలో రాళ్లు రాకుండా వడదెబ్బ తగలకుండా మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవలన్నారు సీజనల్ వ్యాధులు సోకకుండా తగు జాగ్రత్తలు పాటించాలి చిరు తిండికి బానిస కావొద్దని తేలిపారు. పేద వారికి హాస్పిటల్ అందుబాటులో లేని వారి గ్రామాలలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు ,పెద్ద జబ్బులు ఉంటే మా లిమ్స్ హాస్పిటల్ కు పేషేంట్లను పిలిచి వైద్యం అందిస్తామని అన్నారు. నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించిన లిమ్స్ సేవలను ప్రశంసించిన మాజీ ఎంపీటీసీ సురేష్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ డాక్టర్ రామ్ రాజ్ (బర్న్స్ స్పెషలిస్ట్) డాక్టర్ విశ్వనాథ్ సర్ (కార్డియాలజిస్ట్) డాక్టర్ శంకర్ రెడ్డి సర్ (జనరల్ సర్జన్)డాక్టర్ స్రవంతి మేడమ్ (గైనకాలజిస్ట్) డాక్టర్ నిషిత్ రెడ్డి సర్ (ఆర్థోపెడిక్)పాల్గొన్నారు.



## నష్టపోయిన మొక్కజొన్న పంటలను పరిశీలించిన - మండల వ్యవసాయ అధికారి నరేష్

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 23.

రాయపోల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం కురిసిన అకాల వడగళ్ల వానకు రాయపోల్ మండలంలో 35 ఎకరాల మొక్కజొన్న పంటలు నేలకోరిగాయని మండల వ్యవసాయ అధికారి నరేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలకు మొక్కజొన్న పంటలు వీలు ఉన్నచోట పైకి లేపి గుత్తులుగా కట్టుకోవాలని రైతులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో బెట్టింగ్ లు,గంజాయి విచ్చలవిడిగా నడిచాయి

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

**మల్కాజిగిరి,మార్చ్22, (ప్రజా కలం ప్రతినిధి)** గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చిన్న చిన్న గ్రామాలలో కూడా యువత గంజాయి కి,మత్తు పదార్థాలకు బానిసలుగా అయ్యి కుటుంబాలను చిన్నభిన్నం చేసుకున్నారని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. ఆన్లైన్ బెట్టింగ్ యాప్లను, సంబంధించి వాటిని ప్రోత్సహిస్తున్న వారి పైన,వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని శనివారం నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ లో మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు త కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడానికి బెట్టింగ్ లు చేసి కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకోని ఆర్థికంగా చితికిపోయే పరిస్థితిలో ఆత్మహత్యలు చేసుకునే దుస్థితికి చేరుకుంటున్నారని వాటిని అరికట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. దీని వెనకాల జాతీయ అంతర్జాతీయ మాఫియా ఉ ందని కేంద్ర ప్రభుత్వం మోడీ ప్రధాని కూడా చర్యలకు ముందుకు వెళ్లాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం ముందుంటుందన్నారు.

కాంగ్రెస్ కుటుంబ సభ్యులు కార్యకర్తలు అంతా కూడా ఈ బెట్టింగ్ యాప్ లకు పాల్పడే వారిని గుర్తించి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని, వీటినుంచి యువతను తప్పించేందుకు సదస్సులను నిర్వహించి అవగాహనతో వీటికి దూరం చేయవచ్చునన్నారు.



మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉ ండేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఈ ఫిర్యాదులో కోరారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ఏసిపి,నేరేడ్మెట్ సిఐలతో పాటు నాయకులు బికే శ్రీనివాస్,చంద్రశేఖర్,ఎస్సార్ ప్రసాద్,రాందాస్,వినోద్ యాదవ్,పిట్టల నాగరాజు,ధర్మేష్ యాదవ్,శ్రీనివాస్ యాదవ్, సంపత్ గౌడ్,సిరిగిరి రాజు, ఆశా,బాలరాజు యాదవ్, శ్రీకాంత్ ముదిరాజు,ఇస్తారి ప్రసాద్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# పాపపు సొమ్ముతో... వందల కోట్లు దండుకున్న దగుల్బాజీ ప్రతాప్ రెడ్డి

## నర్సారెడ్డి చేతిలో చిత్తుగా ఓడిన నీకు ఇంకా బుద్ధి రాలేదులి...



**గజ్వేల్: 22 మార్చి ( ప్రజా కలం ప్రతినిధి)** పేదల పాపపు సొమ్ముతో వందల కోట్లు సంపాదించిన ప్రతాప్ రెడ్డి తన ఆస్తులు కాపాడుకునేందుకే కెసిఆర్, హరీష్ రావులకు చెంచాగా మారి గులాంగిరి చేస్తున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ కుకునూర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. శనివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి చేపట్టిన పోరుబాటతో కెసిఆర్, హరీష్ రావుల అక్రమాలు బయట పడుతుండడంతో జీర్ణించుకోలేక పోతుండగా, నర్సారెడ్డి చేతిలో చిత్తుగా ఓడిన నీకు సిగ్గు రాలేదని విమర్శించారు. ముఖ్యంగా టిడిపి ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యేలను మద్యం మత్తులో ముంచి నిలువునా దోపిడీ చేయగా, నీ బోరు బండ్ల వ్యవహారం, రియల్ ఎస్టేట్ దోపిడి, అక్రమ రిజిస్ట్రేషన్లు, కబ్జాలను గజ్వేల్ ప్రజలు ఇంకా మర్చిపోలేదని ఎద్దేవా చేశారు. అయితే నర్సారెడ్డి రాజకీయ ప్రవేశంతో వందకు పైగా ఉన్న పచ్చటి పంట పొలాలను కోల్పోగా, ఆయనను విమర్శించే నైతిక హక్కు నీకు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ రాజకీయ స్వార్థం, కుట్రలకు నర్సారెడ్డి బలి కాగా, బిఆర్ఎస్ ద్వారా వచ్చిన రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ పదవిని తృణప్రాయంగా వదిలినట్లు స్పష్టం చేశారు. నాటి నుండి నేటి వరకు నమ్మిన వారిని నట్టేట ముంచడం నీకు వెన్నతో పెట్టిన విద్య కాగా, ఆర్డిసి చైర్మన్ పదవితో ప్రతినెల వచ్చే రూ 3 లక్షల జీతభత్యాలు, ఇతర అలవెన్సులు వదులుకున్నది నిజం కాదా? అని నిలదీశారు. అంతేకాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగానే తమ పార్టీలోకి ఫిరాయించేందుకు నువ్వు చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టడంతో ఇక కెసిఆర్, హరీష్ దొరల చేతుల్లో బందీగా, కీలుబొమ్మగా మారినట్లు ఆరోపించారు. మల్లన్న సాగర్ నిర్వాసితులను నిండా ముంచిన పాపపు సొమ్ముతో వందల కోట్లు సంపాదించగా, వారి ఉసురు తగిలి మాడి మసైపోక తప్పదని హెచ్చరించారు. అంతేకాకుండా మల్లన్న సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన బాధితులు నిన్ను, నీ తాబేదార్ కెసిఆర్ ను త్వరలోనే తన్ని తరిమేయడం ఖాయమని జోస్యం చెప్పారు. ముఖ్యంగా నిర్వాసితులకు అరచేతిలో వైకుంఠం చూపి నిండా ముంచిన కెసిఆర్, హరీష్ రావులు వారి పక్షాన పోరాటం చేయాలని, వారి సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తాలని, కెసిఆర్ ఫా%శీ%హౌజ్ వీడాలనే డిమాండ్ తోనే మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పోరుబాట పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గంతో సంబంధంలేని కెసిఆర్, హరీష్ రావుల విష కౌగిలిలో బందీ ఆయి నీతిమాలిన రాజకీయాలు చేస్తావో...? లేకుంటే సర్వం కోల్పోయిన అమాయక గజ్వేల్ ప్రజల కోసం పోరాటం చేస్తావో నువ్వే తేల్చుకోవాలని హితవు పలికారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని పద్ధతి మార్చుకో, లేనిపక్షంలో నిర్వాసిత గ్రామాల ప్రజలతో కలిసి చలో బూరుగుపల్లి, చలో సిద్దిపేట, చలో ఎర్రవల్లి కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుఖేందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి, డాక్టర్ వహీద్, నాయకులు గుంటుకు శ్రీను, నక్క రాములు గౌడ్, అమరేందర్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీను, హనుమండ్ల నాగరాజు నేత, బాలు అరుణ్ శ్రావణ్, తదితరులు

# ఎస్సీ వర్గీకరణతో ఉపకులాలకు మేలు

### మహేశ్వరం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

### ఉపాధి, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు ఎక్కువ

### బీఎంసీ ఎస్సీ డిపార్ట్మెంట్ నూతన చైర్మన్ గా బొల్లపల్లి కుమార్


**మహేశ్వరం, మార్చి 22 (ప్రజాకలం ప్రతినిధి):** ఎస్సీ వర్గీకరణతో ఆయా ఉపకులాలకు ఎంతో మేలు జరుగుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నాడు కేఎల్ఆర్ చేతుల మీదుగా మహేశ్వరం నియోజవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ అధ్యక్షతన బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్సీ డిపార్ట్మెంట్ నూతన చైర్మన్ గా బోల్లపల్లి కుమార్ కు బాధ్యత అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి దీప భాస్కర్ రెడ్డి , సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, ఎర్రవాపు ఇజ్రాయిల్, వత్తుల రఘుపతి,



బాల్ నింగని జంగయ్య గారు,నియోజకవర్గ ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ వత్తుల నారాయణ, సలహాదారుడు స్వర్ణగంటి సుభాష్, మాజీ కార్పొరేటర్ రల్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, సీనియర్ నాయకులు గట్టు బాలకృష్ణ,భాను ప్రసాద్ ,స్వర్ణగంటి విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.


## బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి ని సన్మానించిన అందెల శ్రీరాములు యాదవ్

**మహేశ్వరం, మార్చి 22 (ప్రజాకలం ప్రతినిధి):** భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షులుగా 9 సంవత్సరాలు బాధ్యతలు నిర్వహించినటువంటి బొక్క నరసింహా రెడ్డి ని ఈరోజు వారి నివాసంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీలో సాధారణ కార్యకర్త నుండి జిల్లా అధ్యక్షుడిగా పార్టీకి ఎనలేని సేవలు అందించినటువంటి గొప్ప వ్యక్తి బొక్క నరసింహారెడ్డి గారని కొనియాడారు. అహర్నిశలు పార్టీ అభ్యున్నతి కోసం పనిచేస్తూ జిల్లాలో రాష్ట్ర పార్టీ అప్పగించిన ప్రతి కార్యక్రమాలను విజయవంతం చేసి రాష్ట్రంలోనే రంగారెడ్డి జిల్లా బిజెపి శాఖకు మంచి పేరు తీసుకొచ్చినటువంటి బొక్క నరసింహారెడ్డి గారి సేవలు మరువలేనివని రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులను అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తర్రే మల్లేష్ యాదవ్, బడంగ్ పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణా రెడ్డి, బిజెపి జిల్లా సీనియర్ నాయకులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, ఢిల్లీ వెంకటేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్న నాయకులు

**యాచారం, మార్చి 22(ప్రజా కలం)** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండల కేంద్రంలో తిరుమలేశుని గుట్ట పైన శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవంలో భాగంగా ఆలయ కమిటీ సభ్యులు డీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల భాస్కర్ గుప్తా నిర్వాహకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, మండల మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ కె.శ్రీనివాస్ రెడ్డి మాజీ ప్రజా ప్రతినిథులు స్థానిక మండల నాయకులు నియోజకవర్గ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు భక్త జనంతో కలసి స్వామివారి ప్రసాదాలు స్వీకరించారు. కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ స్థానిక నాయకులు, కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆనాడు కాంగ్రెస్ మీద పిడికిలెత్తి పోరాటం చేస్తే తెలంగాణ వచ్చింది

## -ఈనాడు అదే కాంగ్రెస్ మీద పిడికిలేత్తి పోరాటం చేస్తే గోదావరి నీళ్లు వస్తాయి - ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

గజ్వేల్ : 22 మార్చి
( ప్రజా కలం ప్రతినిధి )

రైతుల పొలాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ రామగుండం టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్ర ప్రజ్ఞాపూర్ చేరుకున్న సందర్భంగా శ్రీగిరిపల్లి రింగ్ రోడ్డు వద్ద ఆయనకు ఎమ్మెల్సీ కవితతో కలిసి గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి ఘనంగా స్వాగతం పలికి, మహా పాదయాత్రకు ఎమ్మెల్సీ కవిత సంఘీభావం తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ మీద పిడికిలెత్తి పోరాటం చేస్తే తెలంగాణ వచ్చింది ఈనాడు అదే కాంగ్రెస్ మీద పిడికిలేత్తి పోరాటం చేస్తే గోదావరి నీళ్లు తప్పకుండా మన పొలాలకు వస్తాయనీ, పడవల పోటీ పెట్టుకున్న గోదావరి నదిని ఈ రోజు ఏడారిలా చేసినారనీ బి అర్ ఎస్ పార్టీ నాయకురాలు ఎమ్మెల్సీ కవిత అన్నారు. లక్షలాది ఎకరాలు ఎండుతున్న సిగ్గు లేకుండా చూస్తూ కూర్చుంటున్నారు తప్ప కాంగ్రెస్ నాయకులకు రైతుల కష్టాలు పట్టాలేవనీ,సమ్మక్క సారక్క వద్ద కేసీఅర్ వచ్చాక డ్యాం నిర్మించిన అనంతరం స్టోరేజి వచ్చిందనీ, కేవలం 6 కోట్లు ఖర్చుపెడితే మోటార్లు రిపేర్ అయితాయనీ దానితో లక్ష ఎకరాలకు పంట వస్తదనీ అన్నారు.అక్కడికి మంత్రులు వెళ్లి బటన్ వత్తుతే మోటార్లు పనిచేస్తా లేవట అది కూడా తెలవకుండ ఇరిగేషన్ మంత్రి అక్కడికి పోయిండనీ ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ నియ్యత్ యెట్లా ఉందంటే ఏది ఏమైనా కానీ మా రాజకీయం మాకు కావాలి అని ఉ ంటాదని,మేడి గడ్డ వద్ద ఏదో జరిగిందని



ఎన్నికల ముందు కాంగ్రెస్ , బిజేపీ లు కలిసి కుట్ర పన్నారని,గత 10 యేండ్ల బి అర్ ఎస్ పాలనలో గోదావరి నది యెట్లా పొంగిపోర్లిందో ఆ వైభవాన్ని తెచ్చుకోవడానికి నీళ్ల కోసం పోరాటంతో పాదయాత్ర చేస్తున్న కోరుకంటి చందర్ కు నా వందనాలని అన్నారు. అనంతరం ప్రతాప్ రెడ్డి కూడా మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కాంగ్రెస్ హామీలను నెరవేర్చలేక కేసీఆర్ పై పొద్దు పోవాలని ఉ ద్దేశం పాదయాత్ర పెట్టకుండా లేదా ప్రచార వాహనంపై కారు యాత్ర పెట్టురని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదా అని పాదయాత్ర చేస్తున్నావని ప్రశ్నించారు. నీకు పదవి వస్తలేనందున అధిష్టానం దగ్గర మెప్పు పొందడానికి పదవుల కోసం పాదయాత్ర చేస్తున్నావా అని ప్రశ్నించారు.నువ్వు పాదయాత్ర చేసిన మోకాల యాత్ర చేసిన ప్రజలు నిన్ను నమ్మే పరిస్థితిలో లేరన్నారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వం కెసిఆర్ గజ్వేల్ నియోజకవర్గానికి దాదాపు పది సంవత్సరాల కాలంలో పదివేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారన్నారు. గజ్వేల్ నియోజకవర్గం రూపు రేఖలు మార్చారన్నారు గజ్వేల్ నియోజకవర్గం లో మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ హార్టికల్చర్ యూనివర్సిటీ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఫారెస్ట్ కళాశాల కేజీ నుండి పీజీ వరకు ఎడ్యుకేషన్ హబ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ అర్బన్ పార్క్ సూవిశాలమైన రింగ్ రోడ్ ప్రతి గ్రామానికి డబుల్ రోడ్లు కుల సంఘాల భవనాలు సిసి రోడ్లు డ్రై అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు డ్రైనేజీలు యూజీడి , జిల్లా ఆసుపత్రిని మాతా శిశు సంక్షేమ ఆస్పత్రి బస్టాండ్ ఇలా చెప్పుకుంటూ పోతే కేసిఆర్ గజ్వేల్ నియోజకవర్గానికి అనేక రకాల అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించిన ఘనత కేసిఆర్ ది అన్నారు. గత కేసిఆర్ ప్రభుత్వం పెండింగ్లో ఉన్న పనుల కోసం 180 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆ నిధులను కొడంగల్ నియోజకవర్గం రేవంత్ రెడ్డి తరలించుకుపోయారని ఆ నిధులను తెప్పించడానికి పాదయాత్ర చేస్తున్నా మని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిని ప్రశ్నించారు. కెసిఆర్ మంజూరు చేసిన 180 కోట్ల రూపాయలను వెంటనే నిధులు మంజూరు చేయడానికి రేవంత్ రెడ్డి దగ్గర కెళ్ళి మొకరిల్లు అని పొలిటికల్ బ్రోకర్లకు వంటేరు ప్రతాపరెడ్డి సూచించారు. మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ల కింద కొన్ని పెండింగ్లో కాలువల నిర్మాణాలు ఉన్నాయని వాటిని పూర్తి చేయడానికి సెక్రటేరియట్ రేవంత్ రెడ్డి చాంబర్ వరకు పాదయాత్ర కాకుంటే మోకాళ్ళయాత్ర చేయని వంటేరు ప్రతాపరెడ్డి ఎద్దేవ చేస్తూ పెండింగ్ పనులను పూర్తి చేసే విధంగా రేవంత్ రెడ్డి పై ఒత్తిడి తీసుకురావాలని హెచ్చరించారు. మీ అసమర్ధ విధానాల వలన కొండ పాక మండలంలో దాదాపు పదివేల ఎకరాల పంట నష్టపోతుందని వెంటనే నీళ్లను వదిలిపెట్టాలని పాదయాత్ర చేయు అని సూచించారు. నువ్వు ఎమ్మెల్యే ఉన్నప్పుడు, నీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నీకు గజ్వేల్ నుండి ప్రజ్ఞాపూర్ వరకు రోడ్డు వేయడానికి చేతకాని దద్దమవు నువ్వు నువ్వా కేసీఆర్ నుంచి మాట్లాడేది ఖబడ్దారు బిడ్డ నీకు కేసీఆర్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదుని అన్నారు. నీ సొంత గ్రామం ను అధికారంలో ఉన్నప్పుడు నీ గ్రామం వర్గాలకు రోడ్ ఏసుకో లేని అసమర్థువి నువ్వు అని అన్నారు. డిపాజిట్ రాని నువ్వు గజ్వేల్ ప్రజలపై పెత్తనం ఏమిటని ప్రశ్నించారు బిడ్డ మరొక్కసారి కేసీఆర్ గురించి మాట్లాడితే నీకు తగిన విధంగా గుణపాఠం చెప్తామని వంటేరు ప్రతాప్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్కింగ్ దందా?


## కరువైన బోర్డు పర్యవేక్షణ?

## నిమయమ,నిబంధనలు తుండగాలో




కంటోన్మెంట్ మార్చి 22 (ప్రజాకలం ప్రతినిధి):

కంటోన్మెంట్ నియోజకవర్గ బోర్డు అనుమతించిన పార్కింగ్ ప్రాంతంలో వినియోగదారుల నుండి ముక్కు పిండి డబ్బులు సొమ్ము చేసుకుంటున్న పరిస్థితి నెలకొంది.




నియమాలను నిబంధనలు తుంగలో తొక్కిన కాంట్రాక్టర్ యదేశ్చగా వినియోగదారుల జేబులను ఖాళీ చేస్తున్నారు.కంటోన్మెంట్ బోర్డు ఈ పార్కింగ్ ఓ గుత్తేదారుకు అప్పగించింది. బోర్డు ఇచ్చిన నియమాలు ఈ పార్కింగ్లో ఎక్కడ కనిపించవు,కనీసం ఈ పార్కింగ్ ను ఎవరు నిర్వహిస్తున్నారు సదరు గుత్తేదారు పేరు కూడా ఎక్కడ ఏర్పాటు చేయకపోవడం గమనించవచ్చు. ఇక వాహనాలు పార్కింగ్ చేస్తే ఏ సమయం వరకు ఎంత రుసుము చెల్లించాల్సి ఉంటుందో వాటి వివరాలు ఎక్కడ కనిపించవు. పార్కింగ్ లో పనిచేస్తున్న వారు చెప్పింది వేదం, వారు పెట్టినవే షరతులు, అలా అయితేనే పార్కింగ్ వినియోగిం చుకోవాలి లేదంటే తోక ముడిచి వెళ్లి పోవాల్సిందే అంటున్నారు పార్కింగ్ నిర్వాహకులు. దీంతో తప్పని పరిస్థితిలో వాహనదారు లు పార్కు చేయాల్సి వస్తుంది, వారు చెప్పినంత రుసుము చెల్లించక తప్పడం లేదని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేశారు. వినియోగదారుడు తమ వెహికల్ పార్కింగ్ చేసి తిరిగి తీసుకుని వెళ్లే సమయంలో డబ్బులు చెల్లించినా ఎటువంటి రసీదు ఇవ్వరు.రుసుము పత్రం ఇక్కడ కనిపించదు. అంత ఆన్లైన్ అంటూ ముక్కుపిండి ఖజానా నింపుకోవడం వారికి తెలుసు. ఈ పార్కింగ్లో వారి అరాచకాలు మాత్రమే కొనసాగిస్తున్నారని అర్థమవుతుంది. ఇక పార్కింగ్ ఎంట్రన్స్ లోనే నియమాలను తుంగలో తొక్కి చెరుకు రసం నడిపే మిషన్ను ఏర్పాటు చేశారు. ఇలా బోర్డు నియమాలను తుంగలో తొక్కుతున్నారు. పార్కింగ్ రుసుము వివరాలు ఎక్కడ మెన్షన్ చేయపోవడం అలా ఉండగా, పార్కింగ్ లోపలికి వెళ్లే ద్వారం పక్కనే చెరుకు రసం దందా చేపట్టారు. ఇలా వ్యాపారం చేసేందుకు కంటోన్మెంట్ బోర్డు అనుమాతి లేదు. ఇటువంటి వారి పై అధికారులు చర్యలు తీసుకుని వినియోగదారులకు అండగా నిలువాలని కోరుతున్నారు..

# నిరే జీవితం,ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టుద్దాం

## ప్రపంచ నీటి దినోత్సవ సందర్బంగా యువతకు అవగాహన







కంటోన్మెంట్
మార్చి 22 (ప్రజాకలం ప్రతినిధి):

నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని పలువురు వక్తలు సూచించారు. కంటోన్మెంట్ నియోజకవర్గం రాష్ట్రపతి నిలయంలో ప్రపంచ నీటి దినోత్సవం వేడుకలను నిర్వహించారు. జల ప్రతిజ్ఞతో ప్రారంభమైన ఈ వేడుకల్లో JNTUHలో సివిల్ ఇంజనీరింగ్ ఎమెరిటస్ ప్రొఫెసర్ డాక్టర్ జి.కె. విశ్వనాథ్, SAHE వ్యవస్థాపకురా లు కల్పనా రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ప్రపంచ నీటి సంక్షోభం పై ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరి అని వివరించారు. 2030 నాటికి నీటి విలువలు తగ్గే అవకాశం ఉందని ఇప్పటినుండే సరియైన విధంగా నీటిని సమర్పించుకో వలసిన బాధ్యత మనందరిపై ఉందని నొక్కి చెప్పారు.రాష్ట్రపతి నిలయంలో మూడు బావుల నొప్పులను ధరించి భూగర్భ జలాలను పెంచేందుకు ప్రయత్నం చేసినట్లు కల్పనా రమేష్ వెల్లడించారు. మోటార్ల వినియోగించకుండా ఎద్దులతో ఈ బావులను నిర్వహణ చేయవచ్చని స్పష్టం చేశారు. నీటి నిర్వహణ సరిగా లేకుంటే పట్టణాలలో అతివృష్టి సంభవించి ప్రాణ ఆస్తి నష్టం తప్పదన్నారు.

సింగపూర్ వంటి నగరాలు నీటి సంక్షోభాన్ని ఎదుర్కొన్న తర్వాత, సుస్థిరతపై దృష్టి సారించాయని, ప్రపంచానికి ఆదర్శనంగా నిలుస్తున్నాయని ఆమె స్పష్టం చేశారు. వేడుకల్లో చర్చాగోష్టి నిర్వహించగా పాఠశాలలకు చెందిన సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నరు. నీటి సంరక్షణ, సాంప్రదాయ బావుల పునరుద్ధరణతో ఎస్టేట్ ఆదర్శప్రాయంగా నిలిచిందని రాష్ట్రపతి నిలయం మేనేజర్ డాక్టర్ కె. రజనీ ప్రియ స్పష్టం చేశారు.

రాష్ట్రపతి నిలయం ఏడాది పొడవునా, మంగళవారం నుండి శుక్రవారం వరకు ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు మరియు శని మరియు ఆదివారం ఉదయం 10 నుండి సాయంత్రం 7 గంటల వరకు ప్రజలకు తెరిచి ఉంటుంది. సందర్శకులు తమ టిక్కెట్లను ఆన్లైన్లో https://visit.rashtrapatibhavan.gov.in/plan-visit/rashtrapati-nilayam-hyderabad/p2లో బుక్ చేసుకోవచ్చు.

# స్వయం ఉపాధితో సత్తా చాటుతున్న మహిళలు




కంటోన్మెంట్: మార్చ్ 23: ప్రజాకలం ప్రతినిధి..

ఫ్యాషన్ లైఫ్ యువతకు హాబీ గా మారిందని మాజీమంత్రి, సనత్ నగర్ MLA తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం బోయిన్ పల్లి లోని గాయత్రి గార్డెన్ లో ఏర్పాటు చేసిన క్లాసీ క్లోసెట్ ఫ్యాషన్ ఎగ్జిబిషన్ ను MLA తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్ లో వెరైటీ డ్రెస్సులు, జ్యూవెల్లరీ, హెూం మేడ్ వంటకాలు, ఆర్గానిక్ కూరగాయలు, పండ్లతో కూడిన సుమారు 66 స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. స్టాల్స్



అన్నింటిని MLA తలసాని శ్రీనివాస్ యాదవ్ తిరిగి పరిశీలించారు. స్టాల్స్ నిర్వాహకులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీలో తాము ప్రత్యేక ఆకర్షణగా కనిపించాలనే ఆలోచనతో నేటి యువతీ యువకులు ఉన్నారని పేర్కొన్నారు. డ్రెస్సులు, జ్యూవెల్లరీ, చెప్పులు, షూస్ వంటివి కొనుగోలు చేయడానికి ఆసక్తి కనబరుస్తారని తెలిపారు. ఇటీవల కాలంలో ఆన్ లైన్ లో తమకు కావాల్సిన ఫ్యాషన్ కు అవసరమైన వస్తువులను కొనుగోలు చేసే వారి సంఖ్య భారీగా పెరిగిందని చెప్పారు. అన్ని రకాల ఫ్యాషన్ ఉత్పత్తులు ఒకే చోట అందుబాటులో ఉండే విధంగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. యువ వ్యాపార వేత్తలతో ఈ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసిన నిహారిక, వినీషా లను MLA తలసాని శ్రీనివాస్ యాదవ్ అభినందించారు. ఇలాంటి ఎగ్జిబిషన్ ల ఏర్పాటు తో యువ వ్యాపారులను ప్రోత్సహించేం దుకు మేలు చేస్తుందని చెప్పారు. ఈ ఎగ్జిబిషన్ ను ఒక్కరోజు కాకుండా కనీసం మూడు రోజులు నిర్వహిస్తే ఉపయోగకరంగా ఉంటుందని నిర్వాహకులకు సూచించారు.

# మేము ఎంతో మాకు అంతా అంటున్న పద్మశాలీలు

## ఎన్నికల్లో రిజర్వేషన్ కోసం కసరత్తు

కంటోన్మెంట్ మార్చి 22 (ప్రజాకలం ప్రతినిధి):

తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన కుల గణనాల్లో పద్మశాలీలకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. మరోసారి వారికి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం కసరత్తు చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ కు విన్నవించారు. ఎన్నికల్లో పద్మశాలిలకు 14 శాతం రిజర్వేషన్ కల్పించాలని వారు స్పష్టం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఎంపీ ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మశాలీలందరూ కలిసి ఈటలకు వినతి పత్రం అందించారు. మేమెంతో మాకంత కావాలి అని చెప్పి ఈటల దృష్టికి తీసుకువచ్చారు. మరోవైపు రాష్ట్రంలో బీసీ జనాభాలో పద్మశాలీలు అధికంగా ఉన్నారని రాబోయే రాజకీయాల్లో రిజర్వేషన్ కల్పించాలని స్పష్టం చేశారు. పద్మశాలీల కోసం కమ్యూనిటీ హాల్స్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. అందుకు ఈటల సానుకూలంగా స్పందించగా త్వరలోనే వారి డిమాండ్ లు అన్నిటి కూడా నెరవేరుస్తామని చెప్పి హామీ ఇచ్చారు.



# జిల్లా నూతన అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ని కలిసిన అందెల శ్రీరాములు యాదవ్

మహేశ్వరం, మార్చి 22 (ప్రజాకలం ప్రతినిధి):

రంగారెడ్డి జిల్లాలో భారతీయ జనతా పార్టీ ఒక తిరుగులేని శక్తిగా అవతరించనుంది శ్రీరాములు యాదవ్ అన్నారు.ఇటీవల రంగారెడ్డి జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ని శంషాబాద్ లోని వారి నివాసంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ నూతన జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ గారి సారిద్యంలో రంగారెడ్డి జిల్లాలో భారతీయ జనతా పార్టీ ఒక తిరుగులేని శక్తిగా అవతరించబోతుందని, అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక ప్రజా ప్రతినిధులను భారతీయ జనతా పార్టీ సాధించుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి ,మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కో కన్వీనర్ సంతోష్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తర్రే మల్లేష్ యాదవ్, తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్, మున్సిపాలిటీ అధ్యక్షులు బరిగెల హేమలత రాజు గౌడ్, బడంగ్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణ రెడ్డి, బిజెపి జిల్లా సీనియర్ నాయకులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, ఢిల్లీ వెంకటేష్ ముదిరాజ్, తుక్కుగూడ మున్సిపాలిటీ బీజేవైఎం అధ్యక్షులు బరిగెల రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com